తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 11.02.2024 | సంపుటి : 10 సంచిక : 212 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ఆరుగ్యారెంటీల భరోసా బడ్జెట్

సబ్బండవర్గాల సంక్షేమానికి పెద్దపీట

గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తున్నాం

అసెంబ్లీలో రూ. 2,75,891 కోట్ల ఓటాన్‌ఎకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి భట్టి

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్ల అంచనాలతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ను అసెంబ్లీలో ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. రూ.2,01,178 కోట్ల రెవెన్యూ వ్యయం, రూ.29,669 కోట్ల మూలధన వ్యయంతో కొత్త ప్రభుత్వ తొలి పద్దును ప్రతిపాదించారు. మార్పు కోరుతూ తెలంగాణ ప్రజలు స్వేచ్ఛను సాధించుకున్నారని.. వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే స్ఫూర్తితో బడ్జెట్ ను ప్రతిపాదించినట్లు వివరించారు. గత ప్రభుత్వ పథకా లు గొప్ప.. అమలుకు దిబ్బ అన్నట్లుగా ఉండేవన్నారు.నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు అత్యంత ప్రధానమైన అంశాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన పెంచడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధిస్తామన్నారు. గత పాలకులు ప్రభుత్వ ఖజానాను దివాలా తీయించారు. ప్రణాళిక లేకుండా, హేతుబద్ధత లేకుండా వారు చేసిన అప్పులు ఇప్పుడు పెద్ద సవాళ్లుగా మారాయి. అయితే ప్రణాళికాబద్ధమైన ఆలోచనలతో, సహేతుకమైన కార్యచరణతో ఈ సవాళ్లను అధిగమిస్తామన్నా రు. దుబారా వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తుందన్నారు భట్టి. కాళేశ్వరం ప్రాజెక్టు లాంటి నిరర్థకమైన ఆస్తులు పెంచుకుటూ వాటిని తెలంగాణ ప్రజలకు భారంగా చేయడం మా విధానం కాదన్నారు. కేవలం తెలంగాణ ప్రజలు అభివృద్ధి చెందడం, వారు సంతోషంగా ఉండటం మాత్రమే మా లక్ష్యం అన్నారు. దీనికి అనుగుణంగానే తమ ప్రభుత్వ విధానాలు ఉంటాయని బడ్జెట్ లో ప్రతిపాదనలు చేశామన్నారు. గత పాలకుల నిర్వాకంతో ధనిక రాష్ట్రం ఆర్థిక కష్టాల పాలైందని చెప్పారు. గత ప్రభుత్వ అప్పులను అధిగమించి అభివృద్ధిలో సంతులిత వృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తామని వెల్లడించారు. రైతుల రుణమాఫీపై ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సందర్భంగా ఆయన రైతు రుణమాఫీపై గుడ్ న్యూస్ చెప్పారు.

మిగతా 2లో..

త్వరలో 15వేల మంది కానిస్టేబుళ్ళ నియామకాలు

ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్లు

రూ.2,01,178 కోట్ల రెవెన్యూ వ్యయం
రూ.29,669 కోట్ల మూలధన వ్యయం
నీటిపారుదల శాఖకు రూ. 28,024 కోట్లు
వ్యవసాయానికి రూ.19,746 కోట్లు
ఐటీ శాఖకు రూ.774 కోట్లు
పురపాలక శాఖకు రూ.11,692 కోట్లు
విద్యా రంగానికి రూ.21,389 కోట్లు
మూసీ ప్రాజెక్టుకు రూ.1,000 కోట్లు
వైద్యారోగ్య రంగానికి రూ. 11,500 కోట్లు
ఎస్సీ సంక్షేమ శాఖకు రూ.21,874 కోట్లు
గృహ నిర్మాణ రంగానికి రూ.7,740 కోట్లు,
మైనారిటీ సంక్షేమ శాఖకు రూ.2,262 కోట్లు
తెలంగాణపబ్లిక్ స్కూల్‌ఏర్పాటుకు రూ.500 కోట్లు
యూనివర్సిటీల్లో సదుపాయాలకు రూ.500 కోట్లు
వైద్య రంగానికి రూ.11500 కోట్లు,విద్యుత్ గృహ జ్యోతికి రూ.2418కోట్లు
విద్యుత్ సంస్థలకు రూ.16825 కోట్లు
పరిశ్రమల శాఖకు రూ. 2,543 కోట్లు
బీసీ సంక్షేమానికి రూ. 8,000 కోట్లు
ఎస్టీ సంక్షేమానికి రూ. 13,313 కోట్లు
ఎస్సీ సంక్షేమానికి రూ. 21,874 కోట్లు

త్వరలోనే రూ. 2 లక్షల రుణమాఫీ

ఆ దిశగా అమలుకు కార్యాచరణ

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్(జనంసాక్షి): రైతుల రుణమాఫీపై డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. శాసనసభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా భట్టి రైతు రుణమాఫీపై మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చిన విధంగానే రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేయబో తున్నామని తెలిపారు. రూ. 2 లక్షల రుణ మాఫీపై త్వరలోనే కార్యాచరణ

మిగతా 2లో..

బడ్జెట్‌కు కేబినెట్ ఆమోదం 2

ఈ బడ్జెట్‌తో ప్రజలకు న్యాయం జరగదు

పెదవి విరిచిన బీఆర్ఎస్ ● అన్నదాతలకు భరోసా ఇవ్వలేదు

రుణమాఫీకి బడ్జెట్‌లో మొండిచేయి ● పద్దుపై హరీశ్ పెదవి విరుపు

నిరాశజనక బడ్జెట్ ● నిధులు కేటాయించకుండా పథకాల అమలు ఎలా?: కేటీఆర్

'రైతు డిక్లరేషన్' ఓ చిత్తుకాగితం ● బడ్జెట్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శ

హైదరాబాద్(జనంసాక్షి):అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తీవ్ర నిరాశ పరిచిందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... ప్రజా పాలన అభాసుపాలు అయ్యిందని చెప్పారు. అన్నదాతలను ఆగం చేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. అంకెలను మార్చి ఆంక్షలు పెట్టే విధంగా బడ్జెట్ ఉందని హరీశ్ రావు మండిపడ్డారు. వ్యవసాయ

మిగతా 2లో..

మేడిగడ్డపై న్యాయవిచారణ జరిపిస్తాం

సచివాలయం, అమరవీరుల స్థూపం అక్రమాలపైనా ఎంక్వైరీ

దోషులుగా తేలితే శిక్షిస్తాం

మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): మేడిగడ్డ అక్రమాలపై న్యాయవిచారణ జరిపిస్తమని,విచారణ తర్వాతే చర్యలుంటాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత ఆయన మీడియాతో ఇష్టాగోష్టి గా మాట్లాడారు. గత ప్రభుత్వం మాదిరి తాము అబద్దాల బడ్జెట్ ప్రవేశపెట్టలేదని, వాస్తవిక బడ్జెట్ ప్రవేశపెట్టామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు తెచ్చుకుంటామని స్పష్టం చేశారు. వ్యవసాయం చేయని భూములకు కూడా రైతుబంధు వెళ్తుందన్నారు. బీఏసీకి హరీష్ రావును అనుమతించని అంశంపై రేవంత్ రెడ్డి స్పందించారు. బిఏసీ కి హాజరయ్యే పేర్లను బీఆర్ఎస్సే ఇచ్చిందని.. అందులో ఎవరి పెరు ఉంటే వారిని పిలుస్తారన్నారు. హరీష్ రావు అర్థంపర్థం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గతంలో బీఏసీ లో ఎలాంటి నిర్ణయాలు ఉన్నాయో అవి అమలు అవుతున్నాయన్నారు. తన భాషపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శల్ని రేవంత్ తిప్పి కొట్టారు. తెలంగాణ భాషనే మాట్లాడుతున్నా నన్నారు. అబద్దాల ప్రాతిపదికన బడ్జెట్ పెట్ట దలచుకోలేదు..వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్ పెట్టాం. అబద్దాలు చెపితే దాన్ని కప్పిపుచ్చుకోవడానికి సంవత్సరం అంతా అబద్దాలు చెప్పాలన్నారు. మిత్తి కట్టలేకనే రైతులు అవమానంతో ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. కమీషన్ల కోసం టెండర్లు పిలిస్తే గత ప్రభుత్వం లాగే అవుతుందన్నారు. రుణమాఫీచేస్తామని.. స్పష్టం చేశారు. అభివృద్ధిలో ఏ పార్టీ ఎమ్మెల్యేలను అయినా కలుపుకుని పోతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇరిగేషన్ పై సభలో శ్వేతా పత్రం ఇరిగేషన్ మంత్రి విడుదల చేస్తారని ప్రకటించారు. అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహం, సచివాలయం నిర్మాణాలపై విచారణ జరిపిస్తాం.

మిగతా 2లో..

ప్రభుత్వ హామీని తొలిసారి అమలు చేసిన ఘనత ఆర్టీసీదే

తెలంగాణ ఉద్యమంలో సంస్థ కార్మికులదే కీలక పాత్ర

కొత్తగా వంద బస్సులను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

అవినీతిపరుల 'అమృతకాలం' నడుస్తోంది:రాహుల్‌గాంధీ

ఈడీ, సీబీఐ సంస్థలు అవినీతిపై కాకుండా ప్రజాస్వామ్యంపై పోరాడుతున్నాయని వ్యాఖ్య

న్యూఢిల్లీ(జనంసాక్షి): దేశంలో అవినీతిపరుల 'అమృతకాలం' నడుస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. దిల్లీలోని 'ప్రగతి మైదాన్ టన్నెల్' లోపాలపై ఓ కథనాన్ని ఉటంకిస్తూ.. 'ఎక్స్' వేదికగా కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. 'రూ.777 కోట్లతో నిర్మించిన ప్రగతి మైదాన్ టన్నెల్ ఒక్క ఏడాదిలోనే పనికిరాకుండా పోయింది. అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్లానింగ్'తో కాకుండా 'మోడలింగ్'తో ముందుకెళ్తున్నారు. మరోవైపు.. ఈడీ, సీబీఐ సంస్థలు అవినీతిపై కాకుండా ప్రజాస్వామ్యంపై పోరాడుతున్నాయి' అని ఆరోపించారు. సెంట్రల్ దిల్లీని నగర తూర్పు ప్రాంతాలతో అనుసంధానం చేస్తూ.. 'ప్రగతి మైదాన్ ఇంటిగ్రేటెడ్ ట్రాన్సిట్ కారిడార్ ప్రాజెక్ట్' చేపట్టారు. ఇందులో భాగంగా 1.3 కి.మీ. పొడవైన సొరంగం, ఐదు అండర్‌పాస్‌లు నిర్మించారు. 2022 జూన్‌లో ప్రధాని మోదీ వీటిని ప్రారంభించారు. అయితే, టన్నెల్‌లో నీళ్లు నిలిచిపోవడం, పగుళ్లు రావడం వంటి అనేక లోపాలు వెలుగుచూశాయని.. పనుల్లో జాప్యం, నిర్వహణ లేమీ కారణంగా సమస్యలు తలెత్తినట్లు దిల్లీ ప్రజాపనుల విభాగం(పీడబ్ల్యూడీ) పేర్కొంది. రూ.500 కోట్లు జమ చేయాలని, వెంటనే డిజైన్‌ను సరిదిద్దడంతో పాటు మరమ్మతులు ప్రారంభించాలని 'ఎల్ అండ్ టీ'కి నోటీసు జారీ చేసింది.

లోక్‌సభ ఎన్నికలకు ముందే సీఏఏ:అమిత్ షా

ఇది ఎవరి హక్కులను హరించేది కాదు

కేవలం బాధితులకు అండగా నిలిచే చట్టం మాత్రమే

ఈసారి 370 సీట్లతో పక్కాగా గెలుస్తున్నాం

గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ(జనంసాక్షి): దేశంలో సీఏఏ అమలు చేయడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలోపు పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ని నోటిఫై చేసి అమలు చేస్తామని అమిత్

మిగతా 10లో..

పంజాబ్‌లో ఒంటరి పోరు

అన్ని సీట్లకు పోటీ చేస్తాం

ఇండియా కూటమికి కేజ్రీవాల్ షాక్

న్యూఢిల్లీ(జనంసాక్షి):2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా.. ఏర్పడ్డ విపక్ష కూటమి 'ఇండియా' క్రమంగా బలహీన పడుతోంది. ఈ కూటమిని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన బిహార్ సీఎం నితీశ్ కుమార్.. ఉన్నట్లుండి

మిగతా 2లో..

తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్ల బదిలీ

11న సీఎల్పీ భేటీ

నీటిపారుల శాఖ అవినీతి, అక్రమాలపై చర్చ

శ్వేతపత్రం విడుదల నేపథ్యంలో సమావేశం

ఐసెట్, ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల

కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంటిపై ఈడీ దాడులు

వీఆర్ఏల అంశంపై అధ్యయనం

ఐదుగురు సభ్యులతో కమిటీ

టోల్ కలెక్షన్‌లకు నూతన విధానం

పైవార్తల వివరాలు 2లో

ఐదేళ్లలో అనేక రంగాల్లో అభివృద్ధి

ఆర్టికల్ 370 తొలగింపుతో పూర్తి రాజ్యాంగం ఆవిష్కృతం

రిఫామ్, పర్‌ఫామ్, ట్రాన్స్‌ఫామ్ లక్ష్యంగా ఐదేళ్ల పాలన

పార్లమెంట్‌లో చివరి రోజు ప్రధాని మోదీ ప్రసంగం

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఈ ఐదేళ్ల కాలంలో దేశంలో ఎన్నో రంగాల్లో అభివృద్ధి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ సమావేశాల చివరిరోజు సందర్భంగా లోక్‌సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఆర్టికల్ 370ను తొలగించడం ద్వారా రాజ్యాంగం పూర్తిగా ఆవిష్కృతమైందని ప్రధాని మోదీ అన్నారు. తద్వారా జమ్మూ కశ్మీర్ ప్రజలకు సామాజిక న్యాయం అందించగలుగుతున్నామని అన్నారు. జీ-20కి అధ్యక్షత వహించే అవకాశం భారత్‌కు దక్కిందని, వ్యవస్థలు మారినా దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తి ఎప్పుడూ మారదని చెప్పారు. కరోనా సమయం లో కూడా దేశ కార్యక్రమాలు ఆగిపోనివ్వలేదని దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించారని కొనియాడారు. ఆ సమయంలో ఎంపీలు సైతం తమ నిధులను వదులుకున్నారని పేర్కొన్నారు. అందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. దేశానికి మరోసారి తీర్మానాలను జాతి పాదాల చెంత అంకితం చేసే అవకాశం వచ్చింది. ఈ ఐదేళ్లు దేశంలో జరిగిన సంస్కరణలు, పనితీరు, పరివర్తనలతో కొత్త నమ్మకం పెరుగుతోంది.'ఈ ఐదేళ్లు దేశంలో రిఫామ్, పర్‌ఫామ్, ట్రాన్స్‌ఫామ్ సంబంధించినవి. సంస్కరణలు, పనితీరు కారణంగా

మిగతా 2లో..

ఆరు గ్యారెంటీల భరోసా బడ్జెట్

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రైతు రుణ మాఫీ పథకాన్ని అమలు చేస్తామని.. రూ.2 లక్షల రుణ మాఫీపై త్వరలోనే కార్యాచరణ ఉంటుందని.. దీనికి సంబంధించి విధి విధానాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పంటకు మద్దతు ధర కూడా అందిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కౌలు రైతులకు కూడా రైతు భరోసా సాయాన్ని ఇచ్చేందుకు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతుబంధు నిబంధనలు పునఃసమీక్షించి నిజమైన అర్హులకు రైతు భరోసా కింద రూ.15 వేలు అందిస్తామన్నారు. అలాగే, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ఆధారంగా రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని అమలు చేయబోతు న్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని కౌలు రైతులకూ వర్తింప చేసేందుకు మార్గదర్శకాలు రూపొందిస్తున్నామని చెప్పారు. నాసిరకం విత్తనాలు అరికట్టేలా, నాణ్యమైన విత్తన ఉత్పత్తి జరిగేలా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. త్వరలోనే ఓ నూతన విత్తన విధానం తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో అర్హులైన కుటుంబాలకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకూ విద్యుత్ ఉచితంగా అందించబోతున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇప్పటికే మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నామని, ఈ పథకం అమలుకు బడ్జెట్‌లో రూ.2,418 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలోని ట్రాన్స్‌కో, డిస్కమ్ లకు రూ.16,825 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు.ఆర్థిక మంత్రి ప్రసంగంలోని మరిన్ని ముఖ్యాంశాలు ఇలావున్నాయి. 'ప్రజావాణి'లో రెండు నెలల్లో వచ్చిన దరఖాస్తులు 43,054 కాగా, ఇళ్ల కోసం వచ్చినవి 14,951అని చెప్పారు. దరఖాస్తుల పరిశీలన కోసం కలెక్టర్లు, శాఖాధిపతులకు పర్యవేక్షణ బాధ్యత అప్పగించామని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ఇస్తుందని, మహాలక్ష్మి పథకం కోసం ఆర్టీసీకి నెలకు రూ.300 కోట్లు చెల్లిస్తున్నాం అన్నారు. ఆరోగ్యశ్రీకి అవసరమైన నిధులు అందిస్తాం అన్నారు. గృహజ్యోతి ద్వారా అర్హులందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, త్వరలో రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తాం అన్నారు. వోస్ పర్యటన ద్వారా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయన్నారు. పీఎం మిత్ర నిధులతో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రభుత్వం నుంచి 2 లెదర్ పార్కులు, రాష్ట్రం నలుమూలలా ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం అన్నారు. డ్రై పోర్టులను అందుబాటులోకి తెచ్చేందుకు బృహత్ ప్రణాళిక అమలు చేస్తామని ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృత్రిమ మేధ ఉపయోగిస్తాం. ఐటీ రంగంలో నైపుణ్యాభివృద్ధికి నూతన పాలసీ తీసుకుని వస్తాం. రాష్ట్ర నలుమూలలకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు.

ఐటీ విస్తరణకు అమెరికాలోని ఐటీ సర్వ్ సంస్థతో సంప్రదింపులు చేస్తున్నామని అన్నారు. దేశంలోనే అత్యంత పటిష్ఠమైన ఫైబర్ నెట్‌వర్క్ కనెక్షన్లు ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. బడ్జెట్ కేటాయింపులు ఇలా.. ఉన్నాయి. ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్లు,వ్యవసాయానికి రూ.19.746 కోట్లు, ఐటీ శాఖకు రూ.774 కోట్లు, పురపాలక శాఖకు రూ.11,692 కోట్లు,విద్యా రంగానికి రూ.21,389 కోట్లు,మూసీ ప్రాజెక్టుకు రూ.1,000 కోట్లు,వైద్య రంగానికి రూ.11,500 కోట్లు,ఎస్సీ సంక్షేమ శాఖకు రూ.21,874 కోట్లు,గృహ నిర్మాణ రంగానికి రూ.7,740 కోట్లు,మైనారిటీ సంక్షేమ శాఖకు రూ.2,262 కోట్లు,ఎస్సీ, ఎస్టీ గురుకుల భవన నిర్మాణాల కోసం రూ.1250 కోట్లు,ఎస్సీ సంక్షేమానికి రూ.21874 కోట్లుఎస్టీ సంక్షేమానికి రూ.13013 కోట్లు,మైనార్టీ సంక్షేమానికి రూ.2262 కోట్లు,బీసీ సంక్షేమం, బీసీ గురుకుల భవనాల నిర్మాణం కోసం రూ.1546 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.8 వేల కోట్లు,విద్యా రంగానికి రూ.21389 కోట్లు, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రూ.500 కోట్లు,యూనివర్సిటీల్లో సదుపాయాలకు రూ.500 కోట్లువైద్య రంగానికి రూ.11500 కోట్లు,విద్యుత్ - గృహ జ్యోతికి రూ.2418కోట్లు, విద్యుత్ సంస్థలకు రూ.16825 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.7740 కోట్లు,నీటి పారుదల శాఖకు రూ.28024 కోట్లు కేటాయించారు.ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విధంగా ఇక నుంచి నంది అవార్డును గద్దర్ అవార్ పేరుతో చిత్ర, టీవీ కళాకారులకు అందచేయనున్నామన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ కు ఇదే తాము ఇచ్చే నివేళి అన్నారు. గద్దర్ను గౌరవించడం అంటే తెలంగాణ సంస్కృతిని, ప్రగతిల భావజాలంతో సమాజాన్ని చైతన్య పరిచే ప్రజా కవులు, ప్రజా గాయకులను గౌరవించడమే అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడం మా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అన్నారు భట్టి. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు నిరాటకంగా అందించ్ అవకాశం ఉంటుంది. గత ఐదేళ్లు సంవత్సరాలుగా రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు వినియోగం ఎక్కువైందజి. ఎంతో మంది యువతీ యువకులు మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారు. ఇది ఏ మాత్రం ఉపేక్షించే అంసం కాదన్నారు. అందుకే రాష్ట్రంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. రాష్ట్రంలో గత నెలరోజులుగా మన పోలీసులు, ఆబ్కారీ అధికారులు దాడుల్లో పెద్ద మొత్తంలో పట్టుకున్న గంజాయి ఇతర మాదక ద్రవ్యాలే మా కార్యచరణకు నిదర్శనం అన్నారు. మాదక ద్రవ్యాల నిరోధక బృందాలకు అవసరమైన నిధులను సిబ్బందిని కేటాయించాం. తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల వినియోగం అనే మాట ఉత్పన్న కాకూడదన్నారు. ప్రజల్లో అవగాహన పెంచి మాదక ద్రవ్యాల మహమ్మారి బారిన పడకుండా తెలంగాణ యువతను కాపాడుతున్నామన్నారు. ఈ నెల 4 వ తేదీన జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంల హుక్కా బార్లను కూడా నిషేదించామన్నారు. ఎంతో కాలంగాణ పెండింగ్‌లో ఉన్న నూతన హైకోర్టు భవన సముదాయానికి వంద ఎకరాల స్థలాన్ని కేటాయమైంది. న్యాయవ్యవస్థ పటిష్ఠతకు మేం తీసుకుంటున్న చర్యతో దేశ మొత్తం తెలంగాణ వైపు చూసతుడటంతో సందేహం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టే తొలి బడ్జెట్ ఓట్ ఆన్ అకౌంట్ ప్రవేశ పెట్టడం అయిష్టంగా ఉందన్నారు. కేంద్ర ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టింది. మొదటి నుంచి మా ప్రభుత్వానికి నిధులు ఎలా సమకూర్చుకువాలనే విషయంపై స్పష్టమైన అవగాహన ఉంది. దానిలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలకు విడుదల చేసే నిధులు సాధ్యమైనంత ఎక్కువగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు ఉపయోగించుకోవాలనే స్పష్టత ఉంది. అలాంటి సమయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ లో వివిధ రంగావారిగా కేటాయింపులు జరిగినప్పుడే, మన రాష్ట్రానికి ఎంత మేరకు ఆ నిధుల్లో వాటా వస్తుందనేది అంచనా వేయగలుగుతామన్నారు. అందువల్లే కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టినప్పుడే రాష్ట్రంలో పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టాలని నిర్ణయించామన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్ ప్రవేశ పెడతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర మొత్తం సమగ్రంగా అభివద్ధి చేయడమే లక్ష్మని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రస్తావించిన విధంగా ఆరు గ్యారంటీలను తూజా తప్పకుండా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీనులను అభివృద్ధి చేస్తామన్నారు.

ఈ బడ్జెట్‌తో ప్రజలకు న్యాయం జరగదు

రంగానికి కేటాయించిన రూ. 19 వేల కోట్ల నిధుల్లో రైతు భరోసా ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. రైతు భరోసాకు రూ.22 వేల కోట్ల రూపాయలు అవసరమని తెలిపారు. రైతు రుణమాఫీకు బడ్జెట్లో మొండి చేయి చూపారని హరీశ్ రావు మండిపడ్డారు. రైతు బీమాకు కేటాయింపులు ఎక్కడ ? అని నిలదీశారు. పంటలకు బోనస్ ఇస్తామని చెప్పిన మాటలు బోగస్‌గా మారాయని ఆరోపించారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వం అబద్దాలు చెబుతోందని విమర్శించారు. 24 గంటల కరెంట్ సరఫరాను రాష్ట్రంలో ఎక్కడ ఇస్తున్నారో చూద్దాం పదండి.. లాగ్ బుక్‌లు పరిశీలిద్దాం రావాలని సవాల్ విసిరారు. ఆరు గ్యారంటీలపై చట్టం చేస్తామని చెప్పారని.. అసెంబ్లీ రెండు సమావేశాలు అయిపోతున్నాయి ఎక్కడ చట్టం. ? చేశారని ప్రశ్నించారు. వంద రోజుల్లో హామీలు అమలు చేయలేమని కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందన్నారు. కాంగ్రెస్ పచ్చి అబద్దాలు చెబుతోందని ఆక్షేపించారు. జనవరి నెల ఆసరా పింఛన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని ధ్వజమెత్తారు.బడ్జెట్ లో నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేదన్నారు. ఉద్యోగులకు పీఆర్సీ, పెండింగ్ డీఏలు ఇవ్వాల్సి ఉన్నా.. వాటికి నిధుల కేటాయింపుపై ప్రస్తావనే లేదని హరీశ్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రజా దర్బార్‌ను ప్రతిరోజూ నిర్వహిస్తామని చెప్పారని.. కానీ అలా జరగడం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ వాగ్దానాలుగానే మిగిలిపోయాయని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రకటించిన హామీలపై ప్రజలకు నమ్మకం కలిగించలేదన్నారు.

బడ్జెట్ నిరాశ కల్పించిందన్న కెటిఆర్

తెలంగాణ సర్కారు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశజనకంగా ఉందని రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సికింద్రాబాద్‌లో శనివారం జరిగిన సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు రూ.1.25 లక్షల కోట్లు అవసరమవుతాయని, కానీ బడ్జెట్ లో మాత్రం కేవలం రూ.53 వేల కోట్ల మాత్రమే కేటాయించారని కేటీఆర్ విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి బుడ్డర్‌ఖాన్‌లా మాట్లాడుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రతి కరెంటు మీటర్‌కు 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇవ్వకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ జల హక్కులను కృష్ణాబోర్డుకు అప్పగించడాన్ని నిరసిస్తూ 13న నల్లగొండలో పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తున్నామని చెప్పారు.

'రైతు డిక్లరేషన్' ఓ చిత్తుకాగితం

బడ్జెట్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శ

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితీవ్ర విమర్శలు చేశారు. ఇది బడ్జెటేనా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో కాంగ్రెస్ మోసం బహిర్గతమైందని ఆరోపించారు. వరంగల్‌లో నిర్వహించిన రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండకుండా అది చిత్తు కాగితమేనని నిరూపిస్తూ కాంగ్రెస్ బడ్జెట్ ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు.వ్యవసాయానికి రూ.19,746 కోట్లు కేటాయించిన ప్రభుత్వం రైతుబంధు , రైతు రుణమాఫీ, పంట బీమా, రైతు బీమా, వడ్డీ లేని పంటరుణాలు, విత్తనాభివృద్ధికి నిధులేవని ప్రశ్నించారు. కౌలు రైతులకు, రైతు కూలీలకు భరోసా ఇస్తామన్నారు. అవి నీటిమీద రాతలేనా అని ఆరోపించారు. ఆరు గ్యారంటీల్లో రైతులకు ఇచ్చిన గ్యారంటీ అమలుకానట్టేనని, కాంగ్రెస్ ప్రభుత్వంరైతులకు ద్రోహం చేసిందని వెల్లడించారు. బీసీ సబ్ ప్లాన్ చట్టబద్ధం చేస్తామని బీసీలను నిలువునా మోసం చేసిందని దుయ్యబట్టారు. గ్రామ పంచాయతీల బలోపేతం గురించి మాట్లాడటం.. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని వివరించారు.ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి నిధులు కేటాయించకుండా ఎన్నికల సందర్భంగా మీరు చేసిన వాగ్దానాలన్నీ ఎలా అమలు చేస్తారని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు రూ. 28 వేల కోట్లు ఏమాత్రం సరిపోవని తెలిపారు. నీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా కృష్ణానది మీద నిర్మించబడుతున్న ప్రాజెక్టులు ఎలా పూర్తవుతాయో ప్రభుత్వమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ చేసినవన్నీ అబద్ధపు వాగ్దానాలేననే భావన ప్రజల్లో వ్యక్తమవుతోందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

పంజాబ్‌లో ఒంటరి పోరు

ఈ కూటమి నుంచి వైదొలిగారు. అటు.. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం ఎన్నికల్లో ఒంటరిగానే పోటీలకు వెళ్లాలని నిర్ణయించారు. ఇప్పుడు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవ్రాల్ సైతం అలాంటి సంచలన నిర్ణయమే తీసుకుని.. కూటమికి దిమ్మతిరిగే షాకిచ్చారు.పంజాబ్‌లోని మొత్తం 13 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను తమ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటిస్తుందని కేజ్రీవ్రాల్ తెలిపారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు ఉండదని ఈ ప్రకటనతో క్లారిటీ ఇచ్చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పంజాబ్‌లోని మొత్తం 13 స్థానాలు, చండీగఢ్‌లోని 1 స్థానంలో ఆప్ పోటీ చేస్తుందని చెప్పారు. కేజ్రీవ్రాల్ చేసిన తాజా ప్రకటన మరింత గందరగోళాన్ని పెంచింది. ఈ దెబ్బతో ఇండియా కూటమి మరింత బలహీనతంగా తయారవుతుందని చెప్పుకోవడంలో సందేహం లేదు. అటు.. ఉత్తరప్రదేశ్ లో కూడా పరిస్థితి ఏంటనేది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. ఈ రాష్ట్రంలో ఇక్కడ సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ మధ్య ఒప్పందం అయితే కుదిరింది. కానీ.. ఇండియా కూటమిలో భాగస్వామ్యం అయిన జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌దళ్.. ఎన్డీఏతో చేతులు కలపనున్నట్టు బలమైన ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. జయంత్ చౌదరి తాత, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌కు భారతరత్న ప్రదానం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి ఈ ప్రచారం ఊపందుకుంది. అదే జరిగితే మాత్రం.. ఆ రాష్ట్రంలో ఇండియా కూటమికి పెద్ద దెబ్బ తగిలినట్టే.

ఐదేళ్లలో అనేక రంగాల్లో అభివృద్ధి

జరిగిన పరివర్తనను మనం చూడగలుగుతున్నాం. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం సీట్లు రిజర్వ్ చేసే చట్టాన్ని 17వ లోక్‌సభ హయాంలో ఆమోదించాం. కొత్త పార్లమెంట్ లో ఆమోదించిన తొలి బిల్లు కూడా ఇదే. సభ తీసుకున్న అత్యంత ముఖ్యమైన నిర్ణయాల్లో ఇది ఒకటి. మహిళలకు వారి హక్కులను కల్పించాలనేదే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని నరేంద్ర మోదీ అన్నారు. మూడో దఫా ప్రభుత్వంలో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. తమ పాలనలో దేశ ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ప్రధాని మోదీ అన్నారు. గత ఐదేళ్లలో అద్భుతమైన మార్పులు ఆవిష్కరణలు తీసుకువచ్చామని చెప్పారు. దేశాన్ని తామెప్పుడూ వెనకడుగు వేయనివ్వలేదన్నారు. 'ఎన్నో ఏళ్ల కల అయిన కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. కరోనా లాంటి విపత్కర పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. జీ20 సమావేశాన్ని నిర్వహించడం వల్ల భారత్ ప్రతిష్ఠ పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మార్పు కనిపిస్తోంది.

టోల్ కలెక్షన్‌లకు నూతన విధానం

న్యూఢిల్లీ(జనంసాక్షి):టోల్ ప్లాజాల దగ్గర మాన్యువల్‌గా టోల్ ఛార్జీల వసూలువల్ల రోడ్లపై వాహనాలు భారీగా నిలిచిపోతుండటంతో 2016లో ఆటోమెటిక్‌గా టోల్ వసూలు చేసే ఫాస్టాగ్‌ను ప్రవేశపెట్టారు. అయితే ఇప్పుడు కేంద్ర సర్కారు ఫాస్టాగ్‌ల కంటే వేగంగా టోల్ కలెక్ట్ చేసే కొత్త సిస్టమ్‌ను తీసుకురాబోతోంది. జీపీఎస్ ఆధారిత టోల్ కలెక్షన్ పద్ధతిని అమల్లోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది.ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్ ద్వారా టోల్ వసూలుకు వాహనదారులు రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఎప్పుడూ తగినంత క్యాష్ బ్యాలెన్స్ ఉండేలా చూసుకోవాలి. ప్రతిసారి ఇలాంటి తలనొప్పులు లేకుండా ఫాస్టాగ్‌ల నుంచి ఉఖూ ఆధారిత టోల్ సిస్టమ్‌కి మారాలని భారత ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల హైవే ప్రయాణం మరింత వేగంగా, సాఫీగా మారుతుంది.జీపీఎస్ ఆధారిత టోల్ సిస్టమ్ అనేది ఒక కొత్త టెక్నాలజీ. ప్రస్తుతం దీనిని ముంబైలోని అటల్ సేతు లాంటి కొన్ని రహదారులపై పరీక్షిస్తున్నారు.

త్వరలోనే రూ. 2 లక్షల రుణమాఫీ

ఉంటుందని స్పష్టం చేశారు. అందుకు విధివిధానాలను రూపొందిస్తున్నాం. ప్రతి పంటకు మద్దతు ధర కూడా అందిస్తామన్నారు.

బడ్జెట్‌కు కేబినెట్ ఆమోదం

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ అసెంబ్లీ కమిటీ హాల్‌లో రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై, మూడు నెలల కోసం రూపొందించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై చర్చించి దాన్ని ఆమోదించింది. మధ్యాహ్నం 12 గంటలకు ఉభయ సభల్లో ప్రవేశ దీనిని పెట్టారు. శాసన సభలో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసన మండలిలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టారు.ఆరు గ్యారంటీలతోపాటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రధానంగా దృష్టి పెట్టి కేటాయింపులు జరిపారు. అయితే ఇది తాత్కాలిక బడ్జెట్ అని ఇందులో పూర్తి స్థాయి కేటాయింపులు ఉండబోవని భట్టి అన్నారు. పూర్తి స్థాయి బడ్జెట్ జూన్ లో ప్రవేశ పెట్టనున్నారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క... బడ్జెట్లో అన్ని అంశాలు ఉంటాయన్నారు. ఎన్నికల టైంలో పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఆస్తులు.. అప్పులతో పాటు .. కేంద్రం నుంచి వచ్చే ఆదాయంపై కూడా సభలో స్పందిస్తానన్నారు.

వీఆర్ఏల అంశంపై అధ్యయనం

- ఐదుగురు సభ్యులతో కమిటీ

హైదరాబాద్(జనంసాక్షి): వీఆర్ఏలకు సంబంధించిన అంశాలపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లేదా ఆయన నియమించిన అధికారి, జీఏడీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సభ్యులుగా సీసీఎల్ఏ కార్యదర్శి కమిటీ కన్వీనర్‌గా ఉన్నారు. వీఆర్ఏల అంశంపై వీలైనంత త్వరగా సిఫార్సులు ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది. వీఆర్ఏ వ్యవస్థ పునరుద్ధరణ, ఇతర విభాగాల్లో సర్వీసుల పునరుద్ధరణ, చట్టపరిమితి, న్యాయవివాదాలు తదితర అంశాలను ఈ కమిటీ పరిశీలించనుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ కార్యదర్శి నవీన్ మిత్తల్ ఉత్తర్వులు జారీ చేశారు.

11న సీఎల్పీ భేటీ..

హైదరాబాద్(జనంసాక్షి): నీటి పారుదల శాఖలో అవినీతి, అక్రమాలపై చర్చించేందుకు ఆదివారం సాయంత్రం సీఎల్పీ సమావేశం కానుంది. ఈ నెల 12న సభలో నీటిపారుదల శాఖపై శ్వేత పత్రం విడుదల చేయనున్నారు.ఈ నేపథ్యంలో సీఎల్పీ భేటీ నిర్వహించి అన్ని అంశాలను చర్చించనున్నారు. గత ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలపై ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై ఈ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్ల బదిలీ

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 32 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. పలువురు అధికారులకు ప్రమోషన్లు ఇచ్చి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. మరికొందరు డిప్యూటీ కలెక్టర్లు వెయిటింగ్‌లో ఉండగా పోస్టింగ్ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 132 మంది తహసీల్దార్లను ప్రభుత్వం బదిలీ చేసింది. మల్టీజోన్-1, మల్టీజోన్-2లో తహసీల్దార్లను బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మల్టీజోన్-1లో 84 మంది, మల్టీజోన్-2లో 48 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు తహసీల్దార్లను బదిలీ చేసినట్లు పేర్కొన్నారు.

నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

కావలి(జనంసాక్షి): నెల్లూరు జిల్లా కావలి ముసునూరు టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం అర్ధరాత్రి దాటాక 2 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న ప్రైవేట్ బస్సును లారీ ఢీకొట్టడంతో ఏడుగురు మృతి చెందారు.14 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మొదట ఆగి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొట్టింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న ప్రైవేట్ బస్సు లారీని ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో బస్సు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ప్రైవేట్ బస్సు చెన్నై నుంచి హైదరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంటిపై ఈడీ దాడులు

బెంగళూరు(జనంసాక్షి): మనీలాండరింగ్ కేసులో భాగంగా బళ్లారి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే భరత్ రెడ్డితో పాటు మరికొందరిపైనా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దాడులు చేపట్టింది.కర్ణాటకలోని ఆరు ప్రాంతాల్లో ఏకకాలంలో శనివారం ఈడీ ఈ దాడులు జరిపినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.మనీ లాండరింగ్ కేసులో ఎమ్మెల్యేపై కర్ణాటక పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. భరత్‌రెడ్డి నివాసం, కార్యాలయంతో పాటు కర్ణాటక, తెలంగాణలోని ఆయన సన్నిహితుల ఇళ్లల్లోను సోదాలు జరుగుతున్నాయన్నారు. బళ్లారి, బెంగళూరులోని ఆయన నివాసాల్లో దర్యాప్తు సంస్థ అధికారులు సోదాలు చేశారు. భూ ఒప్పందాలకు సంబంధించి అవకతవకలు జరిగాయని నిరూపించడానికి తగిన ఆధారాలు ప్రస్తుతం ఈడీ వద్ద ఉన్నాయి. ఆయనతో సంబంధమున్న పలు మైనింగ్, క్వారీ సంస్థలపైనా ఏజెన్సీ విచారణ జరుపుతోంది. గతంలో ఆయన తన పుట్టినరోజు సందర్భంగా బళ్లారి నగరమంతా కుక్కర్‌లను పంపిణీ చేసిన విషయం తెలిసిందే.కాగా భరత్‌రెడ్డి కాంగ్రెస్ ముఖ్య నేతల్లో ఒకరు. అతని తండ్రి సూర్య నారాయణ మాజీ జనతాదళ్ సెక్యులర్ జేడీ(ఎస్)నుంచి ఎమ్మెల్యేగా చేసిన అనంతరం 2014లో కాంగ్రెస్‌లో చేరారు.

మేడిగడ్డపై న్యాయవిచారణ జరిపిస్తాం

విజిలెన్స్ విచారణ జరిపాం. జ్యుడిషియల్ విచారణలో అసలు విషయాలు తెలుస్తాయన్నారు. మేడిగడ్డకు వెళ్దామని సభ్యులందరినీ ఆహ్వానించామని.. 13న బీఆర్ఎస్ వాళ్ళకి మీటింగ్ ఉంటే ఒకరోజు ముందు వెనక వెళదాం అన్నా మేం రెడీ అని ప్రకటించారు. పదేండ్లు అయినా కేసీఆర్‌కి బడ్జెట్ అంచనా వేయడం రాలేదు. వాస్తవాలకి అనుగుణంగా బ్జడెట్ ప్రిపేర్ చేసినందుకు భట్టి కి అభినందనలు తెలిపారు. ఇరవై మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లో చేరుతారని జగ్గారెడ్డి చేసినవ్యాఖ్యలపై రేవంత్ స్పందించారు. బిఆరెస్ ఎమ్మెల్యేల చేరిక పై జగ్గారెడ్డి మాకు చెప్పలేదన్నారు. చెబితే అధిష్టానం తో మాట్లాడుతామన్నారు. ఎవరైనా సీఎంను కలవవచొచ్చని.. వారిపై వాళ్ల పార్టీలో అనుమానం ఉంటే తాను ఏమీ చేయలేనన్నారు. తెలంగాణ ము

ఎన్నికల హామీల అమలుకు రూ.5 లక్షల కోట్లకుపైగా నిధులు కావాలే..

- బడ్జెట్ కేటాయింపులు రూ. 53 వేల కోట్లు ఏ మూలకు సరిపోతాయి...?
- కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ విమర్శించారు. శనివారం ఆయన పార్లమెంటు పరిధిలోని ప్రజాహిత యాత్రలో భాగంగా వేములవాడ నియోజక వర్గంలోని మేడిపల్లి మండలంలో ఆయన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వారిచ్చిన హామీలు అమలు కావాలంటే రూ 5 లక్షల కోట్లకు పైగా నిధులు కావాలని, బడ్జెట్ కేటాయింపులు రూ.53 వేలకోట్లు ఏ మూలకు సరిపోతాయన్నారు. రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ ఎలా అవుతుందని, కౌలు, వ్యవసాయ రైతుల సాయం గాలికొదిలేశారన్నారు. బీసీ సంక్షేమానికి ఏటా రూ 20 వేల కోట్లు కేటాయిస్తామని హామీలు ఇచ్చిన మీరు నేటి బడ్జెట్లో బీసీ సంక్షేమానికి రూ.8 వేల కోట్ల కేటాయింపులు చేశారన్నారు. మోదీని మళ్లీ ప్రధాని చేయడానికే ప్రజాహిత యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. నరేంద్రమోదీ ఓబీసీ కాదంటూ హేళన చేస్తున్న రాహుల్ గాంధీది అసలు ఏ కులమో, ఏ మతమో చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. కరీంనగర్ ప్రజల అభ్యున్నతి కోసమే తన జీవితాన్ని ధారపోశానని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మాత్రం విహార యాత్రకు వెళ్లినట్లుగా అప్పుడప్పుడు వచ్చిపోతూ తనపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి ఏం చేశాడో, నరేంద్రమోదీ ప్రభుత్వం దేశానికి, రాష్ట్రానికి ఎన్ని నిధులు కేటాయించిందో, ప్రజల సంక్షేమం కోసం ఎన్ని పథకాలను అమలు చేస్తుందే చెప్పేందుకే ప్రజాహిత యాత్ర చేపట్టినట్లు చెప్పారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావును దారుణంగా వంచించిన పార్టీ కాంగ్రెసని, పీవీ చనిపోతే కనీసం ఢిల్లీలో అంత్యక్రియలు కూడా జరపని నీచమైన పార్టీ కాంగ్రెసన్నారు. పీవీ ఘాట్‌ను కూల్చేస్తామని మజ్లిస్ వారు హెచ్చరిస్తే ఇస్తే కనీసం నోరుమెదపని పార్టీ కాంగ్రెసని,పీవీ ఘాట్ పై చేయి వేస్తే దారుస్సలాంను కూల్చేస్తానని వార్నింగ్ ఇచ్చిన పార్టీ బీజేపీ అన్నారు. పీవీ కాంగ్రెస్ వాడైనప్పటికీ దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తించి భారత రత్న పురస్కారం ఇచ్చిన ఘనత బీజేపీదేనన్నారు. కరీంనగర్ ఎంపీగా ఐదేళ్లలో అభివృద్ధి కోసం రూ12 వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చనని, వేములవాడ నియోజకవర్గ అభివృది కోసం రూ.590 కోట్లకుపైగా నిధులు విడుదల చేసిన ఘనత మోదీ సర్కార్ దే అన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ కేంద్ర ప్రభుత్వానివేనని, మేడిపల్లిలో రోడ్ల కోసమే రూ 20 కోట్లు కేంద్రం ఇచ్చిందని,మేడిపల్లి మండలానికి ఉపాధి హామీ పనుల కోసం రూ5 కోట్ల 16 లక్షలు ఇచ్చమన్నరు. దమ్ముంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ నుండి ఎంపీలుగా చేసిన నేతలు కరీంనగర్ కోసం ఏం చేశారో చెప్పాలని డిమాండు చేశారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి రూ.590 కోట్లకు పైగా నిధులు విడుదల అయ్యాయని, నేను నా జీవితాన్ని ప్రజల కోసమే ధారపోస్తున్నానని, నాకు సొంత వ్యాపారాల్లేవని, కాంగ్రెస్, బీఆర్ఎస్ మాదిరిగా దోచుకోలేదన్నారు.. ప్రజాసంగ్రామ యాత్రతో నేను రాష్ట్రమంతా తిరిగిన ప్రజల కోసం కొట్లాడి 100కుపైగా కేసులు పెట్టినా భయపడలేదన్నారు.బండి సంజయ్ ఏం చేశాడో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఏం చేశారో ప్రజలందరికీ తెలుసన్నారు. పేదల కోసం యుద్ధం చేస్తునని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నన్ను గెలిపెంచేందుకు, నరేంద్రమోదీని మళ్లీ ప్రధాని చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఆయన వెంట రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, బిజెపి నాయకులు చేన్నమనేని వికాస్ రావు, వివిధ మండలాల నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే

- బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- విద్యార్థినిలు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
- భువనగిరి ఎస్సీ బాలికల వసతి గృహం పరిశీలన

భువనగిరి, ఫిబ్రవరి 10 (జనంసాక్షి) : సంక్షేమ హాస్టల్లలో విద్యార్థుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని, ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. భువనగిరి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో గతవారం ఆత్మహత్యకు పాల్పడ్డ 10వ తరగతి విద్యార్థినిలు భవ్య, వైష్ణవి మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆత్మహత్యకు కారణమైన బాధ్యులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోవడం విచారకరమన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థినిల ఆత్మహత్యలపై అధికార,ప్రతిపక్ష నాయకులు చర్చించకపోవడం దురదృష్టకరమన్నారు.విద్యార్థినిల ఆత్మహత్యలపై తక్షణమే ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలన్నారు. మరణించిన విద్యార్థుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.విద్యార్థినుల ఆత్మహత్యలపై ఆరోపణలు ఎదుర్కొంటున్న హాస్టల్ వార్డెన్ శైలజ, ఆటోడ్రైవర్ పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలతోపాటు జనరల్,బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో చదివే విద్యార్థుల కోసం సైకాలజిస్ట్ లను నియమించాలన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలపై ఈ నెల 12 న హైదరాబాద్ లో సంక్షేమ భవన్ ముందు ధర్నా చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం స్పందించకపోతే భావసారుప్యత ఉన్న అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులతో కలిసివిద్యార్థుల ఆత్మహత్యలకు నిరసనగా ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు రాజు, జిల్లా ఇంఛార్జి ఉప్పల జహంగీర్ జిల్లా అధ్యక్షులు కనకుంట్ల పాండు, నాయకులు కొమ్ము సరిత, సంతోష తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

- గత ప్రభుత్వ అనవాతీనే కొనసాగింపు
- ఫీజు రీయంబర్స్ మెంట్స్, మెస్ ఛార్జీలపై స్పష్టత కరువు
- యూనివర్శీటీలు అభివృద్ధికి నిధులు శూన్యం
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.8% మాత్రమే కేటాయించిందని, విద్యారంగానికి 21,389 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. గత బడ్జెట్ తో పోల్చినప్పుడు కేవలం 2,296 కోట్లు విద్యారంగానికి పెరిగినట్లున్నా మొత్తం బడ్జెట్ పోల్చినప్పుడు పెరిగింది ఇది చాలా తక్కువ గత విద్యారంగ బడ్జెట్ తో పోల్చినప్పుడు కేవలం 1.31 % మాత్రమే పెంచారని, ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య యే మాత్రం అభివృద్ధి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పిన కేటాయించింది 500 కోట్ల రూపాయలు మాత్రమే, 500 కోట్లతో ఎలా వీటిని నిర్వహిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో యూనివర్శీటీలు దెబ్బతిన్నాయి.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్ ,భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్శీటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు. పాఠశాల విద్యారంగ లో ఖాళీలు భర్తీ ,మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, ముత్రశాలలు ,మౌళిక సదుపాయాలు కోసం ఈ నిధులు సరిపోవని, గురుకులాలు నిర్మాణం కోసం 1546కోట్లు కూడా సరిపోవని 800 పైగా గురుకూలాలకు స్వంత భవనాలు లేవని, ఉన్న గురుకులాలు కూడా సరైన మౌళిక సదుపాయాలు లేవని తెలిపారు. ఈ బడ్జెట్లో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ 7200 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి విడుదల కోసం నిధులు కేటాయించలేదు. గురుకులాలు, కెజిబివిలు, సంక్షేమ వసతిగృహలకు గత సంవత్సరం నుండి మెస్ ఛార్జీలు పెండింగ్ ఉన్నాయని తెలిపారు.

కాంగ్రెస్‌ది పూర్తిగా తిరోగమన బడ్జెట్

- హామీలను నెరవేర్చాలని చిత్తశుద్ధి లేదు
- నిరుద్యోగులను, యువకులకు ప్రభుత్వం మోసం
- సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శ

సూర్యాపేట, ఫిబ్రవరి 10 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా తిరోగమన బడ్జెట్ అని.. ఆరు గ్యారంటీలను అకెక్కించే బడ్జెట్ అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. సూర్యాపేటలో మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని నేటితో తేలిపోయిందన్నారు. ప్రభుత్వానికి ఐదు నుంచి 6 నెలల సమయం ఇవ్వాలని మా నేత కేసీఆర్ చెప్పారన్నారు. రైతులను చెప్పులతో కొట్టండి అనే మాట్లాడే అహంకారాన్ని ప్రశ్నించకుండా ఎలా ఉంటామని ప్రశ్నించారు. ఇలాంటి మోసపూరిత బడ్జెట్‌ను దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రవేశపెట్టలేదని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ గెలుపును భుజస్కందాలపై మోసిన నిరుద్యోగులను, యువకులను ప్రభుత్వం నిండా మోసం చేసిందని దుయ్యబట్టారు. రూ.2లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తామన్న ప్రభుత్వం రుణమాఫీ ప్రస్తావనే బడ్జెట్‌లో తీసుకురాలేదన్నారు. రైతుబంధు రూ.15వేలు చేస్తామని, అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇస్తామని ఇచ్చిన హామీలను వ్యవసాయ పద్దుల్లో ఎక్కడ కూడా ఆ ప్రస్తావనే లేదన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం వారిపై ప్రేమతో పెట్టలేదని, వారి పర్సులు కొట్టేయడం కోసమేనన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ రోజు నిజమయ్యాయన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న ప్రభుత్వం ఎక్కడ బ్జడెట్‌లో కేటాయింపులు చేయలేదన్నారు. ఏ పథకమైన బ్జడెట్లో ప్రవేశపెడితేనే వస్తాయన్న ఆయన ఆటోవాలాలకు ఇస్తామన్న రూ.12వేల ప్రస్తావన ఎక్కడా తెలేదన్నారు. ఆటో కార్మికులను అవమానించేకరంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. అన్ని వర్గాలను మోసం చేసే విధంగాబడ్జెట్ ఉందన్నారు. దళితులు, గిరిజన అభివృద్ధిపై ఎక్కడా కూడా కేటాయింపులు లేవన్న ఆయన ఉన్న పథకాలను తీసేసి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా అందరికీ 200 యూనిట్ల విద్యుత్ బిల్లు మాఫీ అన్న ప్రభుత్వం, కొత్త దరఖాస్తులు తీసుకోవడం ఎందుకని ప్రశ్నించారు. విద్యుత్ రంగ సంస్థల ద్వారా పథకాన్ని నేరుగా అమలు చేసే అవకాశం ఉందన్నారు. గృహజ్యోతి పథకానికి కేటాయించిన బ్జడెట్ రాష్ట్రంలో పావుల శాతం మందికి కూడా సరిపోవని అన్నారు. ఇంత దగాపూరిత మోసపూరిత బడ్జెట్ ఎప్పుడూ చూడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసలు రంగు తెలంగాణ ప్రజలకు నేడు తెలిసిందన్నారు. తెలివి లేక అయినా లేదా.. మోసం చేయాలని ధోరణితోనే బడ్జెట్ ఉందన్నారు. ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలన్న జగదీశ్ రెడ్డి, గ్రామాల్లోకి వచ్చే ప్రభుత్వ ప్రజాప్రతినిధులను ఆరు గ్యారంటీ అమలుపై ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు.

సిఎం మేడిగడ్డ ఆఫర్ తిరిస్కరించిన బిజెపి

- వారితో కలసి వెళ్లేబి లేదన్న ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి) : మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలించడానికి మంత్రుల బృందంతో కలిసి వెళ్తున్నామని ప్రతిపక్షాలు కూడా తమతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం తెలంగాణ అసెంబ్లీలో సూచించారు. అయితే ఈ విషయంపై ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో మేడిగడ్డ వెళ్లేది లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలకు దూరంగా ఉంటామని స్పష్టం చేశారు. మాజీ సీఎం, ప్రస్తుత సీఎం మధ్య.. పంపకాల విషయంలో తేడాలు వచ్చాయని ఆరోపించారు. కేసీఆర్ నుంచి రావాల్సిన బ్యాలెన్స్ అమౌంట్ కోసమే సీఎం రేవంత్ మేడిగడ్డ నాటకం ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. శనివారం నాడు ఏబీఎన్‌తో ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి రాజకీయం మెదలు పెట్టాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర తెలంగాణకు అన్యాయం చేస్తోందన్నారు. కొడంగల్, నారాయణ పేట్ ప్రాజెక్టుకు రూ.3వేల కోట్లు ఎలా కేటాయిస్తారు? అని ప్రశ్నించారు. మంత్రులు సొంత జిల్లాలకే మంత్రులా? లేకా రాష్ట్రానికి మంత్రులా? అని ప్రశ్నించారు. అన్ని నిధులను ఖమ్మం, నల్లగొండ జిల్లాలకే కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు నిధులు ఇవ్వకుంటే.. ఉత్తర తెలంగాణ నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా మారే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హెచ్చరించారు.

కూలిన షోరూమ్ బిల్డింగ్ పైకప్పు

- 8 కొత్త హోండా బైకులు ధ్వంసం

హైదరాబాద్,ఫిబ్రవరి10(జనంసాక్షి) : రంగారెడ్డి జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. బిల్డింగ్ పైకప్పు ఊడి హోండా షోరూంలో పడ్డాయి. సిబ్బంది భయాందోళనతో బయటకు పరుగుతీశారు. అక్కడే ఉన్న కొత్త బైకులు ధ్వంసం అయ్యాయి. వివరాల్లోకి వెళితే శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గణెశిష్ కాంప్లెక్స్ భవనం నిర్మించి దాదాపు 40 ఏళ్ల అయ్యింది. బిల్డింగ్ పాత పడటంతో సరైన మరమత్తులు లేక శిథిలావస్థకు చేరింది. బిల్డింగ్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న హోండా షోరూంలో ఒక్కసారిగా పైకప్పులు ఊడిపడ్డాయి. ఫోరూంలోని 8 వాహనాలు ధ్వంసం అయ్యాయి. సిబ్బంది వెంటనే బయటకు పరుగులు తీశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులకు ఇన్ ఫాం చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారిస్తున్నారు.

ఎక్కువ ధరలకు యూరియా విక్రయిస్తే చర్యలు

- తూనికలు, కొలతల అధికారి శ్రీనివాస్

పాలకుర్తి, ఫిబ్రవరి 10 (జనంసాక్షి) : ఎక్కువ ధరలకు యూరియా విక్రయించి రైతులను మోసం చేసేందుకు ప్రయత్నిస్తే చర్యలు తప్పవని తూనికలు కొలతల జిల్లా అధికారి శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున ఫెర్టిలైజర్ షాపుతో పాటు సోమేశ్వర స్టోన్ క్రషర్, పాన్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున ఫెర్టిలైజర్ షాపులో నికాన్ క్రాప్ ప్రొడక్షన్ కూకట్పల్లి హైదరాబాద్కు చెందిన ఆర్గాన్ ప్రొడక్షన్ వెస్ట్ సైడ్ కంపెనీ ప్యాకింగ్ బై కస్టమర్ కేర్ ఈమెయిల్ ఐడి ముద్రించలేదని, కంపెనీకి 5000 రూపాయలు జరిమానా విధించామని తెలిపారు. మండల కేంద్రంలో ఓ పాన్ షాపులో కూల్ డ్రింక్స్ అధిక ధరలకు విక్రయిస్తున్నారని సమాచారంతో పాన్ షాప్ ను అతనికి చేసి 1000 రూపాయలు జరిమానా విధించామని అన్నారు. శ్రీ సోమేశ్వర వే బ్రిడ్జిని తనిఖీ చేసి రెన్యూవల్ కోసం ముద్ర వేశామని తెలిపారు. షాపుల్లో తూకం సరిగ్గా లేకపోయినా షాపు యజమాని తో పటు కంపెనీ యజమానిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మార్పీ రేటుకే వస్తువులను అందించాలని, అడ్రస్ కరెక్ట్ గా ఉండాలని తెలిపారు. రైతులకు అందించే ఎరువులతో పాటు, వినియోగదారులకు అందించే వస్తువుల పై బిల్లులు తప్పకుండా ఇవ్వాలని ఆదేశించారు.

నామమాత్రంగా తనిఖీలు

మండలంలోని ఫెర్టిలైజర్ షాపులతోపాటు కిరాణం షాపులలో అధిక ధరలకు ఎరువులు, క్రిమిసంహారక పురుగుల మందులు, కిరాణం సామానులు విక్రయిస్తున్నప్పటికీ ఒకటి, రెండు షాపులను మాత్రమే నామమాత్రంగా తనిఖీలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. షాపులను తనిఖీ చేసేందుకు తూనికలు కొలతల అధికారి తలుచుకుంటే ఎరువుల షాపులతో పాటు కిరాణం షాపుల్లో అనేక అక్రమాలు వెలుగులోకి వస్తాయని అభిప్రాయాలను వినియోగదారులు వ్యక్తం చేస్తున్నారు. ప్రతి షాపును తనిఖీ చేసే అధికారం తూనికలు కొలతల అధికారికి ఉందని, కేవలం ఫెర్టిలైజర్ షాపులను మాత్రమే తనిఖీ చేసి వెళ్లిపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుందనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. రైతులు వినియోగదారులు నష్టపోకుండా ఎరువుల షాపులతో పాటు కిరాణం షాపులపై దాడులు నిర్వహించి అక్రమాలను, మోసాలను అరికట్టేందుకు తూనికలు కొలతల అధికారులు దృష్టి పెట్టాలని, నామమాత్ర తనిఖీలకు స్వస్తి పలకాలని ప్రజలు కోరుచున్నారు.

అలేఖ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- మహిళా సంఘాలు, ప్రజాపంథా, టీజేఎస్ డిమాండ్

ఖానాపూర్ ఫిబ్రవరి 10 (జనంసాక్షి) : నియోజకవర్గ కేంద్రంలో అతి దారుణంగా హత్యకు గురైన అలేఖ్య మృతికి కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాలు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా, టీజేఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చిన సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. ప్రేమ పేరుతో ఉన్మాదిగా మారిన శ్రీకాంత్ ఒక్కడే ఈ హత్య చేయలేదని తనతో పాటు కుటుంబ సభ్యులు కూడా కారణమేనని వారిని కూడా అరెస్ట్ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కఠినంగా శిక్షించాలని సమాజం తలదించుకునేలా పనిచేసిన జూకింది శ్రీకాంత్ తో పాటు ఆయనకు సహకరించిన కుటుంబ సభ్యులను ఉపేక్షించకూడదని వారు అన్నారు. పోలీసులు ఈ కేసులో కఠినంగా వ్యవహరించాలని కోరారు. అలేఖ్యను అతి దారుణంగా హత్య చేసిన నిందితులకు న్యాయవాదులు ఎవరు సహకరించకూడదని బార్ అసోసియేషన్ సభ్యులను అలేఖ్య కుటుంబ సభ్యులు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంత మాస్ లైన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నంది రామయ్య, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సమత, కట్ట లక్ష్మి, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు కడపత్రి తిలక్ రావు లతోపాటు హత్యకు గురైన అలేఖ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మట్కా నిర్వాహకుడి అరెస్టు

ఖైంసా ఫిబ్రవరి 10(జనం సాక్షి) : నిర్మల్ జిల్లా,ఖైంసా, ఫిబ్రవరి, 10 : పట్టణంలో మార్కెట్ ఏరియా నందు మట్కా నిర్వహిస్తున్న నిర్వాహకుడు సయ్యద్ జాబీర్ ను అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ సీఐ రాజారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అతని వద్ద నుండి రూ. 8,790 లు, ఒక సెల్ఫోన్ను స్వాధీనం చేసుకున్నామన్నారు.

నర్సంపేట మున్సిపాలిటీలో కేంద్ర అధికారుల పరిశీలన

నర్సంపేట, ఫిబ్రవరి 10(జనం సాక్షి) : నర్సంపేట మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ యందు ఢిల్లీ నుండి వచ్చిన సెంట్రల్ సెక్రటేరియట్ అధికారులతో నర్సంపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన వివిధ అభివృద్ధి పనుల గురించి మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజని కిషన్ శనివారం తెలిపారు ఆమె మాట్లాడుతూ మాదన్నపేట రోడ్డులో గల స్మశానవాటికలో నిర్మాణం చేయబడ్డ ఆఖరి మజిలీ ఆవాస భవనమును సందర్శించడం జరిగింది. ప్రతి పనిని సందర్శించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు కార్యక్రమంలో శ్రీ ఎన్ వెంకటస్వామి మున్సిపల్ కమిషనర్, స్థానిక 12 వార్డ్ కౌన్సిలర్ మహమ్మద్ మహబూబ్ పాషా, పి. శాంతి స్వరూప్ ఏఈ , ఏ.రజిని జే ఏ ఓ, బి నాగరాజు సానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు

మత్స్య సంపదతో ఆర్థికంగా బలోపేతం కావాలి

- మత్స్యకారులకు నూతన కార్డుల పంపిణీ

వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 10 (జనంసాక్షి) : మత్స్య సంపద వల్ల మత్స్య సహకార సంఘ సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా మత్స్యశాఖ అధికారి నరేష్ కుమార్ నాయుడు,వరంగల్ జిల్లా ఉమ్మడి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు భూస మల్లేశం అన్నారు.దుగ్గొండి మండలం రేకంపల్లిలో గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు జిల్లా డైరెక్టర్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రేకంపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో 69 మంది సభ్యులకు నూతనంగా కార్డులను పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ఉమ్మడి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు భూసా మల్లేశం, జిల్లా మత్స్యశాఖ అధికారి నరేష్ కుమార్ నాయుడు,జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ సో దుగొండి మండల అభివృద్ధి అధికారి కృష్ణ ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మత్స్య సంఘంలో నూతనంగా బహుమతి పొందిన వారిని అభినందించారు. మత్స్య సంపద వల్ల మత్స్య సహకార సంఘ సభ్యులు ఆర్థికంగా బలోపేతం చేసుకుంటూపిల్లల భవిష్యత్తు స్థిరపడే విధంగా తల్లిదండ్రులు బాధ్యతగా మెదలాలని సూచించారు.

ఓట్లకోసం దిగజారుడు పాలిట్రిక్స్!

ఓట్ల కోసం దేశంలో దగజారుడు రాజకీయం హై పిచ్‌లో మొదలు అయిపోయింది. నరం లేని నాలుక గల, నోటికి ఏదివస్తే అది మాట్లాడేస్తున్నారు. పరస్పరం సెటైర్లు పెరిగాయి.మాజీ ప్రధాని, రైతు బిడ్డ, దివంగత చౌదరి చరణ్ సింగ్ కు, ఇటు తెలుగు బిడ్డ, దేశంలో నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాలు, గ్లోబలైజేషన్‌ను అమలు కు శ్రీకారం చుట్టిన పీవీ నర్సింహా రావ్ లకు భారత రత్న ప్రకటించించింది కేంద్రం! బహుత్ దేర్ కర్ది దేతే, దేతే! మొత్తానికి ప్రకటించారు.



ఉత్తర ప్రదేశ్ లో గతంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పీఎం నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారంలో చౌదరీ చరణ్ సింగ్ పేరిట రైతులకు మేలు చేకూర్చే ఒక ప్రత్యేక పథకం ను ప్రకటించి, జిల్లా కు ప్రత్యేక నిధులు ఇస్తామన్నారు.చరణ్ సింగ్ తనయుడు ఆర్ఎల్డి నేత జయంత్ చౌదరికి ఈ విషయం గుర్తు ఉందా? లేక మర్చి పోయినట్లు చేస్తున్నారా? ఇండియా కూటమి నుంచి ఆయన బయటకు వెళ్లి పోయారు! బీహార్ సీఎం ఫల్టురాం నితీష్ కుమార్ లాగా ఈయన కూడ అటు, ఇటు ఉంటారు. ఇంకేముంది మన ప్రభుత్వ ఒడి లో జోల పడుతుంటే నిద్ర పోతూ ఉన్న జాతీయ మీడియా, దానిని ఫాలో అయ్యో కొన్ని రాష్ట్రాల మీడియా లు, అప్పుడే ఇండియా కూటమికి మరో ఝుట్కా అంటూ వార్తలు, స్టోరీలు, చర్చలు మొదలు పెట్టేసారు. మొత్తం ఒకరిద్దరు రాజకీయాల్లో స్థిమితం లేని, పార్టీ లు, నేతలు, కేవలం పవర్ పాలిటిక్స్ లో పోలీట్రిక్స్ ను నమ్మే, అనుసరించే వారు పార్టీ లు, కూటములు మారగానే యూనిటీ ఖతం అనే విధంగా, సోకాల్డ్ మైండ్ గేమ్ సర్వే ల ఆధారంగా స్టోరీ లు ప్రచారం చేస్తారు. ఇక ఆ కూటమి ఖతం, ఈ కూటమి ఖతం! అంటూ కొందరు సెలెక్టెడ్ సోకాల్డ్ నేతలను కూర్చుండ బెట్టి, అంతకు ముందే ఫిక్స్ చేసుకున్న ఎజండా తో చర్చ పెడుతారు. ఇక ఇందు కోసం ఏ రాజకీయ పార్టీ లకు, నేతలకు వంత పాడే మీడియా సంస్థలు ఉండనే ఉన్నాయి.ఇప్పుడు అవన్నీ యాక్టివ్ అయిపోయాయి. హంగామా చేసేస్తున్నాయి.ఇదొక కోణం అయితే ఇంకో కోణం ఈడీ, ఐటి, సిబిఐ కేసులు, విచారణలు, జైలు, ఈ బాధితులు 99 శాతం విపక్షాల నేతలే!యూఏపీఏ కుట్ర కేసుల్లో ప్రశ్నించే పౌర హక్కుల, మానవ హక్కుల నేతలను, ప్రశ్నించే జర్నలిస్టుల ను ఇరికించి, వేదించడం, జైల్లో పెట్టడం తద్వారా తమకు అడ్డు అనుకునే వారిని అడ్డు తొలగించుకోవడం జరుగుతుంది.ఇదంతా ఒక ఎత్తు అయితే పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతూ ఉంటే జంప్ జిలానిలు, అంటే పార్టీ లు మారే నేతల సంఖ్య పెరిగిపోతున్నది. రాజకీయం లో పవిత్రత మాటే లేదు.భారత రత్న ను రాజకీయం చేసేసారు. ముందు బీజేపీ నేత లాల్ కృష్ణ అద్వానీ కి భారత్ రత్న ప్రకటించారు.ఈ ప్రకటనలను కూడ ప్రధాన మంత్రి ప్రకటిస్తారు.రాష్ట్రాల టాక్స్, జిఎస్టీ లలో వాటా ఆందోళను అసలు పట్టించుకోవడం లేదు. ఢిల్లీ నుంచి 2 లక్షల కోట్ల టాక్స్ వసూలు అయితే కేవలం రాష్ట్రానికి 325 కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చారని ఢిల్లీ సీఎం కేజీరీ వాల్ చెప్పారు.మరో వైపు కేరళకు 16,000 కోట్లు, కర్ణాటక కు 12,600 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉందని అక్కడి సీఎం లు పేర్కొంటున్నారు. ఇవన్నీ కేంద్రానికి పట్టడం లేదు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొలది ఒకరి పై మరొకరి ఆరోపణలు పెరిగాయి. తెలంగాణాలో అయితే తిట్ల వార్ కొనసాగుతున్నది. సీఎం ను పట్టుకుని ఒక మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పుతో కొడతా అని చెప్పు చేత బూని ఒక సమావేశం లో మాట్లాడుతాడు!అడ్డగోలు మాటలు, ఎన్నికలకు ముందు అంతే, ఎన్నికల తర్వాత అంతే! మారని నేతలకు ఓట్ల ద్వారా జనం బుద్ధి చెప్పినా వారిలో మార్పు లేదు! మార్పు వస్తుందనే నమ్మకం లేదు!ఏది ఏమైనా ప్రజా రంగం లో ఉండే నేతలు కాస్త తమ ఒళ్ళు, నోరు, నాలుక దగ్గర పెట్టుకుని మాట్లాడాల్సిన అవసరం ఉన్నది. ఎదుటి వారి పట్ల గౌరవంగా ఉండాలని, మాట్లాడాలనే ఇంగితం ఉంటే మంచిది.బీహార్ మాజీ సీఎం కర్పూరి ఠాకూర్, సహా దేశంలో ఐదుగురికి భారత్ రత్న ఎన్నికల కు ముందు ప్రకటించడం పై కూడ చర్చ దేశంలో జరుగుతున్నది. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం మరో సారి ఢిల్లీకి రానున్నారు. వీటి సంగతి కేంద్రానికి పట్టడం లేదు! పీఎం మోడీ వ్యూహం లో ఇదొక భాగం అనే వారు ఉన్నారు. జన గణన కోసం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ కొనసాగుతూనే ఉన్నది. అంతా ఓట్ల రాజకీయం అనకు తప్పదు అనే వారు భారీ గా ఉన్నారు. భారత్ రత్న ఎప్పుడో ఇవ్వాలి!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

తెలుగు సాహితీవనం కవితా పురస్కారం -2024

తెలుగు సాహితీవనం కవితా పురస్కారం కొరకు కవితలను ఆహ్వానిస్తున్నాం. నలుగురు విజేతలకు ఒక్కొక్కరికి రూ. 1,116 చొప్పున నగదు బహుమతితో పురస్కార ప్రదానం ఉంటుంది. హైదరాబాద్ లో జరిగే తెలుగు సాహితీవనం 7వ వార్షికోత్సవ సభలో విజేతలకు సన్మానం చేసి పురస్కారం అందచేస్తాం

నిబంధనలు

-ఏదైనా సామాజిక అంశం పైన 25 వాక్యాలకంటే మించకుండా కవిత ఉండాలి. కవితను ను వర్డ్ లో టైప్ చేసి టెక్స్ట్ రూపం లో(యూనికోడ్) పంపించాలి. పీడీఎఫ్ లేదా ఏ ఇతర ఫైల్స్ ద్వారా పంపకూడదు. కవితలో మీ పేరు ఉండకూడదు.

-కవితతో పాటు హామీ పత్రం తప్పకుండా జత చెయ్యాలి. ఫోన్ నెంబర్, మీ చిరునామా, మీ ఈ మెయిల్ తప్పకుండా ఉండాలి. ఏ ఇతర మధ్యమాలలోనూ ప్రచురించిన, పరిశీలనలో ఉన్న కవితను పంపకూడదు.

-కవితలను sahitivanam82@gmail.comకు మెయిల్ చేయాలి. వాట్సాప్ లో పంపిన కవితలు స్వీకరించబడవు.

కవితలను పంపటానికి చివరి తేదీ : 05.03.24

గడువు దాటిన కవితలను పోటీకి స్వీకరించం.

నాలుగు పురస్కారాలలో రెండు తెలుగు సాహితీవనం లోని రెగ్యులర్ రైటర్స్ కు కేటాయించబడింది. ఈ విషయాన్ని గమనించగలరు.

మరిన్ని వివరాలకు -9490805404

నిర్వహణ : తెలుగు సాహితీవనం

పిల్లల సందడి

ఇళ్లల్లో పిల్లలు
అల్లరి అల్లరి
ఎక్కడ పడితే అక్కడ
విసిరేసిన వస్తువులు!
వారి కేరింతలు
మన వారింతలు
ఇల్లంతా సందడిగా
మనసంతా సంతోషంగా!
పెరిగిన పిల్లలు
బ్రతుకు దారి పట్టినారు
నేడు ఇల్లంతా అమర్చినట్టు
పెట్టిన వస్తువులు పెట్టినట్టు!
జీవంలేని ఎడారిలా
నిశ్శబ్ధం నిలదీస్తుంది
ఆనందం అల్లరెత్తుకెళ్ళింది
తీరని ప్రేమ తీరాల ఆవల!
పిల్లలందరూ బాగుండాలి
కలిసి తోడుగా ఉండాలి
ఎదురుచూస్తోంది మనసు!

జగ్గయ్య.జి
9849525802

పేదల పెన్నిధి తరిమెల నాగిరెడ్డి

తరిమెల నాగిరెడ్డి ఫిబ్రవరి 11, 1917 న జన్మించారు.. ఆయనను అందరూ టి.ఎన్ అని పిలిచేవారు.అనంతపురం జిల్లా తరిమెల గ్రామంలో ఫిబ్రవరి 11, 1917 న రైతు కుటుంబములో జన్మించాడు.పాఠశాల రోజుల నుండే సమాజములోని అసమానతలకు వ్యతిరేకంగా తిరుగుబాటు లక్షణాలు కనబరిచాడు. మద్రాసులోని లయోలా కళాశాలలో ఇంటర్మీడియట్ చదివేరోజుల్లో తన జాతీయతా భావాల కారణంగా కళాశాల యాజామాన్యానికి, ఆచార్యులతో నాగిరెడ్డికి పడక పోయేది.లయోలా కళాశాల యాజమాన్యము నాగిరెడ్డికి జవహర్ లాల్ నెహ్రూ బహిరంగ ఉపన్యాసాలకు హాజరైనందుకూ, రామస్వామి ముదలియారుకు, సత్యమూర్తికి మధ్య జరిగిన ఎన్నికల ప్రచారములో పాల్గొన్నందుకు, వ్యాసరచనా పోటీలలో మహమ్మద్ బిన్ తుగ్లక్‌ను ప్రశంసించినందుకు, అనేకసార్లు జరిమానా విధించింది.నాగిరెడ్డి లయోలా కళాశాల తరువాత వారణాసి, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించాడు. వారణాసిలో ఉన్న నాలుగేళ్ళలో నాగిరెడ్డి కమలాదేవి ఛటోపాధ్యాయ, జయప్రకాశ్ నారాయణ్,అచ్యుత్ పట్వర్ధన్ వంటి వారిచే ప్రభావితుడయ్యాడు. కమ్యూనిజం, మార్క్సిజంతో ఈయనకు వారణాసిలోనే పరిచయమయ్యింది. రష్యన్ విప్లవము, స్టాలిన్ నాయకత్వము గురించి విస్తృతంగా చదివి, భారతదేశములో కూడా మార్క్సిజాన్ని అమలుచేయవచ్చని నమ్మటం ప్రారంభించాడు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఉపకులపతిని నిలదీశారు. మహాత్మాగాంధీకి అది తెలిసి తరిమెల నాగిరెడ్డి వైస్ ఛాన్సలర్‌కి క్షమాపణలు చెప్పాలని ఉత్తరం రాశారు. నాగిరెడ్డి అందుకు ఒప్పుకోలేదు. తిరస్కరించారు. నాగిరెడ్డి తన ప్రభుత్వ వ్యతిరేక రాజకీయకలాపల వల్ల అనేకమార్లు జైలుకు వెళ్లాడు. 1940లో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధం, ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం అన్న పుస్తకం వ్రాసి ప్రభుత్వం ఆగ్రహానికి గురై జైలుకు వెళ్ళాడు. తిరుచిరాపల్లి జైలునుండి విడుదల కాగానే మరలా 1941లో భారతీయ రక్షణ చట్టము కింద అరెస్టయ్యాడు. 1946లో ప్రకాశం ఆర్డినెన్సు కింద అరెస్టయ్యి 1947లో విడుదల చేయబడ్డాడు.

1967లో నియోజకవర్గాల పునర్విభజనలో పుట్లూరు నియోజకవర్గం రద్దుకాగా, సి.పి.ఐ (ఎం) అభ్యర్థిగా అనంతపురం నియోజకవర్గం నుండి మూడో పర్యాయం శాసనసభకు ఎన్నికయ్యాడు. 1969లో మార్చి నెలలో శాసనసభా సభ్యత్వానికి రాజీనామా చేశారు.1968లో నాగిరెడ్డి సి.పి.ఐ (ఎం) నుండి విడిపోయి ఆంధ్ర ప్రదేశ్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ కమ్యూనిష్ట్ రెవల్యూషనరీస్ (ఎ.పి.సి.సి.ఆర్) - ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిష్టు ఉద్యమకారుల సమన్వయ కమిటీని స్థాపించాడు. సి.పి.ఐ (ఎం) కార్యకర్తలను కొత్తపార్టీలోకి ఆకర్షించడంలో సఫలం అయ్యాడు. కొద్దికాలం ఎ.పి.సి.సి.ఆర్ అఖిల భారత కమ్యూనిష్టు ఉద్యమకారుల సమన్వయ కమిటీలో కలసివుంది. రెడ్డి 1976లో తను మరణించేదాకా ఎ.పి.సి.సి.ఆర్ నాయకునిగా కొనసాగాడు.నాగిరెడ్డి రచనలలో ముఖ్యమైనది ఇండియా మార్ట్‌గేజ్‌డ్ (తాకట్టులో భారతదేశం). నాగిరెడ్డి 1976, జులై 28న మరణించారు.నేటి రాజకీయ నాయకులకి వారి జీవితం ఆదర్శంకావాలి.అసలు సిసలు అయిన రాజకీయ నాయకుడిగా తెలుగు రాష్ట్రాల ప్రజలలో చిరస్థాయిగా నిలిచి పోయి వుంటారు.వారి జయంతి సందర్భంగా వారిని తలుచుకొని వారి సేవలను స్మరించుకుందాం.

(ఫిబ్రవరి 11 న ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకులు తరిమెల నాగిరెడ్డి జయంతి సందర్భంగా)

- కామిడి సతీష్ రెడ్డి, ,జయశంకర్ భూపాలపల్లి జిల్లా

తెలంగాణ గళం, దళం, బలం బీఆర్ఎస్సే!

మనోడు మనకైతడు..గా, పక్కోడు మనకు అయితడా? అన్న సామెత తెలంగాణ పల్లెలలో ఉండేది. ఇటీవల బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ కూడా ఒక సందర్భంలో మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీ గడ్డ మీద తెలంగాణ దళం, గళం, బలం బీఆర్ఎస్ పార్టీయే అని చెప్పారు. తెలంగాణకు టార్చ్‌బేరర్ బీఆర్ఎస్ పార్టీయే అన్నది కూడా అందరికీ తెలిసిందే. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం తెగించి కొట్లాడిన పార్టీ బీఆర్ఎస్సేనని ఎన్నో చారిత్రక ఆధారాలు సాక్షిభూతంగా నిలుస్తున్నాయి. జాతీయ పార్టీలుగా చలామణి అవుతున్న రాజకీయ పక్షాలేవీ జాతీయ భావాలను కల్గిలేవన్నది సుస్పష్టం. తెలంగాణ ప్రజల పట్ల కాంగ్రెస్, బీజేపీలకు ఏమాత్రం పట్టింపులేదు. అందుకు 2014-19 (16వ లోక్‌సభ), 2019-2024 (17వ లోక్‌సభ)లో రాష్ట్రం నుంచి పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు లోక్‌సభలో అడిగిన ప్రశ్నలే నిలువెత్తు సాక్ష్యం. బీఆర్ఎస్ అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల్లో ఎందుకు గెలిపించాలి? ఏ కారణం చేత ఓటు వేయాలి? రాష్ట్రంలో అంటూ బీజేపీ, కాంగ్రెస్ నేతలు సంయుక్తంగా ఒక ప్రాపగాండను తెరపైకి తీసుకొచ్చారు. ఈ అంశాన్ని నమ్మిన కొంతమంది సోకాల్డ్ రాజకీయ విశ్లేషకులు కూడా అసలు బీఆర్ఎస్ పార్టీ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఏ నరేటివ్(వాదన)తో ఎన్నికల్లోకి వెళుతుందంటూ ప్రజల్లోకి అసత్య ప్రచారాలను చెబుతూ వస్తున్నారు. దీన్ని తిప్పికొట్టి అసోటొళ్లకు బుద్ధి చెప్పాల్సిన అవసరం, ఆవశ్యకత నేటి తెలంగాణ ఓటర్లు, యువత, పౌరసమాజం ముందుంది.

బలాబలాల్లో బలంగానే భారాసా

కాంగ్రెస్, బీజేపీలు దేశంలో 29 రాష్ట్రాల్లో ఒక రాష్ట్రంగా పరిగణిస్తాయి. వాటికి తెలంగాణ ప్రయోజనాలు ముఖ్యం కాదు. స్థూలంగా చెప్పాలంటే తెలంగాణ ప్రయోజనాలకు ఏకైక ప్రతినిధి బీఆర్ఎస్ మాత్రమే. బీజేపీ ఎంపీలకు మోడీ జపం చేయడానికే టైం సరిపోలేదు. నలుగురు ఎంపీలుంటే నలుగురు నాలుగు బాటల్లో నడుస్తున్న మాట జగమెరిగిన సత్యం. కాంగ్రెస్ కు ముగ్గురు ఎంపీలుంటే ఆ పార్టీలో పదవుల కోసం కొట్లాడుకోవడానికే సమయం సరిపోలేదు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ తరఫున ఉన్న ఎంపీలంతా ముఖ్యమంత్రి, మంత్రులయ్యారు. కొండంత నమ్మకంతో మల్కాజిగిరి నుంచి రేవంత్‌రెడ్డిని గెలిపిస్తే ఆ నియోజకవర్గ ప్రజలనే పట్టించుకోలేదు. ఇగ, తెలంగాణ ప్రయోజనాల గురించి యాడ గొంతెత్తిండు. కేవలం 1.85 శాతం ఓట్ల తేడాతో మనం విజయ తీరాలకు దూరమయ్యాం. బీఆర్ఎస్ పార్టీకి 37.35 శాతం, కాంగ్రెస్‌కు 39.40 శాతం ఓట్లు వచ్చిన విషయం తెలిసిందే. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో లభించిన ఓట్ల శాతం చూస్తే బీఆర్ఎస్(అప్పటి టీఆర్ఎస్)కు 46.9 శాతం ఓట్లు వస్తే, కాంగ్రెస్‌కు 28.4 శాతం ఓట్లు వచ్చాయి. రెండు పార్టీల మధ్య అప్పుడు 18 శాతం ఓట్ల తేడా ఉన్నది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తొలినాళ్ళలో జరిగిన ఎన్నికల్లోనూ కాంగ్రెస్ కేవలం 25.2 శాతం రాగా.. టీఆర్ఎస్కు 34.3 శాతం లభించాయి. అంటే రెండు పార్టీల మధ్య తేడా 9 శాతంకిపైగా ఉన్నది. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో చూసుకున్నా గడచిన రెండు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ దాదాపు 10శాతం ఓట్లను ఎక్కువగా పొందింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 120 మున్సిపాలిటీల్లో 105 బీఆర్ఎస్ పార్టీ చేతిలోనే ఉన్నాయి. కేవలం ఐదింటిలోనే కాంగ్రెస్ ఉంది. బీజేపీ కేవలం 4 మున్సిపాలిటీలలో ప్రభావం చూపగలిగింది. ఏఐఎంఐఎం భైంసా మాత్రం సొంతం చేసుకోగలిగింది. ఇక తొమ్మిది కార్పొరేషన్లకు ఆరు కార్పొరేషన్లు బీఆర్ఎస్ చేతిలో ఉన్నాయి. 2019లో జరిగిన జడ్పీ చైర్మన్ల ఎన్నికలో బీఆర్ఎస్ తిరుగులేని విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 32 జిల్లాల్లోనూ విజయ ధంకా మోగించి ఔరా అనిపించింది. ఇంత బలంగా ఉన్న పార్టీ అసలు పార్లమెంట్లో ఎన్నికల్లో బీఆర్ఎస్తో అవసరం ఏమిటని ప్రశ్నిస్తున్న వారిని అవివేకాన్ని చూసి నవ్వాలని అనిపిస్తున్నది.

కాంగ్రెస్ అడ్డగోలు హామీలు

రాష్ట్రంలో అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా, ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చింది. అధికారం వచ్చిన తర్వాత హామీలు ఎగ్గొట్టేందుకు శ్వేతపత్రాల పేరుతో ప్రజల దృష్టి మళ్లించే దిగజారుడు రాజకీయాలు చేస్తున్నది. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నేతలిచ్చిన 420 హామీలను పకనపెట్టి డ్రామాలాడుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ రైతుబంధు డబ్బులు పూర్తి స్థాయిలో విడుదల చేయకపోవటంతో రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బతీసేలా కాంగ్రెస్ వ్యవహరిస్తున్నది. అబద్ధాలతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ, అదే ప్రచారాన్ని మరోసారి తెలంగాణపై ప్రయోగించాలని చూస్తున్నది. వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టును కూడా విఫల ప్రాజెక్టుగా చూపించే ప్రయత్నం చేస్తున్నది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు పూర్తి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.5వేల కోట్ల టెంటర్లను రద్దు చేసేందుకు ఎత్తుగడలు వేస్తున్నది.

బీజేపీని నిలువరించేది బీఆర్ఎస్సే..

తెలంగాణ పుట్టుకను కూడా అవమానించిన నరేంద్రమోదీని, బీజేపీని లోక్‌సభ ఎన్నికల్లో అడ్డుకోవాల్సిన అవసరం ఉన్నది. మత విద్వేషం తప్ప ఒక మంచి పని చేయని బీజేపీతో పోరాడాలంటే కేసీఆర్ లాంటి బలమైన నాయకుడు కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. బీజేపీలో హేమాహేమీలుగా చలామణి అయిన ఇంకా అవుతున్న బండి సంజయ్, ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్, సోయం బాపురావును ఓడగొట్టింది బీఆర్ఎస్ అనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తించుకోవాలి. బీఆర్ఎస్ దెబ్బకు అంబర్‌పేటలో కిషన్‌రెడ్డి పోటీ చేయకుండా తప్పించుకున్నారన్నది జగమెరిగిన సత్యమే. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, మహేశ్వరం తదితర అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా బీజేపీని పూర్తిగా నిలువరించింది కేవలం బీఆర్ఎస్ మాత్రమే. రాష్ట్రంలో ఏకకాలంలో ఇద్దరు శత్రువులతో పోరాడినది బీఆర్ఎస్. ఇప్పటికైనా ఈ రాష్ట్రంలోని దళితులు, ముస్లింలు గందరగోళపడకుండా బీజేపీ అయినా.. కాంగ్రెస్ అయినా సమర్థవంతంగా మన తెలంగాణ గడ్డ ఎదుర్కొనేది కేవలం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ అనే విషయాన్ని గుర్తెరగాలి. ఆ మేరకు బీఆర్ఎస్ను ఆయా వర్గాలకు చెందిన ప్రజలు ఆశీర్వదించాలని మనవి.

పలుగుచెరువు మహేశ్
బీఆర్ఎస్ సీనియర్ నాయకులు
9948087777

సంస్కరణల స్రష్ట

దత్తతపుత్ర స్థాయినుండి
అత్యున్నత స్థాయికి
దక్షిణాది నుండి తొలి తెలుగు
నవ ప్రధానిగా,
ఏపీ చతుర్థ ముఖ్యమంత్రిగా
నిరాడంబరుడిగా
న్యాయవాదిగా
ఉద్యమకారునిగా
కవి,సాహితీవేత్తగా
అపర చాణక్యుడిగా
బహుభాషాకోవిదునిగా
దిశానిర్దేశకునిగా
నిస్వార్థిగా, వ్యాసకర్తగా
వాక్పటిమ గల వక్తగా
కాకతీయ పత్రిక నిర్వాహకునిగా
కాంగ్రెస్ పార్టీకి చుక్కానిగా
వివాదాలకు అతీతునిగా
తనదైన ఆర్థిక
,భూసంస్కరణలతో
దేశ ఆర్థిక స్థితిని చక్కదిద్దిన
తెలివి మంతునిగా
అలనాటనే కంప్యూటర్
పరిజ్ఞానాన్ని అలవోకగా
అదిమి పట్టిన మేధావిగా
సహస్రఫణ్ హింది
అనువాదకునిగా
కేంద్ర సాహిత్య అకాడమీ
అవార్డు గ్రహీతగా
ఇన్సైడర్ ఆత్మకథ రచయితగా
నిశ్శబ్దంగా దేశానికి మేలుచేసిన
ప్రధానిగా
పీవీ ఎక్స్ప్రెస్ వే ఫ్లైఓవర్ను
తన స్మృతికైగైకొన్న
మహోన్నతునిగా
వామననామ సార్థకేయుడు
పీవీగా
ఎదిగినకొద్ది ఒదిగిపోయే
గుణశీలి
శతజయంతి ఉత్సవాల
సందర్భంగా
గైకొనుము నా అక్షరాంజలి.

సంధ్య సుత్రావె,
హైదరాబాద్,
9177615967

మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టిన రష్యా - ఉక్రెయిన్ యుద్ధం

రష్యా - ఉక్రెయిన్‌లో యుద్ధం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఆయా దేశాలకే కాకుండా ప్రపంచం మీద కూడా ఈ యుద్ధం ప్రభావం ఉంటుందని శాంతి భద్రతలకు సంఘర్షణ వల్ల నష్టం కలిగే అవకాశం ఉంటుందని ఐక్యరాజ్యసమితి రాజకీయ వ్యవహారాల అధికారి ఫిబ్రవరి 6 వ తేదీన తెలిపారు. యు యన్ మానవ హక్కుల కార్యాలయం లెక్కల ప్రకారం ఫిబ్రవరి 2022లో రష్యా పూర్తి స్థాయి యుద్ధం ఆరంభించిన నుండి సుమారు 10,382 మంది మరణించారు. మరో 19,659 మంది గాయపడ్డారు. ఈ జనవరిలో 158 మంది పౌరులు మరణించారు. 483 మంది గాయపడ్డారు.ఇంతకు ముందరి నెలలతో పోలిస్తే డిసెంబర్ 2023 మరియు జనవరిలో పౌర మరణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. వాస్తవ సంఖ్యలు ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. భద్రతా మండలి రాజకీయ మరియు మరియు శాంతి నిర్మాణ వ్యవహారాల చీఫ్ డికార్లో " పౌరులు మరియు పౌర మౌలిక సదుపాయాలపై దాడులు ఎక్కడ జరిగినా అంతర్జాతీయ చట్టం ప్రకారం నిషేధించబడుతుందని, అవి ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని హెచ్చరించారు.

రష్యా-ఉక్రేనియన్ యుద్ధం ఫిబ్రవరి 2014 లో నాంది జరిగింది. ఉక్రెయిన్లో రెవల్యూషన్ ఆఫ్ డిగ్నిటీ తరువాత రష్యా క్రిమియాను ఉక్రెయిన్ నుండి స్వాధీనం చేసుకుంది. డాన్బాస్ యుద్ధంలో ఉక్రేనియన్ సైన్యంతో పోరాడుతున్న రష్యా అనుకూల వేర్పాటువాదులకు మద్దతు ఇచ్చింది. రెవల్యూషన్ ఆఫ్ డిగ్నిటీ లేదా మైదాన్ తిరుగుబాటు అనేది 21 నవంబర్ 2013న కైవ్‌లోని మైదాన్ నెజాలెజ్నోస్టిలో పెద్ద నిరసనలతో ప్రారంభమైంది. ఉక్రెయిన్ అప్పటి అధ్యక్షుడు విక్టర్ యనుకోవిచ్ యూరోపియన్ యూనియన్ - ఉక్రెయిన్ అసోసియేషన్ ఒప్పందంపై సంతకం చేయడానికి నిరాకరించడమే కాకుండా రష్యా మరియు యురేషియన్ ఎకనామిక్ యూనియన్‌తో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకోవాలన్న ఆకస్మిక నిర్ణయంతో ఈ నిరసనలు చెలరేగాయి. యురేషియన్ ఎకనామిక్ యూనియన్ అనేది రష్యా మరియు యురేషియాలో ఉన్న ఐదు సోవియట్ అనంతర రాష్ట్రాల ఆర్థిక సంఘం. కాని యూరోపియన్ యూనియన్తో ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు ఉక్రెయిన్ పార్లమెంట్ మొగ్గుచూపింది. రష్యా దానిని తిరస్కరించాలని ఉక్రెయిన్‌పై ఒత్తిడి తెచ్చింది. యనుకోవిచ్ ప్రభుత్వం రాజీనామా చేయాలనే పిలుపులతో నిరసనల పరిధి విస్తరించింది. విస్తృతమైన ప్రభుత్వ అవినీతి , అధికార దుర్వినియోగం , మానవ హక్కుల ఉల్లంఘన వంటి వాటిని నిరసనకారులు వ్యతిరేకించారు. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ యనుకోవిచ్‌ని ప్రపంచంలోని అవినీతికి అత్యుత్తమ ఉదాహరణగా పేర్కొంది. నవంబర్ 30న నిరసనకారులును హింసాత్మకంగా చెదరగొట్టడం మరింత ఆగ్రహానికి కారణమైంది. ఇది యూరోమైదాన్ 2014 రివల్యూషన్ ఆఫ్ డిగ్నిటీకి దారితీసింది. తిరుగుబాటు సమయంలో కైవ్‌లోని ఇండిపెండెన్స్ స్క్వేర్ (మైదాన్) వేలాది మంది నిరసనకారులచే ఆక్రమించబడి భారీ నిరసనలకు వేదికైంది. నిరసనకారులు ఉక్రెయిన్‌లోని అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ భవనాలను ఆక్రమించారు. తిరుగుబాటు ఫిబ్రవరి 18-20 తేదీలలో క్లైమాక్స్‌కు చేరుకుంది. మైదాన్ కార్యకర్తలు మరియు పోలీసుల మధ్య కైవ్‌లో జరిగిన భీకర పోరు ఫలితంగా దాదాపు 100 మంది నిరసనకారులు మరియు 13 మంది పోలీసులు మరణించారు . ఫలితంగా యనుకోవిచ్ మరియు పార్లమెంటరీ ప్రతిపక్షాలు మధ్యంతర ఐక్యత ప్రభుత్వం, రాజ్యాంగ సంస్కరణలు మరియు ముందస్తు ఎన్నికలను తీసుకురావడానికి ఫిబ్రవరి 21న ఒక ఒప్పందంపై సంతకం చేశాయి. మరుసటి రోజు పార్లమెంటు యనుకోవిచ్‌ను పదవి నుండి తొలగించింది. తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది . రెవల్యూషన్ ఆఫ్ డిగ్నిటీ వలన క్రిమియాను రష్యా స్వాధీనం చేసుకోవడం మరియు తూర్పు ఉక్రెయిన్‌లో రష్యా అనుకూల అశాంతి అనేవి చివరికి రష్యా-ఉక్రేనియన్ యుద్ధంగా మారింది . 2014లో రష్యా క్రిమియాను స్వాధీనం చేసుకున్నప్పుడు ఉక్రెయిన్ యుద్ధభూమిగా మారింది. దేశం ఆగ్నేయంలోని డాన్‌బాస్ ప్రాంతంలో వేర్పాటువాదులకు ఆయుధాలను అందించడం ప్రారంభించింది. క్రిమియాను రష్యా స్వాధీనం చేసుకోవడం రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఒక యూరోపియన్ రాజ్యం మరొకరి భూభాగాన్ని స్వాధీనం చేసుకోవడం మొదటిసారి. 2014 మరియు 2021 మధ్య డాన్‌బాస్‌లో జరిగిన పోరాటంలో పద్నాలుగు వేల మందికి పైగా మరణించారు. ఇది 1990ల బాల్కన్ యుద్ధాల తర్వాత ఐరోపాలో అత్యంత రక్తపాతమైన సంఘర్షణ.

ఆ తరువాత ఇలా...!!!

ఫిబ్రవరి 2022లో రష్యా ఉక్రెయిన్‌పై పూర్తి స్థాయి దండయాత్రను

విద్యార్థుల సమిష్టి కృషితో

మాదక ద్రవ్యాల నిర్మూలన

- డ్రగ్స్‌పై పోరాడడంలో యువత చురుగ్గా పాల్గొనాలి
- సందీప్ శాండిల్య ఐపీఎస్

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి10(జనం సాక్షి)

మాదకద్రవ్యాల వినియోగం మరియు నివారణపై అవగాహన కల్పించే లక్ష్యంతో, రాచకొండ భద్రతా మండలి రాచకొండ పోలీస్ కమిషనరేట్ సహకారంతో, హైదరాబాద్‌లోని బిట్స్ పిలానీ క్యాంపస్‌లో మత్తుపదార్థాల దుర్వినియోగ నిరోధక సదస్సు -2024ను నిర్వహి ంచింది. కార్యక్రమంలో డ్రగ్స్‌పై అవగాహన కల్పించే మార్గదర్శకాల పోస్టర్‌లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టీఎస్ఎన్ఏబీ) డైరెక్టర్ సందీప్ శాండిల్య ఐపీఎస్ మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగం సమాజంపై, ముఖ్యంగా యువతపై ఎలాంటి దుష్ప్రభావం చూపుతోందో వివరించారు. డ్రగ్స్, ఇతర నిషేధించబడిన సైకోట్రోపిక్ పదార్థాలు వాడడం ద్వారా తెలివైన విద్యార్థులు తమ విద్య మరియు భవిష్యత్తును ఎలా పాడు చేసుకుంటున్నారో వివరించారు. అన్ని రకాల మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. డ్రగ్స్‌పై పోరును సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ లక్ష్యాన్ని సాధించే సామాజిక ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పోలీసులకు సూచించారు. రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ ప్రసంగిస్తూ.. విద్యార్థులు తమ జీవితంలో ఒక్కసారి కూడా డ్రగ్స్‌ని ఉపయోగించవద్దని కోరారు. విద్యార్థులకు భరోసా ఇస్తూ అన్ని కళాశాలలు, హాస్టళ్లలో అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. డ్రగ్స్‌పై పోరులో రాచకొండ భద్రతా మండలి చేస్తున్న కృషిని సీపీ అభినందించారు. ప్రతి కళాశాలలో డ్రగ్స్ మహమ్మారిపై పోరాడి తోటి విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రత్యేక విద్యార్థి సంఘాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎరిన్ ఫిషర్, యుఎస్ కాన్సులెట్ చీఫ్ ఇన్వెస్టిగేటర్, భోంగిరి డీసీపీ రాజేష్ చంద్ర ఐపీఎస్, డీసీపీ మల్కాజిగిరి పద్మజ ఐపీఎస్, డీసీపీ ఎస్ఓటీ గిరిధర్ ఐపీఎస్, ఎల్బినగర్ డీసీపీ ప్రవీణ్ ఐపీఎస్, ఎస్బి డీసీపీ కరుణాకర్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ మహేశ్వరం సునీతారెడ్డి, డీసీపీ ఎస్ఓటీ మురళీధర్, ఏడీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ రెడ్డి, ఎండ్ నౌ ఫౌండర్ అనిల్ రాచమల్ల, ఆర్కేఎస్సీ కోశాధికారి గగన్ దీప్ కోహ్లి, ఇతర అధికారులు, పలు కళాశాలల విద్యార్థులు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆల్ ఇండియా కార్మికుల సమ్మె నోటిస్ అందజేత

అల్వాల్, ఫిబ్రవరి 10 (జనం సాక్షి)

ఆల్ ఇండియా కార్మికుల సమ్మె కోసం 16వ తేదీన మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్క్స్ యూనియన్ అధ్యక్షులు రవిచంద్రన్ ఆధ్వర్యంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లు ప్రభుత్వ రంగ సంస్థల వాటాలు అమ్మడం ప్రైవేట్ పరం చేయడం ఆపాలి. మూతపడిన ప్రభుత్వ రంగ పరిశ్రమలను తెరిపించాలి. కార్మికులకు కనీస వేతనం 26 వేలు మరియు పెన్షన్ 10 వేల రూపాయలు చెల్లించి ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఆశ వర్కర్లు ఫీల్డ్ అసిస్టెంట్లుకు చట్టపరమైన కనీస వేతనాలు చెల్లించాలి. నిత్యవసరధరల పెరుగుదలను అరికట్టాలి ప్రజా పంపిణీ వ్యవస్థను వర్తింప చేయాలని కోరారు. జాతీయ విద్యా విధానం 2022ను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శేఖర్, సుధాకర్, తిరుపతి, నాసర్, సత్యనారాయణ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఎసిబికి చిక్కిన మున్సిపల్ ఏఈ పృథ్వి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పని చేస్తున్న పృథ్వీ ఓ కాంట్రాక్టర్ వద్ద నుండి 50 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా శనివారం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డిఎస్పి కృష్ణ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. యాదయ్య అనే మున్సిపల్ కాంట్రాక్టర్ 11 లక్షల రూపాయిలు పనులను గత ఏడాది కాంట్రాక్టుకు తీసుకొని పనులు పూర్తి చేశాడు. ఎం.బి రికార్డు చేసేందుకు ఏఇ పృథ్వీ 70 వేలు లంచం అడిగారని, కొన్ని రోజుల తర్వాత 50 వేలు ఇస్తానని కాంట్రాక్టర్ ఏఈతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. కాంట్రాక్టర్ యాదయ్య ఆ మొత్తం డబ్బులు ఇవ్వలేని పరిస్థితుల్లో ఎసిబి అధికారులను సంప్రదించగా ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం శనివారం ఏఈకి డబ్బులు ఇచ్చేందుకు కాంట్రాక్టర్ ఫోన్ చేయగా అతను మహబూబునగర్‌లోని మెట్టు గడ్డి ప్రాంతానికి రావాలని ఏఈ సూచించారు. దీంతో ఎసిబి అధికారులు, కాంట్రాక్టర్ అక్కడికి చేరుకున్నరు. కాంట్రాక్టర్ యాదయ్య ఏ.ఇ పృథ్వీకి డబ్బులు తీసుకుంటుండగా వలపన్ని పట్టుకున్నారు. ఏంఇగా ఆరేళ్ళ క్రితం ఉద్యోగంలో చేరిన పృథ్వీ ఆస్తులు వివరాలను సేకరిస్తున్నట్లు ఎసిబి డిఎస్పీ కృష్ణా గౌడ్ తెలిపారు.

లోక్ సభ ఎన్నికలో స్థానిక అభ్యర్థితోనే అభివృద్ధి సాధ్యం

ఎండిఎఫ్ చైర్మన్ మున్నూరు రవి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

వచ్చే లోకసభ ఎన్నికల్లో స్థానికులకు మాత్రమే ఎంపీ టికెట్ ఇవ్వాలని, స్థానిక అభ్యర్థి తోనే అభివృద్ధి సాధ్యమని మహబూబ్ నగర్ డెవలప్మెంట్ ఫోరం చైర్మన్ మున్నూరు రవి అన్నారు. మన ఊరు మన అభివృద్ధిలో భాగంగా శనివారం జడ్చర్లలోని టీఎన్జీవో భవన్‌లో మహబూబ్ నగర్ డెవలప్ మెంట్ ఫోరం సభ్యులు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే లోక్ సభ ఎన్నికల్లో స్థానిక అభ్యర్థులకే అన్ని రాజకీయ పార్టీలు పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రజా పతినిధులుగా ఎన్నికయిన వారు ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారని, స్థానికంగా అవగాహన ఉన్న వారు ఇక్కడి ప్రజలతో సత్సంబంధాలు కలిగివున్నా కూడా ఇక్కడి నేతలకు అవకాశం లేకుండా పోతుందన్నారు. ఇప్పటివరకు ఎంపీలుగా ఎన్నికైనా వాళ్లలో కేవలం ఇద్దరు స్థానికులు మాత్రమే ఎంపిలుగా ఎన్నికైనారాని ఆయన అన్నారు. అన్ని రాజకీయ పార్టీల్లో స్థాని కంగా ప్రజాసేవ చేయగలిగే నాయకులకు టికెట్ ఇస్తే ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన ఆశ బాగుంది వ్యక్తం చేశారు. రాజ్యాంగ ప్రకారం దేశంలో ఎక్కడైనా పోటీ చేసే స్వేచ్ఛ ఉందని దానికి మేము వ్యతిరేకం కాదుని, మా ప్రాంత ప్రయోజనాల దృష్ట్యా, అభివృద్ధి కోసం ఇక్కడి ప్రజల అభీష్టం మేరకే ఈ డిమాండ్ ను లేవనేత్తమన్నారు. ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలుపడానికి రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు నడిమింటి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారిణి, సామాజిక కార్యకర్త సాజిదా సికిందర్, రాష్ట్ర ఫకీర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జహంగీర్ పాషా, సామాజిక కార్యకర్త అనిల్ కుమార్ లతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు, మేధావులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ డెవలప్మెంట్ ఫోరం గౌరవాధ్యక్షులు, కేంద్ర చేనేత, జౌలి శాఖ బోర్డ్ మాజీ సభ్యులు, సారంగి వినయ్ కుమార్, జడ్చర్ల యం.డి.ఎఫ్ కన్వీనర్ సీనియర్ అడ్వకేట్ నర్సింగ్ రావు, మాజీ కౌన్సిలర్ యం.డి.ఎఫ్ మైనార్టీ విభాగం కన్వీనర్ మసీవుద్దీన్, సంస్థ సభ్యులు పటేల్ వెంకటేష్, ముసంగి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నైతిక విలువలు కలిగి ఉండాలి

రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ సాధన రేష్మి పెరుమాళ్

చేవెళ్ల, ఫిబ్రవరి 10 (జనం సాక్షి)

చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ చైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కేజిఆర్ ఫంక్షన్ హాల్లో ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు వీడుకోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థుల సంస్కృతి కార్యక్ర మాలు ఆటపాటలను సాగిస్తూ.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ సాధన రేష్మి పెరుమాళ్ ఐపీఎస్ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి డీసిపి సాధన రేష్మి మాట్లాడుతూ.. సమాజంలో చదువుకున్న వారికి విలువ ఎక్కువ ఉంటుందని చదువు వల్లనే సంస్కారం కీర్తి ప్రతిష్టలను పొందవచ్చని అన్నారు, మనం చదువుతే మన తల్లిదండ్రులకి మన గ్రామానికి మంచి పేరు వస్తుందని ఆశించారు. ముఖ్యంగా సైబర్ నేరాలు దూరంగా ఉండాలని చెప్పారు. ఎవరికి సమస్య వచ్చిన తక్షణమే 100 నెంబర్ కి కాల్ చేయాలని అన్నారు. విద్యార్థులందరూ మంచిగా చదువుకోవాలని శ్రీ చైతన్య కళాశాల మంచి పేరు తెచ్చి స్టేట్ లో మంచిర్యాంకులు రావాలని

డీసీపీ సాధన రేష్మి విద్యార్థులకు సూచించారు. అనంతరం చేవెళ్ల ఏసీపీ పి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో మంచి ప్రవర్తన గల మానవులే మహనీయులుగా ఎదుగుతారని, భవిష్యత్ తరాలకు దేవుళ్ళుగా కొలుస్తారని, సమాజంలొ మనకు గౌరవాన్ని తెచ్చేది చదువు ఒకటే అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ లక్ష్మరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్, డైరెక్టర్లు శ్రీకాంత్, మనోహర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హార్డ్ వర్క్ ద్వారనే విద్యార్థులు ఉన్నత స్థానాలను చేరుకొగలరు

- ఏలాంటి ఇబ్బందులు వచ్చిన లక్ష్యం కోసం చేసే ప్రయత్నాలను వదిలిపెట్టకూడదు
- ధైర్యంగా ముందుకెలుతెనే మహిళలు,యువతులు వేధింపుల నుండి బయటపడగలరు
- జిల్లా ఎస్పీ రితిరాజ్

గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 10 జనం సాక్షి.

కష్టపడి పనిచేసే తత్వమే విజయాలకు ప్రధాన మూలం అని, ఏలాంటి ఇబ్బంది వచ్చినా తమ లక్ష్యంగా కోసం చేసే ప్రయత్నాలను మధ్యలో వదిలిపెట్టకుండ ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ విద్యార్థినులకు సూచించారు. శనివారము జిల్లా ఎస్పీ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థినీలకు చదువులో రాణించేందుకు, ఉన్నత లక్ష్యాలను ఛేదించేందుకు అనుసరించాల్సిన విధానంపై, మహిళలు వేధింపుల నుండి బయట పడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై విద్యార్థులతో ఇంటరాక్ట్ సెక్షన్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు జీవితం లో ఉన్నత విజయాలను అందుకోవడానికి హార్డ్ వర్క్ యే ప్రధాన మూలం అని, ఎట్టి పిస్థితుల్లోనైనా తాము ఎంచుకున్న లక్ష్యం కోసం చేసే ప్రయత్నాలను మధ్యలో నిలిపివేయకుండ ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని అన్నారు. ఒక సారి చేసిన మిస్టేక్ ను మళ్లీ చేయవద్దని, ఇతరులతో తమను తాము ఎప్పుడూ కూడ దేనిలోనూ పోల్చుకోవద్దని సూచించారు. ప్రతి కుటుంబానికి మూల స్తంభం మహిళ నే అని, మహిళలు తము చేసే మంచిపని ఎలాంటిది అయిన అవమానంగా భావిం చకూడదు అని, ఉన్నతంగా ఆలోచించాలని, తమ చుట్టు మంచి ఆలోచనలను నిర్మించుకోవాలని అన్నారు. మహిళలు వేధింపుల నుండి బయట పడేందుకు దైర్యంగా ముందుకు వెళ్ళడమే మార్గం అని అన్నారు. విద్యార్థినిలు ప్రజల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వేదింపులకు సంబందించి ఏదైనా చిన్న సంఘటన జరిగిన వెంటనే ఇంట్లో తల్లిదండ్రులకు గానీ, టీచర్స్ కు గానీ తెలియజేయాలని, ఎవరైనా తమ పట్ల చిన్న తప్పు చేసేందుకు ప్రయత్నిస్తున్న ముందుగానే గుర్తించి అలాంటి వారిని దూరంగా ఉంచాలని, తమ చుట్టూ ఉండే వారిలో మంచి స్నేహితులను ఎంపిక చేసుకోవాలని అన్నారు.పరీక్షలలో మార్కులు తక్కువ, మధ్యస్థంగా వచ్చిన ఎవరు బాధపడనవసరం లేదని, గొప్ప గొప్ప స్థాయికి వచ్చినా వారంతా అవ్యరేజ్ స్టూడెంట్స్ యే నన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. విద్యార్థినిలు తమలో ఉన్న లోపాలను కనిపెట్టగలిగితే విజయం సాధించినట్లే నని అన్నారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఎదిగినప్పుడే కుటుంబానికి, సమాజానికి ఏదైనా చేయగలరని అన్నారు. అనంతరం విద్యార్థినిలు బాగా చదివేందుకు, ఉన్నత లక్ష్యాలను చేరేందుకు సలహాలు, ఎస్పీ ఏవిధంగా సక్సెస్ అయ్యారో తెలుపవలసిందిగా కోరగా ఎస్పీ వారికి పలు సూచనలు చేసి విద్యార్థిని దశలో ఎదుర్కొన్న అనుభవాలను, విజయం సాధించేందుకు అనుసరించాల్సిన విధానం ను తెలియజేశారు. విద్యార్థునిలు మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై పలు సందేహాలను ఎస్పీ ని అడుగగా వాటిని ఎస్పీ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీకి విద్యార్థులు స్వాగతం పలుకుతూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహిరుద్దిన్, ఉపాధ్యాయులు రాజనందం, జానకి రాములు, విజయేశ్వరి, 800 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఎక్కడా ఉన్న మిరే మా ప్రజల నాయకులు

అత్యవసరమైన అందరి యోగక్షేమాలే నాకు ముఖ్యం మాజి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 10 (జనం సాక్షి)

అనునిత్యం ప్రజల సమస్యలు తిరుస్తూ,అనతికాలంలోనే వనపర్తి ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి తన మార్కు ఏమిటో చూయించిన నాయకుడు ప్రజల మనిషి గా పేరొందిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కె దక్కుతుంది. షెడ్యూలు ప్రకారం ఇంటి దగ్గర నాయకులను కార్యకర్తలను కలుసుకోవాలని అనుకున్నా,పార్టీ అధిష్టానం పిలుపుతో హస్తినకు బయల్దేరిన నిరంజన్ రెడ్డి కి ఎదురేగి తమ కష్టాలు విన్నవించుకొన్న ప్రజలకు కార్యకర్తలకు రోడ్డుపై సమాధానం చెప్పి , స్థానిక నాయకులకు 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. తెల్లవారే వరకు మీకు అందుబాటులో ఉంటానని చెబుతూ ముందుకు కదిలారు.ముందుకు కదలిన తర్వాత ప్రజల మనిషి నిరంజనుడు అని వనపర్తి ప్రజలు చర్చించుకుంటున్నారు.

బడ్జెట్‌లో దివ్యాంగులకు సంక్షేమనికి నిధుల కేటాయించక పోవడం అన్యాయం..?

బధిరుల అబివృధి సంస్థ జాతీయ కన్వీనర్ కాటమోని వెంకటేశ్ గౌడ్

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 10 (జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ వికలాంగుల సంక్షేమనికి ఒక్క పైసా కూడా కేటాయిం చలేదని, బడ్జెట్‌లో దివ్యాంగులకు నిధులు కేటాయిం చకుండా రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు వివక్ష కు గురి చేశారని బధిరుల అబివృధి సంస్థ జాతీయ కన్వీనర్ కాటమోని వెంకటేశ్ అందోళన వ్యక్తం చేస్తారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి 2,75,891 కోట్ల బడ్జెట్‌లో రెవెన్యూ వ్య యం 2,01,178 కోట్లుగా ప్రభుత్వం ప్రవేశ పెట్టింది.2016 సంవత్స రాల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం దివ్యాంగుల సకలాంగుల సమాన స్థాయి బడ్జెట్‌లో 5 శాతం నిధులు కేటాయించాలి.ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 5శాతం ప్రకారం 15,000కోట్లు కేటాయించా లి. రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెపుతున్న చేయుత పెన్షన్స్‌కు బడ్జెట్ లో నిధులు ఎందుకు కేటాయించలేదు. డిసెంబర్ నుండే పెంచిన ఆసరా పెన్షన్స్ పంపిణి చేస్తామని చెప్పి బడ్జెట్‌లో ఎందుకు నిధులు కేటాయిం చలేదని రాష్ట్రంలో 30 లక్షల పైగా మంది ఉన్న దివ్యాంగుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అనే దానికి బడ్జెట్ ప్రసంగమే సాక్ష్యం.ప్రజాపాలనలో 20 పైగా లక్షల దరఖాస్థులు చేయుత పెన్షన్స్ కోసం వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని. కానీ నిధులు కేటా యించకుండా కొత్త పెన్షన్స్ ఎలా మంజూరు చేస్తారని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం చెప్పిన విదంగా పెన్షన్స్ పెంచేందుకు నిధులు ఎందుకు కేటాయించలేదని తిరిగి రాష్ట్ర ప్రభుత్వం దివ్యాం గులకు న్యాయంగా నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయి

బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహదానికి దేహదారునికి ఎంతో ఉపయోగపడతాయని బిజెపి రాష్ట్ర కోశాధికారి , వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బండారి శాంతి కుమార్ అన్నారు. శనివారం బాలానగర్ మండల కేంద్రంలో యంగ్ స్టార్ వాలీబాల్ యూత్ అసోసియేషన్ నిర్వహించిన 3వ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ సెమి ఫైనల్ మ్యాచ్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం జడ్చర్ల లోని ఎస్వీకేయం పాఠశాలలో నిర్వహిస్తున్న 2024 క్రీడోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు బాల్యం నుండే క్రీడల పట్ల ఆసక్తి చూపాలని ఆయన కోరారు. క్రీడల వల్ల మానసిక ఒత్తిడి తగ్గి ప్రశాంతత లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం మహబూబ్ నగర్ లోని రాజస్థాన్ మార్వాడీ మహిళ సమాజ్ ఏర్పాటు చేసిన ఆనంద్ మేళా లో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. అక్కడ ఏర్పాటు చేసిన దుకాణాలలో కమలం గుర్తు ఉన్న వస్తువు కొని, అక్కడే తినుబండారాలను కొని తిని అక్కడి మహిళల్లో ఉత్సాహం పెంచారు. మార్వాడి మహిళలు బండారి శాంత్ కుమార్ తో సెల్ఫీ ఫోటోలు దిగారు.

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో

చేవెళ్ల సీటును 'హస్త'గతం చేసుకోవాలి

మహిళా కాంగ్రెస్ కు శేరిలింగంపల్లి ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ పిలుపు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 10 (జనం సాక్షి) :

త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో భాగంగా చేవెళ్ల పార్లమెంటు స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని... ఆ దిశగా కాంగ్రెస్ సేనలు, ప్రత్యేకించి మహిళా కాంగ్రెస్ సమాజం నడుం బిగించి ముందుకు సాగాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిర్వహించిన చేవెళ్ల పార్లమెంట్ మహిళా కాంగ్రెస్ సమావేశానికి జగదీశ్వర్ గౌడ్ నేతృత్వంలో శనివారం భారీగా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఇందులో భాగంగా మహిళా కాంగ్రెస్ నేతలు వెళుతున్న వాహనానికి జగదీశ్వర్ గౌడ్ పచ్చ జెండాను ఊపి సాగనంపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం రాజకీయంగా ఎంతో కీలకమైందని, రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయగలిగిన సత్తా ఈ ఎంపీ సీటుకు ఉందని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్న విషయాన్ని గుర్తు చేస్తూ భారీ మెజారిటీతో చేవెళ్ల స్థానాన్ని కైవసం తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. మహిళాశక్తి తలుచుకుంటే ఈ ప్రపంచంలో సాధ్యంకానిది ఏదీ లేదని... వారి సత్తా ముందు

ఏదైనా తలవంచాల్సిందేనని వాలిదాసు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాదరణతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన విషయాన్ని గుర్తు చేస్తూ పార్లమెంటు ఎన్నికలకుసైతం తెలంగాణ బిడ్డల మద్దతును కూడగట్టి 17 స్థానాలలోకూడా తిరుగులేని మెజార్టీతో కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించాలని జగదీశ్వర్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
11 ఫిబ్రవరి 2024

రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)

పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలి బిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల కోరకు ఈవీఎం గోడౌన్‌లో నిర్వహిస్తున్న ఈవియం వివి ప్యాడ్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సి)ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలని అన్నారు. ఈవిఎం ల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్ ను క్షుణ్ణంగా తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్‌డిఓ రాంచందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

69 జీఓ చేపట్టడం పట్ల హర్షం

విండో డైరెక్టర్ మల్లేష్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 69, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడం పట్ల నారాయణపేట సింగిల్ విండో డైరెక్టర్ మల్లేష్ ఒకప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలో భాగంగా సి ఎం.రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీనీ అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే నెరవేర్చడం హర్షణీయం అన్నారు. అందుకు సహకరించిన నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎత్తిపోతల పనులు వెంటనే ప్రారంభం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు ఈ ప్రాంత రైతులు ప్రజల చిరకాల కోరిక తిరనుందని అన్నారు.

ఈవీఎంల మొదటి స్థాయి పరిశీలన విజయవంతం

జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి10 (జనం సాక్షి)

వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఫిబ్రవరి, 5 నుండి ప్రారంభమైన ఈవియంల మొదటి స్థాయి పరిశీలన విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం వనపర్తి ఆర్డిఒ కార్యాలయ భవనంలో ఈ వి.యం మొదటి స్థాయి పరిశీలన పూర్తి కాగా అనంతర పక్కనే ఉన్న ఇవియం గోదాం లో ఈవియం లను భద్రపరచగ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇవియం ల ఫస్ట్ లెవల్ చెకింగ్ విజయవంతంగా పూర్తి అయ్యిందని తెలిపారు. ఫిబ్రవరి 5వ తేదీ నుండి 6 రోజుల పాటు ఈసిఐఎల్ సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో మొదటి స్థాయి పరిశీలన చేయటం జరిగిందన్నారు. ఎఫ్ఎల్‌సి పూర్తి అయ్యాక అన్ని ఈవియం లు గోదాములో భద్రపరచి అందులో నుండి 15 ఈవియంలు సిబ్బంది శిక్షణ, ప్రజలకు అవగాహన కల్పించేందుకు తీసుకోవడం జరిగిందన్నారు. శిక్షణ కొరకు తీసుకున్న ఈవియంలు కలెక్టరేట్‌లోని ఈవియం గోదాంలో భద్రపరచడం జరిగింది. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, బిజేపి నుండి డి ప్రవీణ్, కాంగ్రెస్ నుండి వెనాచారి, టిడిపి నుండి కే శేఖర్, సిపిఐ నుండి రమేష్, బా.రా.స నుండి జమీల్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

69జీవోకు అనుబంధంగా జయమ్మ చెరువు ఎత్తి పోతల పథకం అనుమతించిన సందర్భంగా పేరపళ్ళ గ్రామంలో మాజీ ఎంపి టిసి శంకర్ ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి చిత్ర పటాలకు పాలాభి షేకం నిర్వహించి మిఠాయిలు పంపిణి చేశారు. ఈసందర్భంగా మాజీ ఎంపి టిసి శంకర్ మాట్లాడుతు వందాలాది సంవత్సరాలనుండి గ్రామస్తులతోపాటు రైతులు కన్న కల నెరవేరిందని ఏ ముఖ్యమంత్రి ఎమ్మెల్యే లు చేయని పనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిట్టెం పర్ణిక రెడ్డి లు చేశారని అన్నారు. ఇకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నర్సింహులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వెంకటప్ప జైపాల్ మోహన్ నర్సి రెడ్డి కాళప్ప బాలప్ప తదితరులు పాల్గొన్నారు

పీవీకి భారతరత్న పట్ల హర్షం

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

మాజీ ప్రధాని ఆర్థిక సంస్కర్త పి.వి.నరసింహారావు సేవలను గుర్తించి భారత ప్రభుత్వం అత్యున్నత భారత రత్న పురస్కారంతో గౌరవించడం హర్షణీయం అని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది, బిజెపి నారాయణపేట జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. భారత రత్న అవార్డు పొందడం తొలి తెలుగు రాజకీయ వేత్త పివి.నర్సింహారావు కావడం తెలుగు జాతికే గర్వకారణమన్నారు.

వ్యవసాయ రంగానికి అత్తెసరు బడ్జెట్

కేటాయించిన కాంగ్రెస్ సర్కారు

- ఆకలికేకల తెలంగాణను దేశానికి అన్నపూర్ణగా నిలిపాం
- మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 10 (జనంసాక్షి)

తెలంగాణ బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి అత్తెసరు నిధులు కేటాయించడంపై ఒక ప్రకటనలో మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పందించారు. వ్యవసాయ బడ్జెట్‌లో రూ.7085 వేల కోట్లు కోత ను విధించిందని,గత బడ్జెట్‌లో రూ.26,831 కోట్లు కేటాయించారని, ఈ బడ్జెట్‌లో కేవలం రూ.19, 746 కోట్లు మాత్రమే కేటాయించాం ̆న్నారు. రైతులు, కౌలురైతులకు ఏటా రూ. 15,000 పంట పెట్టుబడి సాయం. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000 సాయం. వరి పంటకు ప్రతి క్వింటాల్‌కు రూ. 500 బోనస్ అన్నింటికీ మంగళం పాడినట్లేనా అని ప్రశ్నించారు. అన్న

వస్త్రాల కోసం పోతే ఉన్న వస్త్రాలు ఊడిపోయిన ట్లయింది తెలంగాణ పరిస్థితి అని అన్నారు.కేసీఆర్ ఇచ్చిన లెక్కల ప్రకారం చూసినా రైతుబంధుకు రూ.15 వేల కోట్లు, రైతుభీమాకు రూ.1500 కోట్లు కావాలి , కాంగ్రెస్ రైతుభరోసా లెక్కన ఎకరాకు రూ.15 వేలు, కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.

బడ్జెట్‌లో రుణమాఫీ ఊసేలేదు

కాంగ్రెస్ నేతలు అధికారం కోసం అన్ని వర్గాలను రెచ్చగొట్టి అరచేతిలో స్వర్గం చూపించారని, అధికారం దక్కాక ఎడారిలో ఎండమావిని చూయిస్తున్నారన్నారు. రైతుబంధు, రైతుభీమా, రుణమాఫీ, 24 గంటల కరంటు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టతనివ్వాలని సూటిగా ప్రశ్నించారు. అధికారం ఇస్తే డిసెంబరు 9న ఏకకాలంలో ఒక్క సంతకంతో రుణమాఫీ అన్నారు ఎక్కడికి పోయిందన్నారు. యాసంగి సీజన్ సగా నికి వచ్చినా కనీసం సగం మంది రైతులకు రైతు బంధు నిధులు ఖాతాల్లో జమ చేయలేదు ,ప్రతి సీజన్‌కు తంచనుగా వచ్చే రైతుబంధు డబ్బుల కోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నా రని, తొమ్మిదిన్నరేళ్లు ఎంతో కష్టపడి ప్రణాళి కాబద్దంగా పని చేసి వ్యవసాయాన్ని దేశానికి ఆదర్శ ంగా నిలిపామని, ఆకలికేకల తెలంగాణను దేశా నికి అన్నపూర్ణగా నిలిపామని, కాంగ్రెస్ పాలన ఆత్మస్తుతి పరనింద అన్నట్లు కొనసాగుతున్న దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు నెలలలోనే నీలి నీడలు కమ్ముకున్నాయని విమర్శిం చారు. కేసీఆర్ పాలనలో ఆత్మవిశ్వాసంతో నిలబడ్డ రైతాంగంలో అప్పుడే అసంతృప్తి మొదలయిం దన్నారు. కాంగ్రెస్ మోసాన్ని రాజకీయంగా ఎండగట్టి రైతాంగాన్ని చైతన్యవంతం చేస్తామన్నారు.

రచ్చకెక్కిన రైస్ మిల్లు లెక్కల వ్యవహారం

ఓ యజమనిపై మరో యజమానుల దాడి

చేర్యాల ఫిబ్రవరి 10 (జనం సాక్షి):

రైస్ మిల్లు పార్టనర్ల లెక్కల వ్యవహారం రచ్చకెక్కింది. ఓ భాగస్వామి మిల్లుకు సంబంధించి లెక్కలు అడిగితే మరో వర్గం వారు ఇంట్లోకి చొరబడి దాడి చేసిన సంఘటన చేర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నేతి నవత మరో ఎనిమిది మంది కలిసి పార్టనర్‌గా కలిసి దూల్మిట్ట గ్రామంలో రెండు సంవత్సరాలుగా శ్రీ పరమేశ్వర రైస్ ఇండస్ట్రీస్ అనే రైస్ మిల్లును నడుపుచున్నారు. నేతి నవత భర్త హైదరాబాదులో ఉండడంతో మిల్లుకు సంబంధించిన లావాదేవీలు నేతి నవత వారి మామ నేతి నారాయణను చూసుకోమని చెప్పగా మరో పార్ట్ నర్ బెజగం కొండయ్య ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఇలా ఎన్నిసార్లు అడిగినా ఆ విషయం దాట వేస్తున్నారు. మరో పార్ట్ నర్ దుబ్బుడు సుధాకర్ జనవరి 30న చేయి చేసుకున్నట్లు తెలిపారు. లెక్కలు అడిగిన విషయం మనసులో పెట్టుకొని ఈనెల 8న ఎలసాని సుధాకర్, ఎలసాని భాస్కర్, మరియాల ప్రవీణ్, మరియాల సత్తయ్య, ఎలసాని సుధాకర్ కుటుంబ సభ్యులు మరికొందరు నేతి నారాయణ ఇంట్లోకి చొరబడి చిన్న చిన్న మారునాయుధాలతో అక్రమంగా ప్రవేశించి నారాయణ ను కొట్టుకుంటూ రోడ్డు మీదకు లాక్కొని వచ్చి అర్ధ నగ్నంగా పట్టణంలో తిప్పుతూ దాడికి పాల్పడ్డారు. అడ్డుపడిన వారి భార్య నేతి చంద్రకళను కోడలు భవానిని నెట్టివేసి చంపుతామని బెదిరించి నట్లు పేర్కొన్నారు. ఈ విషయమై చేర్యాల పోలీస్ స్టేషన్ లో బాధితులు ఫిర్యాదు చేయగా నిందితులు పరారైనట్లు సమాచారం.. పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. త్వరలో మిగతా నిందితులను అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

మహబూబ్ నగర్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ,సహాయ సంచాలకులు పి.శ్రీనివాస్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు (డి.పి.అర్.ఓ)గా పి.శ్రీనివాస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్‌ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నల్గొండ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులుగా 5 సంవత్సరాల 9 నెలలు సేవలు అందించి ఎన్నికల బదిలీలలో బాగంగా మహబూబ్ నగర్ జిల్లాకు సమాచార, పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులుగా బదిలీ చేస్తూ స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ ఉత్తర్వులు జారీ చేశారు. పి.శ్రీనివాస్‌ను సహాయ సంచాలకులు, సమాచార పౌర సంబంధాల శాఖ మహబూబ్ నగర్ సిబ్బంది పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

బూటకపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ కు పార్లమెంటు ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 10 (జనం సాక్షి)

బూటకపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ కు పార్లమెంటు ఎన్నికల్లో గుణపాఠం తప్పదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు అన్నారు. శనివారం వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో గావ్ చలో అభియాన్ లో భాగంగా పదేళ్ల నరేంద్ర మోడీ పాలనలో సాధించిన జాతీయ రాష్ట్ర విజయాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ప్రవాసీ కార్యకర్తగా విచ్చేసిన జిల్లా అధికార ప్రతినిధి గావ్ చలో అభియాన్ జిల్లా కో కన్వీనర్ పెద్దిరాజు మాట్లాడుతూ 2004 నుంచి 2014 వరకు పదేళ్లలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హయాంలో రోజు బాంబు దాడులు, టెర్రరిస్టు దాడులు, అవినీతితో 14 లక్షల కోట్ల ప్రజా ధనం లూటీ చేశారని, నరేంద్ర మోడీ గారు అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఒక మత ఘర్షణ, బాంబు దాడులు, ఒక్క అవినీతి మరొక లేకుండా పాలన కొనసాగిస్తున్నాడని పేర్కొన్నారు. 550 ఏళ్లుగా నిర్మాణానికి నోచుకొని రామ మందిరం నిర్మాణం,కోవిడ్ మహమ్మారిని తట్టుకొని 120 కోట్ల మంది ప్రజలకు మూడు ఉచిత కరోనా వ్యాక్సిన్, నాలుగేళ్లుగా దేశంలోని 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత బియ్యం గోధుమలు పంపిణీ చేస్తూ దానిని మరో ఐదేళ్ళు పొడగింపు, ఇస్రో సైంటిస్టుల ఘనతతో అంతరిక్షంలో దక్షిణ ధృవం పైన కాలుపెట్టిన మొదటి దేశంగా, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం లేకపోయినా రాష్ట్రంలోని 40 లక్షల మంది రైతులకు కిసాన్ సమ్మన్ నిధి ద్వారా 6000/- ,19 లక్షల మందికి ఉజ్వల యోజన ద్వారా ఉచిత సిలిండర్ల పంపిణీ, తెలంగాణ రాష్ట్రంలో 4500 కి.మీకి జాతీయ రహదారుల నిర్మాణం, 4000 కిలోమీటర్ల గ్రామీణ రోడ్ల నిర్మాణం తెలంగాణలో సమ్మక్క సారలమ్మ గిరిజన విశ్వవిద్యాలయం, ముద్రలోన్ ద్వారా చిరు వ్యాపారులకు స్వయం సాధికారత, రాష్ట్రంలోని 14 రకాల చేతివృత్తుల కులాలకు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా ఎలాంటి హామీలేనిలోను ఇప్పించడానికి నరేంద్ర మోడీ గారు నిర్ణయం చేశారని, గత శాసనసభ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి అమలుకు హామీ గాని 420 బూటక హామీలతో అధికార పీఠం ఎక్కారని డిసెంబర్ 9న అధికారం వచ్చిన

వెంటనే రైతులకు కింటలు వడ్లకు 500/- బోనస్, రెండు లక్షల రుణమాఫీ, 15 వేలు రైతుబంధు ఇప్పటిదాకా అందలేదని, ఫిబ్రవరి 1న గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేస్తామని నిరుద్యోగులను మోసం చేశాడని, కాంగ్రెస్ పార్టీకి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు ఓటు వేసే అవకాశం లేదని తెలంగాణ రాష్ట్రంలో 12 సీట్లు బిజెపి పార్టీ గెలిచే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పి.బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి చిన్న నరసింహ, బూత్ కమిటీ బూత్ కమిటీ అధ్యక్షులు పోనీమోని డాకేష్, నారాయణ, వారాల రాఘవేందర్, వారాల సంపత్, సతీష్, హరినాథ్ రెడ్డి, తిరుమలేష్, శివ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు

జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్

కృష్ణ ఫిబ్రవరి 10 (జనం సాక్షి)

మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎ.ఎస్.ఐ సురేందర్ ఆధ్వర్యంలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు, వేధింపులకు గురైన, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన, ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన ఒక పేపర్లో కంప్లైంట్ రాసి, కంప్లైంట్ బాక్స్‌లో వేయాలని ఆ ఫిర్యాదులను సంబంధిత ఎస్.హెచ్.ఓ ద్వారా ఎస్పీ సేకరించి ఫిర్యాదుల వేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచి అట్టి ఫిర్యాదులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కావున విద్యార్థులు ఫిర్యాదుల బాక్సును సద్వినియోగం చేసుకోవాలని ఎ.ఎస్.ఐ.సురేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

నారాయణపేట జిల్లా ప్రతినిధి(జనం సాక్షి)

జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సీ సీ రోడ్ల పనులను జిల్లాలోని అన్ని గ్రామాలలో ప్రారంభించి వెంటనే పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సీసీ రోడ్ల ప్రగతి పనులపై ఆయన పంచాయతీ రాజ్ డి.ఈ. ఏఈలతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో నేటికీ ప్రారంభం కానీ సీసీ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలని, ఇప్పటికే ప్రారంభించిన సీసీ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల వారీగా మంజూరైన సీసీ రోడ్లు,కొనసాగుతున్న నిర్మాణ పనులు, ఇంకా ప్రారంభం కానీ రోడ్ల పనుల గురించి ఆయన ఆయా మండలాల ఏఈలను అడిగి తెలుసుకున్నారు.ఈ నెలాఖరు నాటికి రోడ్డు పనులు ఎక్కడా పెండింగ్‌లో లేకుండా ప్రారంభించాలని చెప్పారు.అవరమైన చోట సీసీ రోడ్లతో పాటు డ్రైనేజీలను నిర్మించాలని తెలిపారు. ప్రస్తుతం గ్రామాల వారీగా సీసీ రోడ్ల పనులు ఏ ఏ స్థాయిలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.కొన్ని గ్రామాల్లో నేటికీ పనులు ప్రారంభించక పోవడానికి కారణాలు ఏమిటని అధికారులను ఆయన ప్రశ్నించారు.తప్పుడు సమాచారంతో ప్రగతి పనుల జాబితా ఇస్తే సహించేది లేదన్నారు. వచ్చే వారం నిర్వహించే సమావేశానికి రోడ్డు పనుల ప్రగతిపై పూర్తి స్థాయి సమాచారంతో రావాలని తప్పుడు సమాచార ంతో వస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుంద న్నారు. రోడ్ల పనుల వివరాలను సరిగ్గా చెప్పని మాగనూర్ ఏఈపై అదనపు కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. కారణాలు చెప్పకుండా వారం రోజుల్లో రోడ్డు పనులను ప్రారంభించాలని లేనిపక్షంలో మెమో అందుకోడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో

డిఆర్‌డిఏ గోపాల్ నాయక్, పంచాయతీరాజ్ డిఈలు, అన్ని మండలాల ఏఈలు పాల్గొన్నారు.

భారత్ బందును జయప్రదం చేయండి

తెలంగాణ రైతు సంఘం

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

దామరగిద్ద మండల పరిధిలోని లోకూర్తి, నర్సాపూర్‌లో ఈనెల 16వ తేదీన జరుగు గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రాకముందు రైతాంగానికి అనేక హామీలు ఇచ్చిందన్నారు రైతులకు లాభసాటి వ్యవసాయం చేస్తామని స్వామినాథన్ సిఫారసుల ప్రకారం పంటలకు మద్దతు ధరలు ఇస్తామని రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చకపోగా రైతులు వాడుతున్న ఫర్టిలైజర్ క్రిమి సంహారక మందులను, విత్తనాలను ధరలు పెంచి రైతుకు భారంగా చేసిందన్నారు పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల వ్యవసాయ పెట్టుబడులు పెరిగి రైతులు మరింత అప్పుల ఊపులోకి నెట్టుకుపోయారని, మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చారని అన్నారు రైతుల నిరసనకు తలోగ్గి మూడు నల్ల చట్టాలను వెనక్కి వేసుకుంటున్నామని రాతపూర్వక హామీ ఇచ్చి ఇంతవరకు మూడు నల్ల చట్టలను వెనక్కి తీసుకోకపోగా నల్ల వ్యవసాయ చట్టాలు వెనక్కి తీసుకోవాలని చేసిన ఆందోళనలో రైతుల మీద పెట్టిన కేసులను ఎత్తివేస్తామని అదే రకంగా రైతు ఉద్యమ సంధర్భంగా చనిపోయిన రైతు కుటుంబాలను ఆదుకుంటామని రాత పూర్వక హామీనిచ్చి విస్మరిచిందన్నారు దేశంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలు మరింత పేదలుగా మారి ధనికులు మరింత ధనికులుగా మారారు అన్నారు.స్వామినాథన్ సిఫారసులను అమలు చేసి గిట్టుబాటు మద్దతు ధరలు ఇవ్వాలని కోరుతూ జరుగు గ్రామీణ భారత్ బ0దును జయప్రదం చేయాలని రైతులను కోరారు. కార్యక్రమంలో నాయకులు సంజీవ్, నర్సిహ్మా తదితరులు పాల్గొన్నారు.

మారుతున్న రాజకీయ సమీకరణాలు

• పట్నం దంపతుల రాకతో పెరగనున్న బలం • వికారాబాద్ జిల్లాలో ఏకపక్షం కానున్న రాజకీయం

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణ కాంగ్రెస్‌లోకి వలసల జోరు కొనసాగుతోంది. రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినా... మర్యాద పూర్వకమేనంటూ దాట వేశారు. మరోవైపు అధికార పార్టీలోకి 20మంది ఎమ్మెల్యేలు చేరుతా రంటూ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. అందుకు తగ్గట్లుగా పలువురు నేతలు చేరుతూనే ఉన్నారు. అయితే ముఖ్యమంత్రి సొంత జిల్లాకు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి దంపతులు కాంగ్రెస్‌లో చేరడం ఖాయమయ్యింది. ముఖ్యమంత్రిని కలిసి సంసిద్ధత వ్యక్తం చేశారు. వారం రోజుల్లో వారు కాంగ్రెస్‌లో చేరడం ఖాయమైంది... ÷రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరంటారు. వికారాబాద్ జిల్లా రాజకీయాలను ఒకపక్క రేవంత్‌రెడ్డి, మరోపక్క పట్నం మహేందర్‌రెడ్డి శాసించారు. 2018 ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఓటమే ధ్యేయంగా బీఆర్ఎస్ అధిష్ఠానం అప్పటి మంత్రి పట్నం మహేందర్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించింది. అప్పుడు ఆయన తన సోదరుడు పట్నం నరేందర్‌రెడ్డిని రంగంలోకి దింపి....తన అనుభవాన్ని, అధికారాన్ని ఉపయోగించి రేవంత్‌రెడ్డిని సొంత నియోజకవర్గంలో తొలిసారి ఓటమిపాలు చేశారు. ఆ తర్వాత ఆయన మల్కాజ్‌గిరి ఎంపీగా గెలవడం, పీసీసీ అధ్యక్షుడితో పాటు ఒంటిచేత్తో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడం జరిగింది. ఇప్పుడు అదే రేవంత్‌రెడ్డి సమక్షంలో పట్నం మహేందర్‌రెడ్డి దంపతులు కాంగ్రెస్‌లో చేరనున్నారు. మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితోపాటు ఆయన సతీమణి, వికారాబాద్ జిల్లాపరిషత్ ఛైర్మన్ సునీతారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి అంగీకారం తెలిపారు. మహేందర్‌రెడ్డితో పాటు తాను, అనుచరగణంతో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సునీతారెడ్డి ముందుగానే తెలపగా సీఎంను కలవడంతో వారు చేరిక ఖాయమని తేలిపోయింది. వారం రోజుల్లో కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉంది. డిల్లీ వెళ్లి మల్లికార్జునఖర్గే సమావేశంలో చేరాలా లేక కొండగల్ లో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించనున్న బహిరంగ సభలో చేరాలా అన్నదానిపై త్వరలోనే నిర్ణయం వెల్లడిస్తామన్నారు. శాసనసభ ఎన్నికలకు ముందే వీరు కాంగ్రెస్ పార్టీలో చేరాలని భావించినా... బీఆర్ఎస్ అధిష్ఠానం అప్రమత్తమైంది. మహేందర్‌రెడ్డికి అప్పటికప్పుడు మంత్రిపదవి ఇచ్చి కాస్త చల్లబరిచారు. శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీ ఘోర ఓటమితో ఇప్పుడు వారు కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు. మహేందర్‌రెడ్డి మద్దతుదారులు ఇప్పటికే చాలామంది కాంగ్రెస్‌లో చేరారు. తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, సీనియర్ నాయకులు రవి గౌడ్, కరణం పురుషోత్తంరావ్ తదితరులు పట్నం వెంట వెళ్లనున్నారు. వికారాబాద్ జెడ్పీ ఛైర్మన్‌గా ఉన్న సునీతారెడ్డి చేవెళ్ల(అఠఇల్గ!÷జీ) ఎంపీ టిక్కెట్ ఆశిస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నుంచి గ్రీన్‌సిగ్నల్ రావడంతోనే వారు సీఎం రేవంత్‌రెడ్డిని కలసి పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. తాండూరు ఎమ్మెల్యే టిక్కెట్ మహేందర్‌రెడ్డి ఆశించగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డికి బీఆర్ఎస్ కేటాయించింది. దీంతోపాటు మరో నేత మెతుకు ఆనంద్‌తో నెలకొన్న విభేదాల కారణంగానే మహేందర్‌రెడ్డి దంపతులు బీఆర్ఎస్‌ను వీడుతున్నట్లు తెలిసింది. వీరితోపాటు పలువురు ఎమ్మెల్సీలు కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. మహేందర్‌రెడ్డి సోదరుడు పట్నం నరేందర్‌రెడ్డి మాత్రం బీఆర్ఎస్‌లోనే ఉండనున్నారు. వారు కనీసం తనకు మాట మాత్రం కూడా చెప్పలేదన్నారు. శాసనసభ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లో చేరదామమని వారు ప్రపోజల్ పెట్టినా తానే వారించానన్నారు. ఇప్పుడు వారు ఇష్టపూర్వకంగానే కాంగ్రెస్‌లో చేరారని నరేందర్‌రెడ్డి తెలిపారు. రాజకీయాల్లో ఎవరి ఇష్టం వారిదన్న నరేందర్‌రెడ్డి తాను మాత్రం బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానన్నారు. ఈయన గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతిలో ఓటమి చవిచూశారు.

తీరుమారని బిఆర్ఎస్ నేతలు

కృష్ణాజలాలపై అబద్ధాలతో వంచన

గతమంతా బంగారు తెలంగాణతో మోసం

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి): అసెంబ్లీలో కూడా అబద్ధాలు చెప్పడం ద్వారా బిఆర్ఎస్ తన అహంభావాన్ని మరోమారు చాటుకుంది. కృష్ణా జలాల విషయంలో ఆ పార్టీ చేసిన వాదన పసలేనిది. గత పదేళ్ల పాలనలో అబద్ధాలు, అర్థఘసత్యాలతో ప్రజలను మోసం చేశారు. తెలంగాణను దివాళా తీయిం చారు. ఓ నలుగురి కోసం మొత్తం తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టారు. అబద్ధాలు ప్రచారం చేసి ప్రజలను నమ్మించారు. మేడిపండు చందంగా అభివృద్ధి డొల్ల అని తేలింది. అయినా బింకం చావలేదు. అహం వీడలేదు. అసెంబ్లీలో తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రెండు నెలల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్‌నామ్ చేయాలన్న వాదాన్ని పాటించారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డా ..బంగారు తెలంగాణ.. కల సాకారం కాలేదు. తెలంగాణ ఏర్పడితే అంతా మంచే జరుగుతుందనుకున్న వారు మోసపోయారు. బలిదానాలు ఇచ్చిన వారి కుటుంబాల అతీగతీ లేదు. ప్రజలకు ఊరట దక్కలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కలేదు. ఉపాధి కోసం ఎదురు చూసిన వారి కళ్లు కాయలు కాస్తున్నా పట్టించుకోలేదు. తెలంగాణ ఉద్యమ జెండా మోసిన వారంతా దిక్కులు పిక్కటిల్లేలా అరుస్తున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారు. ప్రగతి భవన్ సామాన్యులకు అందుబాటు లో లేకుండా చేశారు. నాటి సిఎం కెసిఆర్‌ను కలవాలనుకుంటే కుదరదని శిలాశాసనం రాసారు. గతంలో ఉమ్మడి ఎపిలో సిఎంలను కలవాలనుకుంటే ఇంతగా ఇబ్బంది ఉండేది కాదు. జెండాలు మోసిన జర్నలిస్టులు అధోగతి పాలయ్యారు. వారిని పురుగుల కన్నా హీనంగా చూసారు. ఏ పని చేసినా ఓట్లు రాబట్టుకునే ఆలోచనలో నాటి తెలంగాణ ప్రభుత్వం నడిచింది. దానినే బంగారు తెలంగాణ అంటూ ఊదర గొట్టారు. ప్రధానంగా ధరణిపై వచ్చిన ఆరోపణలను సరిదిద్దుకునే ప్రయత్నం చయకుండా ఎదురుదాడికి దిగారు. తప్పులు జరిగితే..ధరణి మొత్తం బాగాలేదని అంటున్నా రని ఎదురుదాడి చేసారు. అసెంబ్లీలో మంత్రులు దీనిపై వివరణ ఇచ్చి తప్పులు చెబితే ఒప్పుకోవడం కూడా చేతకావడం లేదు. సరిదిద్దుకుం టామని చెప్పలేకపోయారు. ఈ దశలో ఇప్పుడు రేవంత్ నాయకత్వంలో ఏర్పడ్డ ప్రజాపాలన గత వైఫల్యాలను ఎత్తి చూపుతోంది. గతంలో ప్రజలు ఎలా ఉన్నారో ఎప్పుడూ ఆరా తీయలేదు. అరాచకాలు ఎందుకు జరుగుతున్నాయో కనుక్కోలేదు. ఎపిలోనూ గత ఐదేళ్లుగా జగన్ పాలన కూడా అలాగే సాగింది. ఒక్క అవకాశం అంటూ గద్దె నెక్కిన జగన్ పాలన ఎలా ఉందో ప్రపంచమంతా చూస్తోంది. అవినీతి కేసుల్లో కూరుకుపోయిన ఓ నేత ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎవరు రోడ్డెక్కినా పోలీసులు కేసులు పెడుతున్నారు. లోకేశ్ పాదయాత్రను అడుగడుగునా.. అడ్డుకున్నారు. అమరావతి పై కేంద్రం ప్రకటనతో కిమ్మనడం లేదు. వైఎస్ వివేకా హత్య కేసుపైనా పెదవివిప్పడం లేదు. ఈ సమస్యలను నిలదీయాల్సిన బాధ్యతను ఇప్పుడు షర్మిల చేపట్టారు. ఇకపోతే ఉమ్మడి ఎపిలో ఉన్న నీటి పంచాయితీలే మరింత ఎక్కువగా మళ్లీ మళ్లీ ఉత్పన్నం అవుతున్నాయి. ప్రజల అమాయకత్వాన్ని, అవసరాలను క్యాష్ చేసుకోవడం నేటి రాజకీయంగా మారింది. ప్రజలకు మేలు చేయాలన్న చిత్తశుద్ధి లోపించంది. ఒకప్పుడు జగనన్న వదిలిన బాణాన్ని అంటూ ప్రచారం చేసుకున్న షర్మిల ఇప్పుడు అన్న అక్రమాలను నిలదీస్తు న్నారు. నిజానికి ఎపిలో రాజన్నరాజ్యం నడవాలి. కానీ అక్కడంతా అరాచక రాజ్యం నడుస్తోంది. రాజధాని అన్నది లేకుండా...మూడు రాజధానులు ఉండాలన్న విపరీత ఆలోచనలు చేస్తున్న పాలకులు ఉన్నారు. రాజధాని లేకుండా రాజ్యం చేస్తున్నారు. అలా ఎందుకు చేస్తున్నారో షర్మిల ప్రశ్నించడంతో నేతలు ఉక్కిరికిబిక్కిరి అవుతున్నారు. మొత్తంగా తెలంగాణ మాదిరి ఎపిలోనూ మంచి జరగాలని కోరుకుంటున్నారు.

పుణ్యక్షేత్రాల అభివృద్ధికి చర్యలు: భట్టి

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి): పవిత్ర పుణ్యక్షేత్రాలైన వేములవాడ, బాసర , భద్రాచలం, జమాలా పురం (చిన్న తిరుపతి), ధర్మపురిలను అనుసంధానం చేస్తూ టూరిజం సర్యూట్ గా ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ దేవస్థానాలను మరింత ఆకర్షణీయంగా, భక్తులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖకు చెందిన వేలాది ఎకరాల అన్యాక్రాంత భూములను గుర్తించి వాటిని పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గిరిజనుల అతిపెద్ద జాతరైన మేడారం జాతరను ఘనంగా నిర్వహించబోతున్నామని.. సమ్మక్క, సారలమ్మ తల్లులను దర్శించుకోవడానికి అన్ని సౌకర్యాలను కల్పించా మన్నారు. భక్తులు వీలుగా బంగారం మొక్కలు చెల్లించుకునేందుకు వీలుగా ఆన్ లైన్ పోర్టల్ కూడా ప్రారంభించామన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టింది.

కూలిన షోరూమ్ బిల్డింగ్ పైకప్పు

8 కొత్త హోండా బైకులు ధ్వంసం

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి): రంగారెడ్డి జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. బిల్డింగ్ పైకప్పు ఊడి హోండా షోరూంలో పడ్డాయి. సిబ్బంది భయాందోళనతో బయటకు పరుగుతీశారు. అక్కడే ఉన్న కొత్త బైకులు ధ్వంసం అయ్యాయి. వివరాల్లోకి వెళితే శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గణెళిష్ కాంప్లెక్స్ భవనం నిర్మించి దాదాపు 40 ఏళ్ల అయ్యింది. బిల్డింగ్ పాత పడటంతో సరైన మరమత్తులు లేక శిథిలావస్థకు చేరింది. బిల్డింగ్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న హోండా షోరూంలో ఒక్కసారిగా పైకప్పులు ఊడిపడ్డాయి. ఫోరూంలోని 8 వాహనాలు ధ్వంసం అయ్యాయి. సిబ్బంది వెంటనే బయటకు పరుగులు తీశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులకు ఇన్ ఫాం చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారిస్తున్నారు.

మొదలైన బండియాత్ర

కొండగట్టులో పూజలు

కరీంనగర్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి): రానున్న లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన శనివారం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఉదయాన్నే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో అర్చనలు పూర్తయ్యాక మెడిపల్లి నుంచి ప్రజాహిత యాత్ర ప్రారంభించనున్నారు. ఎంపీగా బాధ్యతలు స్వీకరించాక నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన పనులను ప్రజలకు వివరిస్తూ ఆయన యాత్ర సాగనుంది. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ.. గ్రామాలకు గత బీఆర్ఎస్ సర్కార్ నయా పైసా ఇవ్వలేదని, కేంద్రం ఇచ్చిన నిధుల ద్వారే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గ్రామాలను అందంగా తీర్చిదిద్దిన సర్పంచిలను బీఆర్ఎస్ రోడ్డున పడేసిందని విమర్శించారు.

నిరుద్యోగులకు భరోసా కల్పించిన బడ్జెట్

టీఎస్‌పీఎస్సీకి బ్జడెట్‌లో రూ.40 కోట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి): బడ్జెట్‌లో నిరుద్యోగులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలను నిర్వహించే టీఎస్‌పీఎస్సీకి బ్జడెట్‌లో రూ.40 కోట్లు కేటాయించినట్టు మంత్రి తెలిపారు. యువకులను రెచ్చగొట్టడం కాదు. అక్కున చేర్చుకుంటాం. వారికి ఆసరాగా ఉంటాం ఆదుకుంటాం. జాబ్ క్యాలెడర్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేస్తాం. త్వరలోనే మెగా డీఎస్సీ ఉంటుంది. త్వరలో 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ చేసి, నియామక పత్రాలు ఇస్తాం. గ్రూప్ -1లో 64 ఉద్యోగాలని చేర్చి భర్తీ చేయబోతున్నాం. గత పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ గ్రూప్ -1 ఉద్యోగాలను ఇవ్వలేదని అన్నారు. శాసనసభలో ఓటాన్ అకౌంట్ బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రూ.2,75,891కోట్లతో బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు. అందులో రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు కాగా.. మూలధన వ్యయం రూ.29,669 కోట్లుగా పేర్కొన్నారు.

భారీ బహిరంగ సభ లక్ష్యం

బిఆర్ఎస్ సత్తా చాటేలా జనసమీకరణ - నల్లగొండ సభ కోసం భారీ కసరత్తు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి): ఈ ఏడాదంతా ఇక ఎన్నికల కాలమే. అసెంబ్లీ ఎన్నికల్లో భంగపాటుతో బిఆర్ఎస్‌గా సభల ద్వారా సత్తా చాటాలని చూస్తోంది. కృష్ణా జలాలలపై తమ తప్పులను కప్పి పుచ్చుకునే ప్రయత్నంలో ఇప్పుడు నల్లగొండలో భారీ బహిరంగ సభకు సిద్ధం అవుతోంది. ఈ క్రమంలో ఈ నెల 13న నల్లగొండ సభ ద్వారా కెసిఆర్ మరో మారు సత్తా చాటాలని చూస్తున్నారు. దీనికోసం భారీగా జనసమీకరణ చేయబోతున్నారు. భారత రాష్ట్రసమితి ఆవిర్భావం తర్వాత.. ఇప్పటి వరకు భారీ బహిరంగ సభలు నిర్వహించారు. ఈ మేరకు ఎంపిలు, ఎమ్మెల్యేలతో కెసిఆర్ సమీక్షించి జనసమీకరణపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇప్పటి నుంచే జన సమీకరణపై దృష్టి పెట్టారు. కేవలం రెండురోజుల సమయం ఉండడంతో నగర నేతలపై ప్రధానంగా బాధ్యతలను అప్పగించారు. ఈ సభకు భారీ ఎత్తున జన సమీకరణ చేయాలని కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లలో ప్రతి నియోజకవర్గం నుంచి కనీసం 10వేల మందికి తగ్గకుండా హాజరయ్యేలా చూడాలని నేతలకు సూచించారు. ఎమ్మెల్యేలు జన సమీకరణలో కీలక భూమిక పోషించనున్నారు. ఒక్కో నియోజకవర్గానికి ఇతర జిల్లాలకు చెందిన.. సీనియర్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు కూడా బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల ఏడాది కావడంతో ఇక కెసిఆర్ ఏ కార్యక్రమాన్ని అయినా భారీగానే నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రానున్న పార్లమెంట్ ఎన్నికలు బిఆర్ఎస్‌కు సవాల్ కానున్నాయి. ఇప్పుడు మళ్లీ జూలు విదిల్చినప్పటికీ ఆయనపై నమ్మకం కుదరడం లేదు. నాలుక మడతేయడం కేసీఆర్‌కు అలవాటే కనుక జాతీయ స్థాయిలో కూడా ఆయన ప్రకటనను ఇతర నాయకులు సీరియస్‌గా తీసుకోవడం లేదు. రేవంత్‌రెడ్డి సిఎం అయ్యాక తీసుకుంటున్న చర్యల కారణంగా కాంగ్రెస్ పుంజుకుందన్న అభిప్రాయం వ్యాపించింది. మరోవైపు తెలంగాణలో ఎలాగైనా ఎక్కువ సీట్లు దక్కించుకోవాలన్న పట్టుదలతో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ఉన్నారు. ఉత్తరాదిన తిరుగులేని పరిస్థితి ఉన్నా.. దక్షిణాదిలో వారికి పట్టుచిక్కడం లేదు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో బీజేపీకి ఏ మాత్రం అవకాశం లేదు. ఇక మిగిలింది తెలంగాణనే కనుక ఈ రాష్ట్రంపై వారి దృష్టిపడింది. పరిస్థితులు ప్రతికూలంగా మారితే కేసీఆర్ వెంటనే యూ టర్న్ తీసుకునేందుకు కూడా వెనకాడకపోవచ్చు.

సిఎం మేడిగడ్డ ఆఫర్ తిరిస్కరించిన బిజెపి

వారితో కలసి వెళ్లేది లేదన్న ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి): మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలించడానికి మంత్రుల బృందంతో కలిసి వెళ్తున్నామని ప్రతిపక్షాలు కూడా తమతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు తెలంగాణ అసెంబ్లీలో సూచించారు. అయితే ఈ విషయంపై ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో మేడిగడ్డ వెళ్లేది లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలకు దూరంగా ఉంటామని స్పష్టం చేశారు. మాజీ సీఎం, ప్రస్తుత సీఎం మధ్య.. పంపకాల విషయంలో తేడాలు వచ్చాయని ఆరోపించారు. కేసీఆర్ నుంచి రావాల్సిన బ్యాలెన్స్ అమౌంట్ కోసమే సీఎం రేవంత్ మేడిగడ్డ నాటకం ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. శనివారం నాడు ఏబీఎన్‌తో ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి రాజకీయం మెదలు పెట్టాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర తెలంగాణకు అన్యాయం చేస్తోందన్నారు. కొడంగల్, నారాయణ పేట్ ప్రాజెక్టుకు రూ.3వేల కోట్లు ఎలా కేటాయిస్తారు? అని ప్రశ్నించారు. మంత్రులు సొంత జిల్లాలకే మంత్రులా? లేకా రాష్ట్రానికి మంత్రులా? అని ప్రశ్నించారు. అన్ని నిధులను ఖమ్మం, నల్లగొండ జిల్లాలకే కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు నిధులు ఇవ్వకుంటే.. ఉత్తర తెలంగాణ నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా మారే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హెచ్చరించారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

కొండమల్లేపల్లి ఫిబ్రవరి 10 జనంసాక్షి : ఫిబ్రవరి 28 సైన్స్ డే సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీలలో చిత్రలేఖనంలో పల్లవి ఉపన్యాసంలో బొడ్డుపల్లి స్పందన పాటల పోటీలో నవ్యశ్రీ పెయింటింగ్ లొకిత ఎంపికై ఫిబ్రవరి 12వ తేదిన నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయిన విద్యార్థులను మండల విద్యాధికారి మాతృనాయక్ మరియు ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్ ఉపాధ్యాయులు అభినందించారు ఈ కార్యక్రమంలో కర్నాటి వెంకటేశ్వర్లు నల్లా నరసింహ సముద్రాల సీనయ్య కొర్ర లోక్యా నాయక్ జనార్దన్ రెడ్డి కళమ్మ జగదీష్ చంద్రయ్య నీరజ సైదా నాయక్ దేవకుమార్ అశోక్ కుమార్ లక్ష్మి రమాదేవి తదితరులు పాల్గొన్నారు .

జాతర లో అధికారులు అందుబాటులో ఉండాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి10 (జనంసాక్షి): మేడారం జాతరలో అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. శనివారం మేడారం లోని ఐటిడిఏ క్యాంప్ ఆఫీస్ లో ఆర్డబ్ల్యుఎస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతర లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి వారికి ముఖ్యంగా మూత్రశాలలు,నీళ్ళ సౌకర్యం నిరంతరం ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిలకల గుట్ట ను సందర్శించారు. జాతర సమయంలో చిలకల గుట్ట పరిసర ప్రాంతాలలో రద్దీ, అమ్మవారిని తీసుకువచ్చే సమయం లో ఎలాంటి ఇబ్బందు లూ తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు,దేవాదాయ శాఖ అధికారి రాజేందర్,సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్, పూజారులు సంఘం అధ్యక్షుడు జగ్గారావు , స్థానిక ఎమ్మార్వో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అందమైన హారంలా మూసీ

అభివృద్ధికి వేయికోట్లు ప్రతిపాదనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి): ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2,75,891 కోట్లతో మంత్రి భట్టువిక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో మూసీ అభివృద్ధికి రూ.1000 కోట్లు ప్రతిపాదించారు. హైదరాబాద్ మెడలో అందమైన హారంలా మూసీ నదిని తీర్చిదిద్దుతామని చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంటు ప్రాజెక్టులో భాగంగా పాదచారుల జోన్లు, పీపుల్స్ ఎ÷-లాజాలు, ఓల్డ్ సిటీలోని హెరిటేజ్ జోన్లు, హాకర్స్ జోన్లు, చిల్డన్స్ థీమ్స్ పార్కులు, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లు అభివృద్ధి చేస్తామన్నారు. మూసీ నదిని, నదీ తీరాన్ని ఒక పర్యావరణహిత పద్ధతిలో సమగ్ర ప్రణాళికతో అద్భుతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. సాంస్కృతిక కట్టడాల పరిరక్షణ కూడా ఇందులో భాగంగా అమలు చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు చార్మినార్ హైటెక్‌సిటీ, సాలార్‌జంగ్ మ్యూజియం వంటి పర్యాటక స్థలాలతో పోటీపడుతుందనడంతో ఎలాంటి సందేహం లేదన్నారు.

బడ్జెట్‌ను ఆమోదించిన కేబినేట్

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి): తెలంగాణ అసెంబ్లీ కమిటీ హాల్‌లో రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై, మూడు నెలల కోసం రూపొందించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై చర్చించి దాన్ని ఆమోదించింది. మధ్యాహ్నం 12 గంటలకు ఉభయ సభల్లో ప్రవేశ దీనిని పెట్టారు. శాసన సభలో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసన మండలిలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఆరు గ్యారంటీలతోపాటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రధానంగా దృష్టి పెట్టి కేటాయింపులు జరిపారు. అయితే ఇది తాత్కాలిక బడ్జెట్ అని ఇందులో పూర్తి స్థాయి కేటాయింపులు ఉండబోవని భట్టి అన్నారు. పూర్తి స్థాయి బడ్జెట్ జూన్ లో ప్రవేశ పెట్టనున్నారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క.. బడ్జెట్లో అన్ని అంశాలు ఉంటాయన్నారు. ఎన్నికల టైంలో పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఆస్తులు.. అప్పులతో పాటు .. కేంద్రం నుంచి వచ్చే ఆదాయంపై కూడా సభలో స్పందిస్తానన్నారు.

రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్

ఉచిత విద్యుత్ పథకానికి రూ.2 వేల 418కోట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి): రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ను అందించడానికి కట్టుబడి ఉన్నామని డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖమంత్రి మల్లు భట్టీ విక్రమార్క చెప్పారు. శనివారం అసెంబ్లీలో భట్టీ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఈ మామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన విధంగా రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పారు. అధికారం చేపట్టిన 48 గంటల్లోనే రెండు గ్యారంటీలను అమలు చేశామని.. త్వరలోనే మరో రెండు గ్యారంటీలను కూడా అమలు చేస్తామని తెలిపారు. ఈ నెలలోనే గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ అందిస్తామని చెప్పారాయన. ఇందుకోసం విధివిధానాలను రూపొందిస్తున్నామని చెప్పారు. ఉచిత విద్యుత్ పథకానికి బ్జడెట్ రూ.2 వేల 418కోట్లు కేటాయించామన్నారు. గత ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వకున్నా.. ఇచ్చినట్లు ప్రచారం చేసిందని విమర్శించారు. విద్యుత్ డిస్కంలకు నిధులు చెల్లించక పోవడంతో.. అవి అప్పుల్లో కూరుకుపోయాయని చెప్పారు. రాష్ట్రంలో ట

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
11 ఫిబ్రవరి 2024

కాంగ్రెస్‌ది పూర్తిగా తిరోగమన బడ్జెట్

- హామీలను నెరవేర్చాలని చిత్తశుద్ధి లేదు
- నిరుద్యోగులను, యువకులకు ప్రభుత్వం మోసం
- సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శ

సూర్యాపేట, ఫిబ్రవరి 10 (జనంసాక్షి):
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా తిరోగమన బడ్జెట్ అని.. ఆరు గ్యారంటీలను అకెక్కించే బడ్జెట్ అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. సూర్యాపేటలో మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని నేటితో తేలిపోయిందన్నారు. ప్రభుత్వానికి ఐదు నుంచి 6 నెలల సమయం ఇవ్వాలని మా నేత కేసీఆర్ చెప్పారన్నారు. రైతులను చెప్పులతో కొట్టండి అనే మాట్లాడే అహంకారాన్ని ప్రశ్నించకుండా ఎలా ఉంటామని ప్రశ్నించారు. ఇలాంటి మోసపూరిత బడ్జెట్‌ను దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రవేశపెట్టలేదని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ గెలుపును భుజస్కందాలపై మోసిన నిరుద్యోగులను, యువకులను ప్రభుత్వం నిండా మోసం చేసిందని దుయ్యబట్టారు. రూ.2లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తామన్న ప్రభుత్వం రుణమాఫీ ప్రస్తావనే బడ్జెట్‌లో తీసుకురాలేదన్నారు. రైతుబంధు రూ.15వేలు చేస్తామని, అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇస్తామని ఇచ్చిన హామీలను వ్యవసాయ పద్దుల్లో ఎక్కడ కూడా ఆ ప్రస్తావనే లేదన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం వారిపై ప్రేమతో పెట్టలేదని.. వారి పర్సులు కొట్టేయడం కోసమేనన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ రోజు నిజమయ్యాయన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న ప్రభుత్వం ఎక్కడ బ్జడెట్‌లో కేటాయింపులు చేయలేదన్నారు. ఏ పథకమైన బ్జడెట్లో ప్రవేశపెడితేనే వస్తాయన్న ఆయన ఆటోవాలాలకు ఇస్తామన్న రూ.12వేల ప్రస్తావన ఎక్కడా తెలేదన్నారు. ఆటో కార్మికులను అవమానించేకరంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. అన్ని వర్గాలను మోసం చేసే విధంగాబడ్జెట్ ఉందన్నారు. దళితులు, గిరిజన అభివృద్ధిపై ఎక్కడా కూడా కేటాయింపులు లేవన్న ఆయన ఉన్న పథకాలను తీసేసి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా అందరికీ 200 యూనిట్ల విద్యుత్ బిల్లు మాఫీ అన్న ప్రభుత్వం, కొత్త దరఖాస్తులు తీసుకోవడం ఎందుకని ప్రశ్నించారు. విద్యుత్ రంగ సంస్థల ద్వారా పథకాన్ని నేరుగా అమలు చేసే అవకాశం ఉందన్నారు. గృహజ్యోతి పథకానికి కేటాయించిన బ్జడెట్ రాష్ట్రంలో పావుల శాతం మందికి కూడా సరిపోవు అన్నారు. ఇంత దగాపూరిత మోసపూరిత బడ్జెట్ ఎప్పుడూ చూడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసలు రంగు తెలంగాణ ప్రజలకు నేడు తెలిసిందన్నారు. తెలివి లేక అయినా లేదా.. మోసం చేయాలని ధోరణితోనే బడ్జెట్ ఉందన్నారు. ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలన్న జగదీశ్ రెడ్డి, గ్రామాల్లోకి వచ్చే ప్రభుత్వ ప్రజాప్రతినిధులను ఆరు గ్యారంటీ అమలుపై ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. ఛూష్ట్ర ప్రయోజనాల కోసం కృష్ణాజాలపై హక్కును కాపాడుకోవాలన్న సోయి లేని కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ కాదు కదా యే గడ్డకు పోయినా గట్టెక్కలేరని జగదీశ్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేఆర్ఎంబీలో సంతకాలు పెట్టి అడ్డంగా దొరికిపోయారన్నారు. సంతకాలు పెట్టింది మాకు తెలవదనడం సిగ్గుచేటన్నారు. కృష్ణా జలాల విషయంలో ఎందుకు ఈ రోజు వరకు కేంద్రాన్ని అడగడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ దొంగతనాలను బయటపెట్టాలని నల్గొండ సభకు శ్రీకారం చుట్టామన్న జగదీశ్ రెడ్డి.. నల్లగొండ సభ పెడితే ఎందుకు భయపడుతున్నారో.. భుజాలు తడుముకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. కాలేశ్వరానికి పోతే కృష్ణా జలాల హక్కులు ఎలా వస్తాయో అర్థం కావడం లేదన్నారు. పంచాయితీ కృష్ణా జిల్లాలో అయితే గోదావరికి పోవడం ప్రజలు డైవర్ట్ చేయడం కోసమే అన్నారు. కాంగ్రెస్ దొంగ వేషాలను బయటపెట్టాలని నల్గొండ సభకు శ్రీకారం చుట్టామన్నారు. కృష్ణ నీటి విషయంలో కాంగ్రెస్ నేతలు దొరికిన దొంగలుగా అభివర్ణించారు. కృష్ణ అప్పులను కాపాడుకుంటే రైతులు వెంటపడి తరుముతారన్నారు. ఓటుకు నోటు కేసు విషయంలో ముఖ్యమంత్రి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. గతంలో విచారణ కొనసాగకుండా ఆపే ప్రయత్నం చేశారని, అధికారంలోకి రాగానే విచారణకు తొందరపెట్టి తప్పించుకుని బయటపడే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిందితుడు అధికారంలో ఉంటే విచారణ సజావుగా సాగదన్నారు. అందుకే పక్క రాష్ట్రానికి బదిలీ చేయాలని సుప్రీంను ఆశ్రయించామన్నారు.

నియోజకవర్గానికి రూ. 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు

బడ్జెట్ లో రూ. 7,740 కోట్లు కేటాయింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి):
ప్రతీ నియోజకవర్గానికి రూ. 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్‌లో ప్రకటించారు. గత సర్కార్ పేదలకు డబుల్ బెడ్ రూంలని మోసం చేసిందని.. కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టామని తెలిపారు. ఇళ్లు లేనివారికి ఇండ్లు, స్థలం ఉంటే.. నిర్మాణానికి రూ. 5 లక్షల సాయం చేస్తామని.. ఆ నిధులను కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి ఇవ్వబోతున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3వేల500 ఇండ్ల చొప్పున ఇస్తామని.. ఈ బడ్జెట్ లో రూ. 7,740 కోట్లు కేటాయిస్తామని తెలిపారు. పరిశ్రమల శాఖకు రూ. 2543 కోట్లు కేటాయించామ న్నారాయన. పంచాయతీరాజ్ శాఖకు రూ. 40, 080 కోట్లు కేటాయించామని వివరించారు. ఉపాధి కల్పన జోన్ గా మూసీ పరివాహక ప్రాంతం ఉందని చెప్పారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల కోసం రూ. 500 కోట్లు.. యూనివర్సిటీల్లో సదుపాయాల కోసం రూ. 500 కోట్లు కేటాయిస్తామన్నారు.

ఎన్నికల శిక్షణను సమర్థవంతంగా నిర్వహించాలి

నియోజకవర్గాల్లో పటిష్ఠ శిక్షణ అందించాలి

జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సిబ్బందికి సమర్థవంతంగా శిక్షణను అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. డిఎల్ఎంటి, ఏఎల్ఎంటీల శిక్షణ శిభిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సమర్థవంతంగా శిక్షణ అందించాలని అన్నారు.మాక్ పోల్ శిక్షణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.జిల్లాలోని నియోజక వర్గాల్లో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు పూర్తి స్థాయిలో శిక్షణను అందించాలని అన్నారు.ఎన్నికల్లో లోటుపాట్లు లేకుండా నిర్వహణ సిబ్బంది శిక్షణ పైనే ఆధారపడి ఉందన్నారు.గత అసెంబ్లీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర అవార్డు పొందడం జరిగిందని,ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.అసెంబ్లీ ఎన్నికలు జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించటానికి సహకరించిన వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమం లో ఎస్ఎల్ఎంటి రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,డిఎల్ఎంటి, ఏఎల్ఎంటీ,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సంబురాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతాయి

- జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కొండపల్లి శ్రీరామ్
- ఆకట్టుకున్న స్మార్ట్ కిడ్జ్ విద్యార్థుల నృత్యాలు

ఖమ్మం, ఫిబ్రవరి 10, (జనంసాక్షి):
క్రీడా సంబురాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపి నిత్యం చురుకుగా ఉంచుతాయని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కొండపల్లి శ్రీరామ్ తెలిపారు. స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో శనివారం స్మార్ట్ కిడ్జ్ పాఠశాల క్రీడా సంబురాల బహుమతి ప్రధానోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కొండపల్లి శ్రీరామ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో చురుకుగా ఉండడానికి క్రీడలు దోహదపడుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకే పరిమితం చేయకుండా క్రీడా, సాంస్కృతిక అంశాల్లోనూ ప్రోత్సహించాలని తెలియజేశారు.స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ మీట్ పెట్టి క్రీడల్లో ప్రోత్సహించడం అభినందనీయమని శ్రీరామ్ పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ విద్యార్థులను చదువుకే పరిమితం చేయకుండా వారిలోని జిజ్ఞాసను పెంచేందుకు క్రీడా, సాంస్కృతిక, వైజ్ఞానిక, అంశాల్లో తర్ఫీదిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య , ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సభా అనంతరం క్రీడా పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథి కొండపల్లి శ్రీరామ్ బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి.

అభివృద్ధి పనులలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

నేరేడుచర్ల (జనంసాక్షి):
హుజూర్నగర్ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో జరిగిన అవినీతిపై సిటింగ్ జడ్జితో ఎంక్వయిరీ కమిటీ వేసి విచారణ జరిపించాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య డిమాండ్ చేశారు. నేరేడుచర్ల ప్రధాన కూడలిలో శనివారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్(ప్రజా పంథా) ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడుతూ స్థానిక పరిశ్రమలలో 70 శాతం స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని, నిరుపేదలకు సర్వేనెంబర్ 243, 244 ప్రభుత్వ భూమిలో 126 గజాల స్థలము కేటాయించి, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలు జరిగాయని, ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యత లోపించి అవినీతి జరిగిందని,అవినీతి సొమ్మును వెలికితిసి పేదలకు పంచాలని కోరారు. గత ఎనిమిది సంవత్సరాల నుంచి సర్వేనెంబర్ 243,244 ప్రభుత్వ భూమిలో పేదల గుడిసెలు చేసుకొని నివసిస్తుంటే గత ప్రభుత్వం ఆ గుడిసెలను కూలగొట్టి వారిపై కేసులను పెట్టి ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి పేదవాడికి 126 గజాల ఇంటి స్థలం కేటాయించి ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి కేటాయించాలని కోరారు.ప్రభుత్వం స్పందించి ఈ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సెక్రటరీ సభ్యుడు గోపినపల్లి వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పిడియస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్,పార్టీ డివిజన్ కన్వీనర్ పల్లన్న, ఐఎఫ్టియు జిల్లా నాయకుడు సయ్యద్,పివైఎల్ జిల్లా నాయకుడు కరుణాకర్, పిఓడబ్ల్యు సత్యక్క,పావని, మరియమ్మ, గోపి, మాలాంబి, లక్ష్మి,ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

13న పదవ తరగతి టాలెంట్ టెస్టు

విజేతకు రూ. 10 వేల నగదు బహుమతి

రఘునాథ పాలెం ఫిబ్రవరి 10 (జనంసాక్షి):
పదవ తరగతి విద్యార్థులకు ఈనెల 13న విద్యాశాఖ సౌజన్యంతో జిల్లా కామన్ పరీక్షల విభాగం ఆధ్వర్యంలో పరిశ సీతారత్నం ట్రస్టు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ట్రస్టు అధ్యక్షులు పరిశ పుల్లయ్య తెలిపారు. ఖమ్మంజిల్లా పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రతి పాఠశాల నుండి ముగ్గురు చొప్పున పరీక్షకు హాజరు కావచ్చునని ఆయన తెలిపారు. టాలెంట్ టెస్ట్ నేపథ్యంలో శనివారం పుల్లయ్య పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు, ఆంగ్ల భాషలలో కలిపి పరీక్ష ఉంటుందని ఖమ్మం విద్యాశాఖాధికారి అనుమతితో టాలెంట్ టెస్ట్ నిర్వహణ జరుగుతుందన్నారు. 100 మార్కులకు గాను పరీక్ష మల్టిపుల్ ఛాయిస్ (బహుళైచ్ఛిక) పద్ధతిలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని సమయం రెండు గంటలు కేటాయించడం జరిగిందన్నారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఈనెల 18న ఖమ్మం రిక్కాబజార్ పాఠశాలలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ఇందులో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10 వేలు, ద్వితీయ, తృతీయ స్థానాలకు రూ. 6వేలు, రూ.4 వేల చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి టెస్టు హాజరైన ప్రతి విద్యార్థికి మెమెంటో, ప్రశంసా పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు కార్యదర్శి నారాయణ, ప్రధానోపాధ్యాయులు ఎస్. అబిత, వి. శివకుమారి, పరిశ రాంమోహన్రావు, టి. సుబ్బారావు ల ఆధ్వర్యంలో పరీక్షల నిర్వహణ జరుగుతుందన్నారు..

విశ్వకర్మ పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

17న గ్రామ సభలు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లాలో విశ్వకర్మ పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో విశ్వకర్మ పథకంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఈ పథకాన్ని ఎక్కువగా తీసుకెళ్లాలని అన్నారు.ఆదిశగా ఈ నెల 17న గ్రామ సభలు ఏర్పాటు చేసి పథకం అవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించాలని కమిటీ సభ్యులు, అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ పథకంను 17 సెప్టెంబర్ 2023న ప్రారంభించిందని చెప్పారు. ముఖ్యంగా ఏ కులస్తులైన చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారో వారు అర్హులని,ఇంట్లో ఉద్యోగం ఉన్నవారు అర్హులు కారని, అలాగే ఒకే ఇంట్లో ఇద్దరికి పథకం వర్తించదని తెలిపారు. లబ్ధిదారులకు శిక్షణ తదుపరి చేస్తున్న వృత్తికి సంబంధించి నైపుణ్యతను పెంచే శిక్షణతో పాటు ఉచితంగా పనిముట్లు అందించడం జరుగుతుందని తెలిపారు.తదుపరి లబ్ధిదారులకు బ్యాంకుల నుండి రికవరీ పద్ధతి లో రుణాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో బ్యాంక్ అధికారులు రుణాలు అందించేందుకు ముందుకు రావాలని అన్నారు. విశ్వకర్మ పథకంలో కేంద్ర ప్రభుత్వం 18 రకాల అంశాలకు సంబంధించిన పనులు అనగా వడ్రంగులు, పడవల తయారీదారులు, ఆయుధకవచ తయారీదారులు, కమ్మరులు,సుత్తి పరికరాల తయారీదారులు, తాళాల తయారీ దారులు, బంగారం పనిచేసే వారు, కుమ్మరులు, శిల్పులు, చర్మకారులు,పాదరక్షల తయారీ దారులు, తాపి పనిదారులు,గంప, చాపలు, చీపురులు తయారు చేసేవారు, కొబ్బరి నారతో తయారయ్యే వస్తువులను చేసే వారు, క్షురకులు,పూల మాలలు అల్లే వారు, రజకులు, దర్జీలు, చేపల వలలు తయారు చేసే వారు అర్హులని అన్నారు.గ్రామీణ, పట్టణ పేద చేతి వృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 3916 దరఖాస్తులు అందాయని,దరఖాస్తు చేయదలచిన వారు సిఎస్సి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ పథకం అవగాహన కొరకు నియమించిన అధికారులు, కమిటీ సభ్యులు గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సిఈఓ సురేష్, పరిశ్రమలు శాఖ జిఎం తిరుపతయ్య, డిపిఓ యాదయ్య, ఎల్డిఎం బాపూజీ, కమిటీ సభ్యులు బోబ్బా భాగ్యరెడ్డి, సలిగేంటి వీరెందర్, అక్కిరాజు యస్వంత్, ఏఎం శ్రీచరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ఆరోగ్య అవగాహన కార్యక్రమం

డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కోటాచలం

హుజూర్ నగర్ ఫిబ్రవరి 10 (జనంసాక్షి):
సీజనల్ వ్యాధుల పట్ల జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం తెలిపారు. హుజూర్ నగర్ ప్రాంతీయ వైద్యశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో ఇటీవల జ్వరాలతో బాధపడుతున్న వారి రక్త నమోనాలను టీ హబ్ సూర్యాపేట ల్యాబ్ నందు పరీక్షించగా 17 మంది దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధితో బాధపడుతున్నట్టు గుర్తించి వారికి చికిత్స అందించడం జరిగిందని వారంతా కోలుకున్నట్లు తెలిపారు. సర్వారం గ్రామంలో పారిశుద్ధ్యం లోపించిందని సత్వరం చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. నీరు నిల్వ ప్రాంతాల్లో దోమలు ఆవాసాన్ని ఏర్పరచుకొని ఒక్కొక్క దోమ 3000 గుడ్లను పెడుతుందని తద్వారా డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు సంభవిస్తాయని కావున ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించేందుకు గ్రామ గ్రామాన పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు, స్పెషల్ శానిటేషన్ డ్రైవ్, డ్రై డే, దోమల నిర్మూలన కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి అంజయ్య గౌడ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ పాల్గొన్నారు.

రైతుల నల్ల చట్టాలను రద్దు చేయాలి

- ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో భారీ ర్యాలీ
- ఈ నెల 16న గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలి

టేకులపల్లి,ఫిబ్రవరి 10 (జనంసాక్షి):
రైతుల నల్ల చట్టాలను రద్దు చేయాలని, బిజెపి కార్పొరేటు మతతత్వ విధానాలను ఎండగట్టాలని, నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలని, రైతులకు కనీస గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ఈ నెల 16న దేశ వ్యాప్తంగా జరిగే గ్రామీణ బందు, పారి శ్రామిక సమ్మెకు మద్దతుగా టేకులపల్లి మండలంలోని బోడు లో ట్రాక్టర్లతో శనివారం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వ హించారు. అనంతరం ఈ ర్యాలీకి ఏఐకేఎం ఎస్ జిల్లా నాయకులు ఎట్టి నరసింహారావు అధ్యక్షత వహించగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారం లోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, గత పది సంవత్స రాలుగా కార్మికులకు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా కార్మిక వర్గం దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందని దీనితో కార్మిక హక్కులు మొత్తం కాల రాయబడుతున్నాయని వారన్నారు. బిజెపి ప్రభుత్వం అయోధ్య పేరుతో మొత్తం ప్రజల్ని కులం, మతాల వైపు మళ్లిస్తూ వారు చేయాల్సిన చట్టాలను చేసుకుంటూ ఆహా అని అంబానీలకు ఈ దేశాన్ని తాకట్టు పెడుతున్నారని వారు విమర్శించారు. దేశానికి భావి భారత పౌరులు ఎదగాల్సిన విద్యార్థులని కులం పేరుతో జ్యోతిష్య శాస్త్రం పేరుతో నూతన విద్యా విధానం చట్టం చేసి వారి మెదడులలో కులం అనే విషభావాన్ని నింపుతున్నా రని వారు అన్నారు.అలాగే కార్మికులు మేధావులు రైతులు ప్రశ్నించే తత్వం లేకుండా చట్ట సవరణలు చేసి ఎన్ఐఏ దాడులతో అందరినీ అణచివేస్తున్నార న్నారు. ఇప్పటికే దేశం 192 లక్షల కోట్ల అప్పుల్లోకి కూరుకు పోయిందని,240 ప్రభుత్వ సంస్థలన్నీ ప్రవేట్ పరం చేశారని,ఇక్కడే నరేంద్ర మోడీ ప్రభుత్వ అభివృద్ధి అర్థమవుతుందని దుయ్యబట్టారు. నరేంద్ర మోడీ మతత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వెండకడుతూ ఈనెల 16న సమ్మెను కార్మికులు కర్షకులు మేధావులు విద్యార్థులు యువకులు, మహిళలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు,అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు రామచంద్ర,మేకల వినోద్,ముడిగ నరసింహారావు,రమేష్, సురేందర్, స్వామి, లక్ష్మయ్య,రామనాథం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ రాజకీయ నేతలకు మెటా షాక్

సాధారణ ఎన్నికల వేళ రాజకీయ నేతలకు సోషల్ మీడియా దిగ్గజం మెటా షాకిచ్చింది. తమ ఇన్‌స్టాగ్రామ్, థ్రెడ్స్ ప్లాట్‌ఫామ్స్‌లో ఇకపై పొలిటికల్ కంటెంట్‌ను రికమెండ్ చేయబోమని ప్రకటించింది. అంతేగాక ఫేస్‌బుక్‌లో కూడా త్వరలో అవాంఛిత పొలిటికల్ కంటెంట్‌కి కళ్లెం వేస్తామని చెబుతోంది. కాగా, ఫేస్‌బుక్, ఇన్‌స్టా, థ్రెడ్స్ ప్లాట్‌ఫామ్‌లలో తప్పుడు సమాచారం, డీప్‌ఫేక్‌ల వ్యాప్తిని అరికట్టడానికి ఫేస్‌బుక్ మాతృ సంస్థ అయిన మెటా ఇప్పటికే కృషి చేస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాధనాలతో రూపొందించిన చిత్రాలను గుర్తించడానికి ఇటీవల ప్రయత్నాలను విస్తరించింది. ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, థ్రెడ్స్ ప్లాట్‌ఫామ్‌లలో పొలిటికల్ కంటెంట్‌ను రికమెండ్ చేయబోమని ప్రకటించింది. అయితే రాజకీయ కంటెంట్‌ను ఇష్టపడేవారికి మాత్రం ఏ ఇబ్బంది ఉండదని మెటా తెలిపింది. అలాంటి కంటెంట్‌ను పోస్ట్ చేసే ఖాతాలను అనుసరించే వారికి తాము ఏ మాత్రం అడ్డు రాబోమని స్పష్టం చేసింది. ఇన్‌స్టాగ్రామ్, థ్రెడ్స్ ప్రతి ఒక్కరికీ గొప్ప అనుభూతి కావాలని తాము కోరుకుంటున్నాని, అందుకే ఫాలోకాని అకౌంట్ల నుంచి రాజకీయ కంటెంట్‌ను ముందస్తుగా సిఫార్సు చేయబోమని చెప్పింది. ఈ విషయాన్ని ఇన్‌స్టా హెడ్ ఆడమ్ మోస్సేరి కూడా థ్రెడ్స్ పోస్ట్ చేశారు.

ప్రస్తుతం రాజకీయ నాయకులకు సోషల్ మీడియా బలమైన వేదికగా ఉంది. తమ భావాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ప్రధాన మీడియా కంటే సోషల్ మీడియానే అనువుగా మారింది. ఈ విషయంలో ఫేస్‌బుక్, ఇన్‌స్టా ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. కానీ, మెటా తాజా నిర్ణయంతో ఆయా ప్లాట్‌ఫామ్‌లలో పొలిటికల్ కంటెంట్ అందిరికీ చేరదు. పొలిటికల్ అకౌంట్లు, పేజీలను ఫాలో అవుతున్నవారికి మాత్రమే ఆ కంటెంట్ చేరుతుంది. ఎన్నికల వేళ మెటా తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయ నాయకులకు షాకే అని చెప్పవచ్చు.

టుట్టి ఫ్రూటీ, పాన్ పసంద్ అమ్మే కంపెనీని

కొనుగోలు చేయనున్న ఇషా అంబానీ

ఆసియాలో అత్యంత సంపన్న వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ కుమార్తె ఇషా అంబానీ ఇప్పుడు టుట్టీ ఫ్రూటీ, పాన్ పసంద్‌లను విక్రయిస్తున్నట్లు చూడవచ్చు.

అవును, ఇది జోక్ కాదు. రిలయన్స్ రిటైల్ FMCG కంపెనీ రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ పాన్ పసంద్, టుట్టి ఫ్రూటీలను విక్రయించే కంపెనీని కొనుగోలు చేయబోతోంది. ఇషా అంబానీ రిలయన్స్ రిటైల్ మేనేజింగ్ డైరెక్టర్. ఆమె ఈ రిటైల్ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఈ రెండు ఉత్పత్తులు వారి కాలంలో బాగా ప్రాచుర్యం పొందాయి. ముఖ్యంగా టోఫీ వంటి పాన్ రుచి ఇప్పటికీ ప్రజల పెదవులపై ఉంది. రిలయన్స్ రిటైల్, FMCG కంపెనీ రిలయన్స్ కన్స్యూమర్, రావల్‌గావ్ షుగర్ ఫామ్‌కు చెందిన కాఫీ బ్రేక్, పాన్ పసంద్ వంటి మిఠాయి బ్రాండ్‌లను 27 కోట్ల రూపాయలకు కొనుగోలు చేయనుంది. రావల్‌గావ్ షుగర్ ఫామ్స్‌లో మ్యాంగో మూడ్, కాఫీ బ్రేక్, టుట్టి ఫ్రూటీ, పాన్ పసంద్, చోకో క్రీమ్, సుప్రీమ్ వంటి బ్రాండ్‌లు ఉన్నాయి. ఈ ఒప్పందం ప్రకారం ఈ ఉత్పత్తుల ట్రేడ్‌మార్క్‌లు, ఉత్పత్తి వంటకాలు అన్ని మేధో సంపత్తి హక్కులను రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ కి విక్రయించింది. RCPL అనేది రిలయన్స్ గ్రూప్ రిటైల్ యూనిట్ అయిన రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ.

27 కోట్ల విలువైన డీల్‌లో ఈ బ్రాండ్‌ల ట్రేడ్‌మార్క్‌లు, మేధో సంపత్తి హక్కులను ఆర్‌సిపిఎల్‌కు విక్రయించడానికి, బదిలీ చేయడానికి దాని డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపిందని రావల్‌గావ్ షుగర్ ఫామ్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు ఒక ఫైలింగ్‌లో తెలిపింది. అయితే, రావల్‌గావ్ షుగర్ ప్రతిపాదిత ఒప్పందం పూర్తయిన తర్వాత కూడా ఆస్తి, భూమి, ప్లాంట్, భవనాలు, భాగాలు, యంత్రాలు వంటి అన్ని ఇతర ఆస్తులు తమ వద్దే ఉంటాయని తెలిపింది. ఇటీవలి సంవత్సరాలలో తమ మిఠాయి వ్యాపారాన్ని నిర్వహించడం కష్టంగా మారిందని కంపెనీ తెలిపింది. వ్యవస్థీకృత, అసంఘటిత ఆటగాళ్ల నుండి పెరిగిన పోటీ కారణంగా ఇది మార్కెట్ వాటాను కోల్పోయింది.

నెక్ గుడ్ల ధరలు	ఫామ్‌గేట్	డజన్
హైదరాబాద్	₹ 530	₹ 64
వరంగల్	₹ 532	₹ 64

బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్
₹62,950 (24 క్యారెట్లు)
₹57,700 (22 క్యారెట్లు)
చెన్నై
₹58,300 (22 క్యారెట్లు)
₹47,210 (18 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹76,500

రికార్డు స్థాయికి భారతదేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు..!

భారతదేశ విదేశీ మారకద్రవ్య నిలువలు ఈ వారం రికార్డు స్థాయిలో 622.469 బిలియన్లకు పెరిగాయి. ఫిబ్రవరి 2తో ముగిసిన వారంతో పోలిస్తే ఇది 5.736 బిలియన్ డాలర్లు పెరిగింది. రిజర్వ్ బ్యాంక్ వీక్లీ డేటా ప్రకారం.. భారతదేశ విదేశీ మారక నిల్వలలో అతిపెద్ద వాటా విదేశీ కరెన్సీ ఆస్తులు కాగా.. ఇది 5.186 బిలియన్ డాలర్లు పెరిగి 551.331 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అలాగే పసిడి నిల్వలు సైతం 680 మిలియన్ డాలర్లు పెరిగి 48బిలియన్ డాలర్లకు చేరాయి. 2021 అక్టోబర్లో భారత విదేశీ మారక నిల్వలు గరిష్ఠ స్థాయి 645 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అయితే దిగుమతుల వ్యయం పెరగడంతో 2022లో విదేశీ మారక నిల్వలు గణనీయంగా తగ్గాయి. ఇప్పుడు మరోసారి గరిష్ఠ స్థాయికి చేరుకున్నది. కరెన్సీ మార్కెట్‌లో ఆర్‌బీఐ జోక్యం తర్వాత, విదేశీ కరెన్సీ ఆస్తుల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. దేశంలో తగినన్ని ఫారెక్స్ రిజర్వులు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నది. ఏ దేశంలోనైనా విదేశీ మారక నిల్వలు ఎంత భారీగా ఉంటే.. ఆ దేశం ఆర్థికంగా అంత బలంగా ఉండనున్నది. దేశ ఆర్థిక స్థిరత్వంలో ఫారెక్స్ రిజర్వ్ కీలక పాత్ర. విదేశీ మారక నిల్వలు తగ్గుతున్నాయంటే.. ఆర్థిక వ్యవస్థపై పడుతున్న ఒత్తిడిగా దాన్ని గుర్తించాలని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు.

క్రోమ్ కలర్ యమహా ఎఫ్‌జడ్-ఎక్స్ బైక్

ప్రముఖ టూ వీలర్స్ తయారీ సంస్థ 'ఇండియా యమహా మోటార్ (ఐవైఎం) ప్రైవేట్ లిమిటెడ్.. దేశీయ మార్కెట్లోకి తన క్రూయిజ్ మోటారు సైకిల్ క్రోమ్ కలర్ ఎడిషన్ ను ఆవిష్కరించింది. దీని ధర రూ.1.40 లక్షలు (ఎక్స్ షోరూమ్)గా నిర్ణయించింది. ఇటీవల జరిగిన భారత్ మొబిలిటీ షో-2024లో దీన్ని ఆవిష్కరించారు. ట్రాక్షన్ కంట్రోల్ తరహా సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. న్యూ కలర్ ఆప్షన్ మినహా బైక్ డిజైన్, ఫీచర్లు, డైమన్షన్లలో ఎటువంటి తేడాలు లేవు. క్రోమ్ మోడల్ యమహా ఎఫ్‌జడ్-ఎక్స్ బైక్.. మ్యాట్టె టైటాన్, డార్క్ మ్యాట్టె బ్లూ, మెటాలిక్ బ్లాక్, మ్యాట్టె కాపర్ కలర్ ఆప్షన్లలోనూ లభిస్తుంది. ఎఫ్ జడ్-ఎక్స్ క్రోమ్ కలర్ బైక్‌ను తొలుత ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న 100 మంది కస్టమర్లకు డెలివరీ టైంలో 'కాషియో జీ-షాక్ వాచ్' ఉచితంగా అందజేస్తారు. యమహా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో రూ.2000 చెల్లించి బుక్ చేసుకోవచ్చు. స్టాక్ లభ్యత ఆధారంగా మోటారు సైకిళ్లు 45 రోజుల్లోపు డెలివరీ చేస్తామని యమహా తెలిపింది.యమహా ఎఫ్‌జడ్-ఎక్స్ మోటారు సైకిల్ 149సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 7250 ఆర్పీఎం వద్ద 12.5 పీఎస్ విద్యుత్, 5500 ఆర్పీఎం వద్ద 13.3 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఫ్రంట్‌లో ఇన్‌వర్టెడ్ టెలిస్కోపిక్ ఫోర్క్స్, రేర్‌లో డ్యుయల్ షాక్ అబ్జార్బర్స్ ఉంటాయి. 2024 యమహా ఎఫ్‌జడ్-ఎక్స్ డీలక్స్ మోటారు సైకిళ్లతోపాటు వై-కనెక్ట్ యాప్ అందజేస్తారు. బైక్‌తోపాటు వచ్చే ఈ యాప్‌తో ఫోన్‌ను అనుసంధానించొచ్చు. దీనివల్ల బైక్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ స్క్రీన్‌పై ఫోన్ నోటిఫికేషన్లు చూసుకోవచ్చు. దీంతోపాటు కాల్ అలర్ట్స్, ఎస్ఎంఎస్, ఈ-మెయిల్, యాప్ కనెక్టివిటీ స్టేటస్, ఫోన్ బ్యాటరీ లెవల్ స్టేటస్ ఉంటాయి. ఫ్యుయల్ కన్జప్షన్ ట్రాకర్, మెయింటెనెన్స్ రికమండేషన్, లాస్ట్ పార్కింగ్ లొకేషన్ మాల్‌ఫంక్షన్ నోటిఫికేషన్, రివర్స్ దాష్ బోర్డు, ర్యాంకింగ్ తదితర ఫీచర్లు ఉంటాయి.

ఎలక్ట్రిక్ కార్ల తయారీలోకి జిందాల్ స్టీల్

దేశీయంగా పేరొందిన కార్పొరేట్ సంస్థల్లో ఒకటి జిందాల్ స్టీల్ వరల్డ్.. జేఎస్‌డబ్ల్యూ గ్రూప్.. ఇప్పుడు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ బ్యాటరీలు, ఈవీ విడి భాగాల తయారీ రంగంలోకి అడుగిడ నున్నది. ఇందుకోసం ఒడిశాలోని నవీన్ పట్నాయక్ ప్రభుత్వంతో శనివారం 'ఎంఓయూ' కుదుర్చుకున్నది. ఎలక్ట్రిక్ వాహనాలు, ఈవీ బ్యాటరీల తయారీ కోసం ఒడిశాలోని కటక్‌లో ఓ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ తెలిపింది. ఒడిశాలోని పరాదీప్‌లో ఎలక్ట్రిక్ విడి భాగాల తయారీ యూనిట్ డెవలప్ చేయనున్నది. రెండు ప్లాంట్ల కోసం రూ.40 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నది. కటక్ ప్లాంట్‌లో రూ.25 వేల కోట్లు, పరాదీప్ యూనిట్‌లో రూ.15 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నది. కటక్, పరాదీప్ యూనిట్లలో రెండు దశల్లో జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ పెట్టుబడులు పెట్టనున్నది. గుజరాత్, తమిళనాడు తరహాలో ఒడిశాలో పూర్తి స్థాయిలో ఈవీల తయారీ యూనిట్లలో ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయనున్నది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సాయంతో 50గిగావాట్ల ఈవీ బ్యాటరీ ప్లాంట్ ఏర్పాటు చేస్తుంది. ఈ బ్యాటరీలను కమర్షియల్, ప్యాసింజర్ ఎలక్ట్రిక్ వాహనాల కోసం తయారు చేయనున్నట్లు తెలిపింది. ఈ యూనిట్లలో ఎలక్ట్రిక్ వెహికల్స్, లిథియం రిఫైనరీ, కాపర్ స్మెల్టర్, ఎలక్ట్రిక్ వాహనాల విడి భాగాలను తయారు చేస్తారు. ఒడిశాలో రెండు ఎలక్ట్రిక్ వాహనాల, వాటి అనుబంధ పరికరాల తయారీ యూనిట్లను ఏర్పాటు చేయడంతో 11 వేల మందికి పైగా ఉపాధి లభిస్తుంది. కటక్‌లో 4,000 మంది, పరాదీప్ యూనిట్‌లో ఏడు వేల మందికి కొత్త ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. వీటితోపాటు పరోక్ష ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ పెట్టుబడులు ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్‌కు ఉపకరిస్తాయి. ఆటో కంపోనెంట్స్ సప్లయ్ చైన్, సర్వీస్ రంగాల్లో పుష్కలమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

ఈజీ ట్రిప్ ప్లానర్స్ లాభం అప్

క్యూ3లో రూ. 46 కోట్లు

న్యూఢిల్లీ: ఆన్‌లైన్ ట్రావెల్ సర్వీసుల కంపెనీ ఈజీ ట్రిప్ ప్లానర్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2023-24) మూడో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్-డిసెంబర్ (క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 10 శాతం వృద్ధితో రూ. 46 కోట్లకు చేరింది. గతేడాది (2022-23) ఇదే కాలంలో రూ. 42 కోట్లు ఆర్జించింది. ఈజ్ మైట్రిప్ బ్రాండుతో సర్వీసులందించే కంపెనీ మొత్తం ఆదాయం సైతం రూ. 136 కోట్ల నుంచి 161 కోట్లకు ఎగసింది. అయితే మొత్తం వ్యయాలు రూ. 83 కోట్ల నుంచి రూ. 105 కోట్లకు పెరిగాయి. ఎయిర్ టికెటింగ్ బిజినెస్‌కుతోడు హోటళ్లు, హాలిడేస్, ట్రాన్స్‌పోర్టేషన్ తదితర విభాగాలలోనూ సేవలను విస్తరిస్తున్నట్లు కంపెనీ సహవ్యవస్థాపకుడు, సీఈవో నిశాంత్ పిట్టి పేర్కొన్నారు. ఫలితాల నేపథ్యంలో ఈజీ ట్రిప్ షేరు బీఎస్ఈలో 3 శాతం పతనమై రూ. 51 వద్ద ముగిసింది.

ఏపీలో పొత్తులపై ఇప్పుడేమీ మాట్లాడలేం

- త్వరలోనే నిర్ణయం ఉంటుంది
- కూటమిలో ఎక్కువ మంది ఉండాలనుకుంటున్నాం: అమిత్ షా



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (జనంసాక్షి) : ఏపీలో రాజకీయాలు వేగంగా మారిపోతున్నాయి. చంద్రబాబు ఢిల్లీ పర్యటన తర్వాత పొలిటికల్ వాతావరణం వేడెక్కింది. పొత్తులపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. ఎన్నికల వేడి రాజుకుంటున్న సమయంలో, కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా పొత్తులపై స్పందించారు. ఏపీలో బీజేపీ పొత్తులపై త్వరలోనే నిర్ణయం ఉంటుందని తెలిపారు. ఏపీలో పొత్తులపై ఇప్పుడే ఏమీ చెప్పలేమంటూ అమిత్ షా వ్యాఖ్యానించారు. ఇదే క్రమంలో త్వరలోనే ఎన్డీఏలోకి కొత్తమిత్రులు వస్తారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కుటుంబాలకే ఫ్యామిలీ ప్లానింగ్ కానీ రాజకీయాల్లో కూటమిలో ఎంత మంది సభ్యులుంటే అంత బలమని అభిప్రాయపడ్డారు. ఎన్డీఏ కూటమిలోని మిత్రులను తామెప్పుడూ బయటకు పంపించలేదని.. ఆయా రాష్ట్రాల్లో ఉన్న రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని బయటకు వెళ్లి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. కానీ రాజకీయంగా ఎంత పెద్ద కూటమి ఉంటే అంత మంచిదని భావిస్తున్నామని బీజేపీ అగ్రనేత అమిత్ షా తెలిపారు. ఎన్డీఏ కూటమిలో నుంచి టీడీపీ, అకాలీదళ్, శివసేన పార్టీలు గతంలో బయటకు వచ్చేశాయి. 2014 ఏపీ శాసనసభ ఎన్నికలకు బీజేపీతో కలిసి వెళ్లారు చంద్రబాబు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ వారికి మద్దతు ప్రకటించింది. 2019 లో ఏపీ శాసనసభ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ వేర్వేరుగా పోటీచేశాయి. ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నాయి. ఏపీలో జనసేన, టీడీపీ, బీజేపీ పొత్తుపై రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది. మూడు పార్టీల మధ్య పొత్తు పొడుస్తుందా.. 2014లో మాదిరిగానే మూడుపార్టీలు జతకడతాయా.. అనే దానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. టీడీపీ అధినేత చంద్రబాబు ఇటీవలే ఢిల్లీ వెళ్లి వచ్చారు. ఢిల్లీలో అమిత్ షాతో పాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో చంద్రబాబు చర్చలు జరిపారు. అయితే చంద్రబాబు ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన వెంటనే సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఢిల్లీ వెళ్లారు. ప్రధాని మోదీతో పాటుగా కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. దీంతో ఏపీ పాలిటిక్స్ కాస్తా ఓవర్ టు ఢిల్లీగా మారిపోయింది. అయితే ఇలాంటి సమయంలోనే పొత్తులపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో పొత్తు కోసం తెగ వెంపర్లాడుతున్న టీడీపీకి ఏం జరుగుతుందో అన్న భయంలో కొనసాగుతూనే ఉంది. ఢిల్లీ నుంచి ఏం కబురు వస్తుంది? తమతో పొత్తుకు కమలనాథులు ఒప్పుకుంటారా? లేక తిరస్కరిస్తారా అన్న డోలాయమానంలో చంద్రబాబు కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ లోగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నర్మగర్భంగా చేసిన కొన్ని వ్యాఖ్యలు టిడిపిలో గుబులు రేపుతున్నాయి. దేశ రాజకీయాలు, వేర్వేరు రాష్ట్రాల్లో పొత్తుల గురించి మీడియాతో మాట్లాడారు. దక్షిణాదిన మాత్రం నమ్మదగ్గ, విశ్వసనీయమైన మిత్రుల కోసం చూస్తోంది.

జాతీయం అంతర్జాతీయం

కెసిఆర్ తప్పలనే చేస్తున్న రేవంత్

బిఎస్పీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్

యాదాద్రి,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా గత కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న తప్పులనే చేస్తున్నారని బీఎస్పీ తెలంగాణ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... భువనగిరిలో ఇద్దరు పిల్లల మరణం ప్రభుత్వ హత్యనేనని తెలిపారు. కొత్త ప్రభుత్వం వచ్చి రెండు నెలలైనా విద్యాశాఖ మంత్రి, సంక్షేమ శాఖ మంత్రి లేరని చెప్పారు. సంక్షేమ హాస్టల్లో, పాఠశాలల్లో కౌన్సిలర్లు ఉంటే పిల్లలు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉండదన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ పిల్లలకు రావాల్సిన డబ్బులను తీసికెళ్లి ప్రతిక ప్రకటన లకు, ఉత్సవాలకు ఖర్చులు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ నెల 12వ తేదీన హైదరాబాద్ సంక్షేమ భవనం ముందు శాంతియుత ధర్నా చేపడతామని ప్రవీణ్ కుమార్ తెలిపారు.

ఇండియా కూటమికి కేజ్రీవాల్ షాక్

- పంజాబ్‌లో తమది ఒంటరి పోరాటమని స్పష్టీకరణ
- అన్ని సీట్లకు పోటీ చేస్తామని వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 (జనంసాక్షి) : 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా.. ఏర్పడ్డ విపక్ష కూటమి 'ఇండియా' క్రమంగా బలహీన పడుతోంది. ఈ కూటమిని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన బిహార్ సీఎం నితీశ్ కుమార్.. ఉన్నట్లుండి ఈ కూటమి నుంచి వైదొలిగారు. అటు.. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం ఎన్నికల్లో ఒంటరిగానే పోటీలకు వెళ్లాలని నిర్ణయించారు. ఇప్పుడు ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ సైతం అలాంటి సంచలన నిర్ణయమే తీసుకుని.. కూటమికి దిమ్మతిరిగే షాకిచ్చారు.పంజాబ్‌లోని మొత్తం 13 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను తమ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటిస్తుందని కేజీవ్రాల్ తెలిపారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు ఉండదని ఈ ప్రకటనతో క్లారిటీ ఇచ్చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పంజాబ్‌లోని మొత్తం 13 స్థానాలు, చండీగఢ్‌లోని 1 స్థానంలో ఆప్ పోటీ చేస్తుందని చెప్పారు. కేజీవ్రాల్ చేసిన తాజా ప్రకటన మరింత గందరగోళాన్ని పెంచింది. ఈ దెబ్బతో ఇండియా కూటమి మరింత బలహీనతంగా తయారవుతుందని చెప్పుకోవడంలో సందేహం లేదు. అటు.. ఉత్తరప్రదేశ్‌లో కూడా పరిస్థితి ఏంటనేది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. ఈ రాష్ట్రంలో ఇక్కడ సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ మధ్య ఒప్పందం అయితే కుదిరింది. కానీ.. ఇండియా కూటమిలో భాగస్వామ్యం అయిన జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌దళ్.. ఎన్డీఏతో చేతులు కలపనున్నట్టు బలమైన ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. జయంత్ చౌదరి తాత, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌కు భారతరత్న ప్రదానం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి ఈ ప్రచారం ఊపందుకుంది. అదే జరిగితే మాత్రం.. ఆ రాష్ట్రంలో ఇండియా కూటమికి పెద్ద దెబ్బ తగిలినట్టే.

రామమందిరంతో ఆధ్యాత్మికయుగంలోకి అడుగు

లోక్‌సభ చర్చలో బిఆర్ఎస్ ఎంపి బిబి పాటిల్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 (జనంసాక్షి) : అయోధ్య రామమందిరం నిర్మాణంతో మనం కొత్త ఆధ్యాత్మిక యుగంలోకి ప్రవేశించామని బీఆర్ఎస్ ఎంపీ బీమ్‌రావ్ బసంత్‌రావు పాటిల్ అన్నారు. దేశం ఆధ్యాత్మిక పథంలో నడుస్తోందన్నారు. లోక్‌సభలో ఆయన ఇవాళ మాట్లాడుతూ.. జనవరి 22వ తేదీన అయోధ్య రామాల యం లో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట సందర్భంగా దేశమంతా సంబరం జరుపుకుందన్నారు. హిందువులు ఆ ఆలయాన్ని మహత్వపూర్ణంగా భావిస్తామన్నారు. అయోధ్య రామమందిరం ప్రముఖ ధార్మిక, ఆధ్యాత్మిక కేంద్రంగా ఎదగనున్నట్లు ఆయన చెప్పారు. భారత ఇతిహాసంలో 22 జనవరివ తేదీ మరో అధ్యాయాన్ని జోడించిందన్నారు. అయోధ్యను రాముడి జన్మస్థానంగా భావిస్తామని ఎంపీ పాటిల్ పేర్కొన్నారు.. నగర శైలిలో అయోధ్య ఆలయాన్ని నిర్మించారన్నారు. ఇక అయోధ్య పెద్ద సంఖ్యలో పర్యాటకులను ఆకర్షిస్తుందని, స్థానికులకు ప్రతి రోజు ఆదాయం దొరుకుతుందన్నారు. ప్రాచీన, ఆధునిక కళల మేళవింపులో రామ మందిరం నిర్మించారన్నారు. ఆ రాష్ట్ర ఆర్థిక వృద్ధి కూడా జరుగుతుందన్నారు. జహీరాబాద్‌లో కూడా ఎన్నో ఆలయాలు ఉన్నాయని, ప్రాచీన మందిరాలు ఉన్నాయని, వాటి అభివృద్ధి కోసం తమ నియోజకవర్గానికి ఆర్థిక సహకారం అందించాలని ఎంపీ బీబీ పాటిల్ కేంద్రాన్ని కోరారు. ఆలయాలను అభివృద్ధి చేయడం వల్ల తెలంగాణ రాష్ట్ర ఆర్థిక స్థితి కూడా మెరుగవుతుందన్నారు. పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తారని, స్థానికులకు రోజువారీ ఆదాయం వస్తుందన్నారు.

సర్వజన ఆస్పత్రిలో వికటించిన ఇంజక్షన్

ఏడుగురు చిన్నారులకు అస్వస్థత

మచిలీపట్టణం, (జనంసాక్షి) : కృష్ణా జిల్లాలో గల మచిలీపట్నంలోని సర్వజన ప్రభుత్వ ఆస్పత్రి పిల్లల విభాగంలో ఇంజక్షన్ వికటించి ఏడుగురు చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పిల్లల విభాగంలోని మొత్తం 15 మంది చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న చిన్నారులకు రోజూ మాదిరిగానే శుక్రవారం రాత్రి ఇంజక్షన్ చేశారు. ఇంజక్షన్ చేసిన అర గంట తర్వాత విపరీతమైన చలి, జ్వరం రావడాన్ని గమనించి వైద్యులు అప్రమత్తమయ్యారు. ఇంజక్షన్ చేసిన వారిలో ఏడుగురు పిల్లలకు అస్వస్థతగా ఉండడంతో వారిని ఇంటెన్సివ్ కేర్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అందరి పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు చెబుతున్నారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తులు

- తొందరపడి ఎవరూ ప్రకటను చేయొద్దు
- పొత్తులపై జనసేన కీలక ప్రకటన



అమరావతి, ఫిబ్రవరి 10 (జనంసాక్షి) : పొత్తులపై జనసేన కీలక ప్రకటన జారీ చేసింది. రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తులు ఉంటాయని స్పష్టం చేసింది. పొత్తులపై స్పష్టత ఇస్తూ పవన్ కళ్యాణ్ పేరుతో జనసేన అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది. పొత్తులపై పార్టీ విధానాలకు భిన్నంగా వ్యాఖ్యానాలు వద్దని, జనసైనికులందరూ సంమయనం పాటించాలని సూచించింది. ప్రస్తుతం పొత్తులకు సంబంధించి చర్చలు కొనసాగుతున్నాయని, పార్టీ నేతలు భావోద్వేగాలతో ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని తెలిపింది. పొత్తుకు విఘాతం కలిగించాలని ఎవరూ ప్రయత్నించినా వారిని ప్రజలు గమనించక మానరని, ప్రజలు స్థిరత్వాన్ని కాంక్షిస్తున్నారని జనసేన తెలిపింది. ఈ సమయంలో పార్టీ శ్రేణులందరూ అప్రమత్తంగా ఉండటం అవశ్యం అని సూచనలు చేసింది. జనహితానికి, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి జనసేన పార్టీ ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని, విస్తృతమైన రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఏపీ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పొత్తుల దిశగా ముందుకెళ్తున్నామని జనసేన పేర్కొంది. పొత్తులపై పార్టీ విధానాలకు భిన్నమైన అభిప్రాయాలు ప్రచారం చేయవద్దని, ఇటువంటి ప్రకటనల వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించినవారు అవుతారని జనసేన హెచ్చరించింది. పొత్తులకు సంబంధించి అభిప్రాయాలు, సందేహాలు ఏమైనా ఉంటే జనసేన రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ దృష్టికి తీసుకుని రావొచ్చని, తద్వారా మీ ఆలోచనలు, భావోద్వ

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
11.02.2024

ఎన్నికల హామీలను విస్మరించే బడ్జెట్

బిజెపి సీనియర్ నాయకులు పి. సుగుణాకర్‌రావు

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) : అధికారంలోకి వస్తే 6 గ్యారెం టీల తో పాటు అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలుకై బడ్జెట్లో తగు కేటాయింపులు చేయ లేదని ఎన్నికల హామీలు నీటి మూ టలేనని నిరూపితమైందని వ్యవసా యం, మౌలిక సదుపాయాలు, గృహ నిర్మాణము, యువతకు కేటాయింపులు నామమాత్రమేనని ఈ బడ్జెట్ తో కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు కావని చెప్పకనే చెప్పారని కరీంనగర్ బిజేపి సీనియర్ నాయకులు పి. సుగునాకర్ రావు తెలిపారు.

నూతన ట్రాన్స్ఫార్‌ని అమర్చిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి

జనంసాక్షి:ముస్తాబాద్ మండలం నామపూర్ గ్రామంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి గారి ఆధ్వర్యంలో, నూతన ట్రాన్స్ఫారాం ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ మండలంలోసె స్ కు సంబంధించిన సమాచారం కోసం కార్యాలయానికి వచ్చినన్ను సంప్రదిస్తే నేను దగ్గరుండి పరిష్కరిస్తానని అన్నారు బకాయిలు చెల్లించి సంస్థకు సహకరించాలని కోరారు కార్యక్రమంలో రాంరెడ్డి పల్లె సర్పంచ్ మాజీ నాంపల్లి పోచయ్య మరియు మాజీ ఉప సర్పంచ్ వెంకటేశ్వర్ రావు,నామపూర్ మాజీ ఎంపీటీసీ సుధాకర్ రావు గ్రామ రైతులు సెస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఫిబ్రవరి 24 నుండి 27 వరకు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షల నిర్వహణ

– జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి

పెద్దపెల్లి,ఫిబ్రవరి 10(జనంసాక్షి) : టెక్నికల్ సర్టిఫికెట్ పరీక్షలకు సంబంధించి జిల్లాలో టిటిసి డ్రాయింగ్, టైలరింగ్ పరీక్షలు ఫిబ్రవరి 24 నుండి 27 వరకు నిర్వహించ నున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ .బి ఎస్ ఇ .తెలంగాణ .గోవ్ .ఇన్ వెబ్సైట్ నుండి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవాలనీ,పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఇండియన్ మిషన్ ఉన్నత పాఠశాల (తెలుగు మీడియం) నందు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు పూటలా హాయ్యర్, లోయర్ గ్రేడ్ పరీక్షలు షెడ్యుల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు సకాలంలో పరీక్షలకు హాజరుకావాలని డి.మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

నిధులు నీళ్లపాలు

చెక్ డ్యాములకు చిల్లులు.. కాంట్రాక్టర్లకు బిల్లులు.. ప్రభుత్వానికి రూ.కోట్లలో నష్టం

కాంట్రాక్టర్ల అక్రమాలపై విచారణ జరిగేనా ? ● రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిరుపయోగంగా 'చెక్ డ్యాములు'

రాజన్న సిరిసిల్ల బ్యూరో(జనంసాక్షి)

గత ప్రభుత్వం రైతుల ప్రయోజనాల పేరుతో తీసుకొచ్చిన పథకం. మానేరు మూలవాగులకు జలకళ తీసుకువచ్చి సజీవంగా ఉంచడంతోపాటు రైతులకు సాగునీటికి కొరత లేకుండా చూస్తామని చెప్పిన నీటి మూటలు గానే మిగిలాయి. అప్పట్లో అధికారుల పర్యవేక్షణ కొరవడిన నేపథ్యంలో కాంట్రాక్టర్లు ఇస్టా రాజ్యాంగ వ్యవహరించారన్న ఆరోపణలను గత ప్రభుత్వం మూటగట్టుకుంది. సుమారు రూ.155 కోట్లతో అంచనాతో చెక్ డ్యాముల పనులు ప్రారంభించారు. వేములవాడ నియోజకవర్గంలోని 13 చెక్ డ్యామ్ లు. సిరిసిల్ల నియోజకవర్గంలోని మానేరు వాగుపై అప్పర్ మానేరు మధ్యలో 11 చేక్ డ్యాములు గత ప్రభుత్వం హయాంలో పనులు పూర్తి చేసుకున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. మరో 12 చెక్ డ్యాంల నిర్మాణాలను జత చేశారు.

మానేరు వాగు పై...

ప్రధానంగా సిరిసిల్ల నియోజకవర్గం గంభీరావుపేట్ మండలం నర్మాల మానేరు నుండి మద్య మానేరు వరకు నిర్మించిన చెక్ డ్యాముల నిర్మాణంలో ఎక్కడ నాణ్యత ప్రమాణాలు పాటించలేదని అప్పట్లో కాంగ్రెస్, బిజెపి, సిపిఐ ,సిపిఎం, పార్టీలు చెక్ డ్యాముల నిర్మాణం ప్రారంభమైన నాటి నుండి తీవ్ర ఆరోపణలు చేశాయి. కోట్లలో నిధులను నేరుగా కాంట్రాక్టర్ల జేబుల్లో పోసారని నాణ్యత ప్రమాణాలను కాంట్రాక్టర్లు ఎక్కడ పాటించిన దాఖలలు లేవని అప్పట్లో గత ప్రభుత్వంపై నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు.సిరిసిల్ల పట్టణం సమీపంలోని చెక్ డ్యామ్ కట్టిన మొదట్లోనే కురిసిన వర్షాలకు కొట్టుకుపోయింది. చెక్ డ్యామ్ కొట్టుకుపోవడం వల్ల ఏర్పడ్డ గండి గుంతలో పడి ఆరుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం అప్పట్లో పెద్ద విషాదం. చెక్ డ్యాముల నాణ్యత ప్రమాణాల విషయంలో అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం వల్లే నాసిరకంగా కట్టారని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం మానేరు వాగులో

నిర్మించిన చెక్ డ్యాములు అలంకారప్రాయం మారాయి. లీకేజీలతో నిల్వ ఉండాల్సిన నీరు ఆవిరైపోవడంతో చెక్ డ్యాముల నిర్మాణాలు అలంకారప్రాయంగా కనిపిస్తున్నాయి. వేములవాడ నియోజకవర్గం లోని పరిస్థితి కూడా ఇంచుమించు ఇలాగే ఉంది. కొన్నిచోట్ల సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన లేకుండా నిర్మించిన చెక్ డ్యాములతో పొలాలు కొట్టుకుపోయిన క్రమంలో అధికారులు చెక్ డ్యాములకు గండి పెట్టిన పరిస్థితి ఎదురవడం గమనార్హం. మొత్తంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో మానేరు వాగు మూల వాగులపై నిర్మించిన చెక్ డ్యాములు అలంకారప్రాయంగా మిగిలిపోయాయి. కోట్ల విధులు వెచ్చించి గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన చెక్ డ్యాముల వ్యవహారంపై ప్రస్తుత ప్రభుత్వమైన విచారణ జరపాలని కోట్లు మింగేసిన కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని పరిసర ప్రాంతాల రైతులు కోరుతున్నారు.

పోచారంకు నాయకుల జన్మదిన శుభాకాంక్షలు

బోధన్(జనంసాక్షి): బాన్స్ వాడ నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదినంను పురస్కరించుకొని శనివారం అయన స్వగృహం బాన్స్ వాడ లో శాలువా పూలమాలతో బోధన్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గిర్ధవర్ గంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వి ఆర్ దేశాయ్, మాజీ రైతు బంధు మండల కో ఆర్డినేటర్ బుద్ధె రాజేశ్వర్, వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, భర్దిపూర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాండ్ల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పివికి భారతరత్న రావడం పట్ల హర్షం

సుల్తానాబాద్,ఫిబ్రవరి 10(జనంసాక్షి) : బహుభాషా కోవిదుడు, బ్రాహ్మణ రత్న, మౌనముని కరీంనగర్ ముద్దుబిడ్డ మాజి ప్రధాని కీ"శే" పి.వి. నరసింహారావు కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ అఖిల బ్రాహ్మణ సేవా సంఘం,అధ్వర్యంలో అధ్యక్షులు కస్సా భూమేశ్వర్ రావు,అధ్యక్షులు నేదునూరి వామన్ రావు, సంఘ సభ్యులు, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశానికి పివి సేవలు చేయడం జరిగిందని బహు భాషా కోహిదులుగా ఆర్థిక సంస్కరణలు చేపట్టి ఈనాడు భారతదేశం గొప్ప దేశంగా ఆనాటి కృషి ఈనాటి ఫలితం అని అనుకొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రేమ్చందర్రావు జి వి రంగారావు పివి సాహిత్య పీఠం అధ్యక్షులు సుభాషిని సంతోష్ కుమార్ దిలీప్ కుమార్,ఎస్ సంపత్ కుమార్,దయాచిత్తుల రాజేశ్వరరావు ,బొమ్మన రాధాకృష్ణ రావు, చిట్టెంపల్లి శ్రీనివాసరావు,శశికాంత్ ,పెండాల శ్రీనివాసరావు, విజయ్ కుమార్ ,అయాచితుల రామ్మోహన్ ,రవిశంకర్ ,పెండ్యాల శ్యామ్ ,తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

కార్మికులపై దాడి చేసిన ఇటుకబట్టీ యజమానిపై చర్యలు తీసుకోవాలి

– పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్‌కు పౌర హక్కుల సంఘం నాయకుల వినతి

గోదావరిఖని, ఫిబ్రవరి 10, (జనంసాక్షి): సాయి బ్రిక్స్ యజమాని పైండ్ల విష్ణు ఒరిస్సా వలస కార్మికులను తొమ్మిది మందిని విపరీతంగా కర్రలతో, చెప్పులతో కొట్టడంపై చట్టపరమైన చర్యలు చేపట్టాల నీ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డుపెల్లి రవి,వుమ్మడి జిల్లా. ఉపాధ్యక్షులు నారా వినోద్ డిమాండ్ చేశారు.ఈనెల 8న పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లంకెకేసారం గ్రామంలో సాయిబ్రిక్స్ యజమాని పైండ్ల విష్ణు మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో బట్టిలోని ఇటుకలను తీయమని ఆదేశించాడు. అన్నం తిన్న తరువాత తీస్తామని ఆదివాసి వలస కార్మికులు చెప్పినారు. ఇప్పుడే తీయాలని యజమాని విష్ణు కర్రలతో, చెప్పులతో కొట్టినాడు. కాళ్లతో తన్నుతూ అడ్డం వచ్చిన మహిళలను విపరీతమైన బూతులు తిడుతూ చీరలను లాగుతూ మిమ్మల్ని కొట్టినా, అత్యాచారం చేసినా ఎవరు ఏమి అనరు, పోలీసులు లక్ష రూపాయాలైనా ఇస్తాం, మాకు ఏమి కాదు అని బెదిరించారు.8న మధ్యాహ్నం 3గంటలకు సంఘటన జరిగితే రామగిరి పోలీస్ స్టేషన్ వరకు కాలినడకతో పోలీస్ స్టేషన్కు చేరుకుని ఫిర్యాదు చేశారు. మాకు ప్రాణభయం ఉందని చెప్పినా కూడా మళ్లీ ఇటుక బట్టికే తరలించారు. తిరిగి మరునాడు ఆందోళనకు గురై 09న పనులు చేయకుండా మా గ్రామం లోకి వెళ్లిపోతామని చెప్పినప్పటికీ స్థానిక రామగిరి ఎస్ఐ కటిక రవి ప్రసాద్ లేబర్ ఆఫీసర్స్ కోటేశ్వర్ మేరుగు, శ్రీకాంత్ ముందు తమ గోడు వెళ్లబోసుకగా కార్మికులను యధావిధిగా బట్టిలో ఉంచి వెళ్లిపోయారు. పై సంఘటనపై విచారణ చేపట్టి తక్షణమే సాయి బ్రిక్స్ యజమాని సైండ్ల విష్ణుపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరు. ఆదివాసి వలస కార్మికులను వారి వారి స్వస్థలాలకు పంపించగలరని విజ్ఞప్తి.మొత్తం పెద్దపల్లి జిల్లాలో ఇటుక బట్టిలల్లో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, వెట్టి చాకిరి, శ్రమదోపిడీ వీటన్నింటిపై పౌర హక్కుల సంఘం లేబర్ కమిషనరు, మహిళా కమిషను, మానవ హక్కుల కమిషన్కు, హె?ం మంత్రికి ఫిర్యాదు చేసినప్పటికీ సుప్రీం కోర్టులో పిట్ వేస్తే రెండు రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. అయినప్పటికీ హత్యలు, అత్యాచారాలు, దాడులు, శ్రమదోపిడీ జరుగుతూనే ఉంది. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

లోక్‌సభ ఎన్నికలకు ముందే సీఏఏ :అమిత్ షా

షా తెలిపారు. ఈ చట్టాన్ని డిసెంబర్ 2019లో పార్లమెంట్ ఆమోదించిందని.. ఇది ఎవరి పౌరసత్వాన్ని హరించదన్నారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్ సహా ఇతర దేశాల నుంచి వచ్చిన శరణార్థులకు పౌరసత్వం అందించే చట్టం అని అమిత్ షా పేర్కొన్నారు. .గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. సీఎఎ సహా అనేక రాజకీయ అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు వస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు.ఈసారి 400కు పైగా సీట్లు సాధించి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై సస్పెన్స్ ఏమీ లేదని.. ఈసారి కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలన్నీ విపక్ష స్థానంలోనే ఉంటాయన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని తమ ప్రభుత్వం రద్దు చేసిందని.. ఈ కారణంగానే దేశ ప్రజలు బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు ఇచ్చి ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్డీ), శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి), మరికొన్ని ప్రాంతీయ పార్టీలు జాతీయ ఎన్డిఎ కూటమిలో చేరడంపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు షా స్పందిస్తూ.. బీజేపీ కుటుంబ నియంత్రణను నమ్ముతోందని అన్నారు. కానీ రాజకీయాల్లో కాదన్నారు. పొత్తులపై చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రపై స్పందించిన అమిత్ షా.. 1947లో దేశ విభజనకు కాంగ్రెస్ పార్టీనే కారణమని, ఇలాంటి పాదయాత్రను కొనసాగించే హక్కు నెహ్రూ-గాంధీ వారసులకు లేదన్నారు. పార్లమెంట్‌లో శ్వేతపత్రం విడుదల చేయడంపై ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన అమిత్ షా.. 2014లో అధికారం కోల్పోయిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ కూటమి దేశం ముందు ఎలాంటి గందరగోళ పరిస్థితిని మిగిల్చిందో తెలుసుకునే హక్కు దేశానికి ఉందన్నారు. 2014లో ఆర్థిక వ్యవస్థ దారుణంగా ఉందన్నారు. ఎక్కడ చూసినా అవినీతి, మోసాలే ఉన్నాయన్నారు. ఇప్పుడు భారతదేశం ఆర్థికంగా పురోగమిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. 10 సంవత్సరాల తర్వాత తమ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించిందన్నారు. భారీ స్థాయిలో విదేశీ పెట్టుబడులు తీసుకువచ్చిందన్నారు. ఎక్కడా అవినీతి జరుగలేదన్నారు. అందుకే ఇప్పుడు శ్వేతపత్రం విడుదల చేశామని చెప్పారు కేంద్రమంత్రి. ఇదే సమయంలో రామమందిరం గురించి కూడా అమిత్ షా ప్రస్తావించారు. రామ జన్మ భూమిలో గుడి కట్టాలన్నది 500 ఏళ్లుగా ప్రజల డిమాండ్ ఉందని, కానీ బుజ్జగింపు రాజకీయాలు, శాంతిభద్రతలను నెలకొల్పే ఉద్దేశంతో రామమందిర నిర్మాణానికి అవకాశం ఇవ్వలేదన్నారు. కానీ, ఇప్పుడు తమ ప్రభుత్వం రామ మందిరాన్ని పూర్తి చేసిందని చెప్పారు. పౌరసత్వ (సవరణ) చట్టం 2019లో రూపొందించడం జరిగింది. ఈ చట్టాన్ని లోక్‌సభ ఎన్నికలకు ముందు భారతదేశం అంతటా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అమిత్ షా తెలిపారు. ఈ చట్టానికి సంబంధించి నియమాలు జారీ చేస్తామన్నారు.

పారమితలో ఘనంగా ఖేలో - కూదో మౌజ్ మనావో

- ఎక్స్ ప్లోరికా వార్షిక క్రీడా వేడుకలు
- విద్యాసంస్థల అధినేత డా.ఇ.ప్రసాద రావు

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 10 (జనం సాక్షి) : స్థానిక నగరంలోని ఎక్స్ ప్లోరికా పాఠశాల వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు పద్మనగర్ పారమిత హెరిటేజ్ క్రీడా మైదానంలో ఖేలో – కూదో మౌజ్ మనావో పేరిట ఘనంగా నిర్వహించారు. పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా. ఇ ప్రసాద్ రావు పాఠశాల పతాక ఆవిష్కరణ గావించి, పావురాలను గాలిలోకి వదిలిపెట్టి, క్రీడా జ్యోతిని వెలిగించి, క్రీడా ఉత్సవాలను ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులచే వివిధ ఆటలు, డ్రిల్, కవాతులు, గౌరవ వందనం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యకమంలో భాగంగా విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు క్రీడాపోటీలు నిర్వహించారు. తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొన్నారు.క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు డా. ఇ ప్రసాద్ రావు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... ఆటలు, పిల్లలకి ఎంతో శక్తిని ఇస్తాయని ఆటలతో పాఠాలు, పాఠాలల్లో ఆటలు, పిల్లల్లో అరోగ్యాన్ని , బుద్ధి బలాన్ని పెంచుతాయని దానితో పాటు పిల్లలలో బ్యాలెన్సింగ్ చాలా మెరుగవుతుందని, నేటి సమాజంలో పిల్లల్లో చదువులతో పాటు, ఆటలు కూడా చాలా అవసరం ప్రతి పిల్లల్లో అవగాహన రావాలని దాని కోసం మంచి ఆహారనీ, ఆరోగ్యం పై అవగాహనని పెంపొందించాలని చైర్మన్ ప్రసాద రావు తెలిపారు.పాఠశాల డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేశ్, ప్రాచీ, వినోదరావు, వి.యు.యం. ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యా యురా లు శర్మిష్ఠ బసు , సమన్వయకర్తలు బల్వీర్ కౌర్, శ్రీనివాస్, ఉపాధ్యా యులు, పి.ఇ.టి.లు ప్రశాంత్, ప్రవీణ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పీవీకి భారతరత్నపై టిఎన్జీవోల సంబరాలు

కరీంనగర్ ఫిబ్రవరి 10 (జనంసాక్షి) : భారతదేశ మాజీ ప్రధాని బహుభాషా కోవిదుడు అపర చాణక్యుడు స్వర్గీయ పీవీ నరసింహారావు కి భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ఇచ్చిన సందర్భంగా శనివారం రోజు టిఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో టీఎన్జీవోల సంఘ భవనంలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీఎన్జీవోల సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాటాడుతూ... స్వర్గీయ పివి నరసింహారావు భారత దేశానికి చేసినటువంటి ఆర్థిక సంస్కరణల వల్ల చాల మంచి జరిగిందని అదేవిధంగా వారు చేసిన సేవలను గుర్తించి ఈరోజు భారత ప్రభుత్వం వారికి భారతరత్న పురస్కారం ఇవ్వడం పట్ల టీఎన్జీవోల సంఘం పక్షాన, కరీంనగర్ జిల్లా ఉద్యోగుల పక్షాన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా

కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, అసోసియేట్ అధ్యక్షులు రాగి శ్రీనివాస్, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, మహిళా జేఏసీ చైర్మన్ ఇరుమళ్ళ శారద, అర్బన్, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, అర్బన్ కార్యదర్శి వెలిచాల సుమంతరావు, జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్ గౌడ్, పవన్ కుమార్, రాజేశ్వరరావు, రాజ మల్లయ్య, వెలిచాల శ్రీనివాసరావు, సల్వాజి తిరుమల్ రావు, ప్రసాద్ రెడ్డి కరుణాకర్, ప్రతాప్, కిషన్, శంకర్, శ్రీనివాస్, నాలుగో తరగతి ఉద్యోగ సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 12న ఉచిత కంటి వైద్య శిబిరం

పజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

లయన్స్ క్లబ్ అధ్యక్షులు నోముల శ్రీనివాసరెడ్డి

సుల్తానాబాద్,ఫిబ్రవరి 10(జనంసాక్షి) : ఈనెల 12న స్థానిక శ్రీవాణి జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తొమ్మిది గంటల నుండి 1 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్ రెడ్డి ,కార్యదర్శి ఆడెపు సమ్మయ్య ,కోశాధికారి రాయల్ల నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అవసరం ఉన్నవారికి కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

మార్కండేయ జయంతి ఉత్సవాలు ప్రజలు భాగస్వాములు కావాలి

గోలి వెంకటరమణ.పద్మశాలి సంఘం అధ్యక్షులు.

మున్సిపల్ చైర్పర్సన్ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ

రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఫిబ్రవరి 10. (జనంసాక్షి) ఫిబ్రవరి 12న సిరిసిల్లలో నిర్వహించే మార్కండేయ జయంతి ఉత్సవ వేడుకల్లో పద్మశాలీలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణ కోరారు. శనివారం పద్మశాలి సంఘం కార్యాలయంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, మార్కండేయ జయంతి ఉత్సవ వేడుకల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 12 న నిర్వహించే మార్కండేయ జయంతి ఉత్సవాలకు, శోభయాత్రకు, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల శాసనసభ్యులు తారక రామారావు, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరవుతున్నారని అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని పద్మశాలీలు భారీ సంఖ్యలో హాజరై ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మాజీ టీఎస్ పీ డీసీ చైర్మన్ గూడూరు ప్రవీణ్, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాజుల బాలయ్య, పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు మండల సత్యం, పద్మశాలి సంఘం మహిళ విభాగం అధ్యక్షురాలు కాముని వనిత తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి దరఖాస్తుల పరిశీలన

సుల్తానాబాద్,ఫిబ్రవరి 10(జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా మహాలక్ష్మి పథకంలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పెద్దపల్లి ఆర్ డి ఓ మదన్ మోహన్ స్వయంగా పరిశీలించారు. శనివారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో మహాలక్ష్మి పథకంలో గృహజ్యోతి కార్యక్రమంలో భాగంగా 500 రూపాయలకు అందించే గ్యాస్ సిలిండర్ దరఖాస్తుల తో పాటు లబ్ధిదారుల ఆధార్ కార్డు రేషన్ కార్డ్ గ్యాస్ వినియోగం నంబర్ కంపెనీ పేర్లు ఎల్ పి జి నంబర్లు తదితర వివరాలను క్షుణ్ణంగా యాప్ లో డౌన్లోడ్ చేసే విధానాన్ని పరిశీలించారు ప్రతి ఒక్కరి అర్హులైన కుటుంబ ల వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి డౌన్లోడ్ చేయాలని సిబ్బందికి సూచించారు ఆర్డిఓ వెంట తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ మున్సిపల్ సిబ్బంది అంగన్వాడి టీచర్లు ఆర్పీలు ఆశ వర్కర్లు తో పాటు పలువురు పాల్గొన్నారు.

ధోనీ కెప్టెన్‌గా ఉన్నప్పుడే

విరాట్ కోహ్లీపై నా దృష్టిపడింది!



భారత జట్టుకు ఎంఎస్ ధోనీ కెప్టెన్‌గా ఉన్నప్పుడే తన దృష్టి విరాట్ కోహ్లీపై పడిందని టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి తెలిపాడు. భవిష్యత్తులో నువ్ కెప్టెన్సీ చేపట్టాల్సి ఉంటుందని, ప్రతి అంశాన్నీ పరిశీలించు అని కోహ్లీతో చెప్పినట్లు రవిశాస్త్రి పేర్కొన్నాడు. అప్పటికి విరాట్ తనకు ఇంకా సానబెట్టని వజ్రంలా కనిపించాడని చెప్పాడు. భారత జట్టు డైరక్టర్‌గా 2014లో రవిశాస్త్రి సేవలందించాడు. ఆ తర్వాత కొన్నాళ్లకు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. విరాట్ కెప్టెన్సీలో విదేశీ గడ్డపై భారత్ అద్భుత విజయాలు సాధించడంలో రవిశాస్త్రి కీలక పాత్ర పోషించాడు. ఇటీవల మైఖేల్ అథర్టన్‌కి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో రవి శాస్త్రి పలు విషయాలపై స్పందించాడు. టెస్ట్ క్రికెట్‌లో విరాట్ కోహ్లీ కెప్టెన్సీ, జస్ప్రీత్ బుమ్రా ప్రయాణంను గుర్తుచేసుకున్నాడు. 'భారత జట్టుకు ఎంఎస్ ధోనీ కెప్టెన్‌గా ఉన్నప్పుడే కోహ్లీపై నా దృష్టి పడింది. నేను హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న రెండో నెలలోనే కోహ్లీకి ఓ విషయం చెప్పా. "భవిష్యత్తులో నువ్ కెప్టెన్సీ చేపట్టాల్సి ఉంటుంది. ప్రతి అంశాన్నీ పరిశీలించు, కెప్టెన్సీకి సిద్ధంగా ఉండు" అని కోహ్లీతో అన్నా. అప్పటికి అతడు నాకు సానబెట్టని వజ్రంలా కనిపించాడు. కెప్టెన్సీ తర్వాత కోహ్లీ టెస్టు క్రికెట్‌పై పూర్తి దృష్టిసారించాడు. క్లిష్టమైన పిచ్‌లపై కూడా జట్టును గెలిపించేందుకు ప్రయత్నించాడు. ప్రత్యర్థి ఎవరైనా దూకుడుగా వ్యవహరించాం. మంచి ఫలితాలు వచ్చాయి' అని రవిశాస్త్రి చెప్పాడు. రవిశాస్త్రి, విరాట్ కోహ్లీ మంచి ఫలితాలు సాధించారు. స్వదేశంలోనే కాదు విదేశీ గడ్డపై కూడా టెస్ట్ సిరీసులు గెలిచారు. దాంతో రవిశాస్త్రి రెండోసారి కూడా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. రవిశాస్త్రి స్వయంగా తప్పుకోవడంతో అతడి స్థానంలో రాహుల్ ద్రవిడ్ వచ్చాడు. అయితే రవిశాస్త్రి, కోహ్లీలు ఐసీసీ ట్రోఫీలు మాత్రం గెలవలేకపోయారు. ప్రస్తుతం కోహ్లీ జట్టుకు దూరంగా ఉన్నాడు. వ్యక్తిగత కారణాలతో ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌కు మొత్తానికి దూరమయ్యాడు. వ్యక్తిగత కారణాలతో టెస్టు సిరీస్‌కు దూరమైన కోహ్లీ నిర్ణయాన్ని తాము గౌరవిస్తామని బీసీసీఐ వెల్లడించింది.

టీమిండియా నయావాల్డ్ రికార్డుల మోత

జైపూర్ వేదికగా జరుగుతున్న రంజీ ట్రోఫీ జరుగుతోన్న సంగతి తెలిసిందే. అయితే, రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో చెతేశ్వర్ పుజారా సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో సౌరాష్ట్ర జట్టు కెప్టెన్ జయదేవ్ ఉనద్కత్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌరాష్ట్ర జట్టుకు శుభారంభం లభించలేదు. ఓపెనర్లు కెవిన్ (0), హార్విక్ దేశాయ్ (21) తొందరగానే ఔటవగా, ఆ తర్వాత విశ్వరాజ్ జడేజా 22 పరుగులు చేసి వికెట్‌ను సమర్పించుకున్నాడు. ఈ దశలో బరిలోకి దిగిన టీమిండియా నయా వాల్ ఛెతేశ్వర్ పుజారా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఆడితూచి బ్యాటింగ్ చేయడంతోపాటు జట్టును తొలి షాక్ నుంచి గట్టెక్కించిన పుజారా.. షెల్డన్ జాక్సన్‌తో కలిసి సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 230 బంతులు ఎదుర్కొన్న ఛెతేశ్వర్ పుజారా 9 ఫోర్లతో 110 పరుగులు చేసి ఔటయ్యాడు. విశేషమేమిటంటే.. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో చతేశ్వర్ పుజారాకి ఇది 62వ సెంచరీ కావడం గమనార్హం. దీంతో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన భారతీయుల జాబితాలో పుజారా 3వ స్థానానికి చేరుకున్నాడు. ఈ జాబితాలో మాస్టర్ బ్లాస్టర్స్ సచిన్ టెండూల్కర్, సునీల్ గవాస్కర్ అగ్రస్థానంలో ఉన్నారు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో సచిన్, సునీల్ గవాస్కర్ 81 సెంచరీలు చేశారు. 68 సెంచరీలు చేసిన ద్రవిడ్ 2వ స్థానంలో ఉన్నాడు. ఇప్పుడు ఈ జాబితాలో 62వ సెంచరీతో పుజారా 3వ స్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో చెతేశ్వర్ పుజారా (110) సెంచరీ, షెల్డన్ జాక్సన్ (78) అజేయ అర్ధ సెంచరీతో సౌరాష్ట్ర జట్టు 89.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 242 పరుగులు చేసింది. రంజీల్లో పుజరా వరుస సెంచరీలతో దంచి కొడుతోన్నా.. బీసీసీఐ సెలక్టర్లు మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం ఇంగ్లండ్‌తో టీమిండియా 5 టెస్టుల సిరీస్‌లో తలపడుతోంది. ఇప్పటికే రెండు టెస్టుల పూర్తయ్యాయి. ఫిబ్రవరి 15 నుంచి 3వ టెస్ట్ మొదలుకానుంది. అయితే, ఈ మూడు మ్యాచ్‌లకు విరాట్ అందుబాటులో లేడు. ఆయన స్థానంలో పుజారాను ఎంపిక చేస్తారని అంతా ఊహించారు. కానీ, తాజాగా భారత స్క్వాడ్‌ను ప్రకటించిన బీసీసీఐ.. మరోసారి ఈ సీనియర్ ప్లేయర్‌కు మొండిచేయినే చూపించింది.

చెన్నై సూపర్ కింగ్స్‌కు కొత్త స్పాన్సర్!!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 ఎడిషన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌కు కొత్త స్పాన్సర్ వచ్చింది. యూఏఈ చెందిన ఎతిహాద్ ఎయిర్‌వేస్.. సీఎస్‌కేతో ఒప్పందం కుదుర్చుకుంది. చెన్నైలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఈ భాగస్వామ్యానికి సంబధించిన జెర్సీని ఆవిష్కరించారు. ముందుగా చెన్నై కెప్టెన్ ఎంఎస్ ధోనీ జెర్సీని లాంచ్ చేశారు. కెప్టెన్ కూల్ ఈవెంట్‌లో భాగం కాలేదు కానీ.. అతని జెర్సీని మాత్రం ఆవిష్కరించారు. కొంతమంది సీఎస్‌కే ఆటగాళ్లు ఎతిహాద్ లోగో ఉన్న కొత్త జెర్సీని వేసుకున్నారు. ఇందుకు సంబందించిన ఫొటోస్ నెట్టింట వైరల్ అయ్యాయి. చెన్నై సూపర్ కింగ్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కాశీ విశ్వనాథన్ కొత్త ఒప్పందం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ భాగస్వామ్యం సాంప్రదాయ స్పాన్సర్‌షిప్ కంటే గొప్పదని పేర్కొన్నారు. 'చెన్నై సూపర్ కింగ్స్‌ను మా స్పోర్ట్స్ పోర్ట్‌ఫోలియోకు స్వాగతిస్తున్నాం. ఈ రోజు అసాధారణమైన ప్రయాణం ప్రారంభమైనట్లు ఉంది. మా సహకారం స్పాన్సర్‌షిప్‌కు మించినది. భారతదేశంలో క్రికెట్ ఆటకు ఉన్న అభిమానం నమ్మశక్యం కానిది. ఈ దేశంలో ఆటను ప్రేమించడం, నిజమైన అభిరుచిని కలిగి ఉండటం అంటే ఏమిటో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులను చూస్తే తెలుస్తుంది' అని ఎతిహాద్ ఎయిర్‌వేస్ చీఫ్ రెవెన్యూ ఆఫీసర్ అరిక్ డి అన్నారు. ఐపీఎల్ 2023లో మోకాలి నొప్పితో తీవ్రంగా ఇబ్బంది పడిన ఎంఎస్ ధోనీ.. టోర్నీ అనంతరం శస్త్రచికిత్స చేయించుకున్నాడు. శస్త్రచికిత్స అనంతరం కోలుకున్న మహీ.. గత రెండు నెలలుగా ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టాడు. ఐపీఎల్ 2024 కోసం ధోనీ ఇప్పటికే తన ప్రాక్టీస్‌ను ప్రారంభించాడు. ఐదుసార్లు సీఎస్‌కేను ఛాంపియన్‌గా నిలిపిన ధోనీ.. ముంబై మాజీ కెప్టెన్ రోహిత్ శర్మతో సమంగా నిలిచాడు. ఈ ఏడాది సీఎస్‌కే టైటిల్ గెలిస్తే.. రికార్డు నెలకొల్పుతాడు.

రికార్డు ధరతో ఐపీఎల్‌లోకి రువారీ షమర్ జోసెఫ్

ఐపీఎల్ 17వ ఎడిషన్ ప్రారంభానికి కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ఈ ధనాధన్ క్రికెట్ టోర్నమెంట్ మార్చి నుండి మే వరకు జరుగుతుంది. దీని కోసం అన్ని ఫ్రాంచైజీలు ప్రిపరేషన్‌లో నిమగ్నమై ఉన్నాయి. అయితే ఆటగాళ్ల గాయాలు ఫ్రాంచైజీలకు కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయి. గాయపడిన ఆటగాళ్ల స్థానంలో కొత్త ఆటగాళ్ల ఎంపిక టీమ్ మేనేజ్‌మెంట్లకు తలకు మించిన భారమవుతోంది. ఇదిలా ఉంటే ఐపీఎల్ ప్రారంభానికి ముందు గాయపడిన లక్నో స్టార్ ఫాస్ట్ బౌలర్ మార్క్ వుడ్ స్థానంలో వెస్టిండీస్ జట్టు నయా సెన్సేషన్, గబ్బా టెస్టు హీరో రువారీ షమర్ జోసెఫ్ ను జట్టులోకి తీసుకున్నారు. ఇటీవల గబ్బా వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు రెండవ ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు పడగొట్టాడు జోసెఫ్. దీంతో 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆస్ట్రేలియాలో జరిగిన టెస్టు మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు విజయం సాధించింది. అప్పటి నుండి ఈ విండీస్ బౌలర్ పేరు మార్మోగిపోతోంది. త్వరలోనే అతనిని ఇండియన్ ప్రీమియర్ లీగ్ అంటే ఐపిఎల్‌లో చూడవచ్చని అభిమానులు ఆశించారు. ఇప్పుడు అదే జరిగింది. షామర్ జోసెఫ్ ఇప్పుడు 2024లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో ఆడబోతున్నాడు. మార్క్ వుడ్ స్థానంలో జోసెఫ్ లక్నో జట్టులోకి వచ్చాడు. ఇందుకోసం జోసెఫ్ రూ.3 కోట్లు అందుకున్నారు. జోసెఫ్‌కి ఇది తొలి ఐపీఎల్ సీజన్. ఆస్ట్రేలియాతో జరిగిన ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో షమర్ జోసెఫ్ కూడా తన టెస్టు అరంగేట్రం చేసాడు మరియు కేవలం రెండు టెస్ట్ మ్యాచ్‌ల తర్వాత ఓవర్ నైట్ హీరోగా మారిపోయాడు. షమర్ జోసెఫ్ తన కెరీర్‌లో తొలి బంతికే స్టీవ్ స్మిత్‌ను అవుట్ చేశాడు. దీని తర్వాత జోసెఫ్ అదే ఇన్నింగ్స్‌లో మరో 4 వికెట్లు పడగొట్టాడు. అయితే అంత కంటే ముందే జోసెఫ్ కూడా 11వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. కాలికి దెబ్బ తగిలినా ఆస్ట్రేలియా భీకర బౌలర్లను ఎదుర్కొంటూ 36 పరుగులు చేశాడు. ఆ తర్వాత ఒకే ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు తీసి ఫేమస్ అయ్యాడు.

ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో దేవదత్ పడికల్ అద్భుత ప్రదర్శన

ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో దేవదత్ పడిక్కల్ బ్యాట్ మండుతోంది. ప్రత్యర్థి బౌలర్లకు ఈ యువ బ్యాట్స్‌మెన్ సమస్యగా మారాడు. ముఖ్యంగా గత 6 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో దేవదత్ పడికల్ అద్భుత ప్రదర్శన చేశాడు. గత 6 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో దేవదత్ పడికల్ వరుసగా 193, 42, 31, 103, 65, 21, 150 పరుగులు చేసినట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఈ విధంగా దేవదత్ పడికల్ 3 సార్లు సెంచరీ మార్కును దాటాడు.ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో ప్రకంపనలు సృష్టించిన దేవదత్ పడికల్.. పంజాబ్‌పై దేవదత్ పడికల్ 193 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత అతను గుజరాత్‌పై 42, 31 పరుగులు చేశాడు. మళ్లీ గోవాపై సెంచరీ మార్కును దాటాడు. గోవాపై దేవదత్ పడికల్ 103 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఇంగ్లండ్ లయన్స్‌పై 105 పరుగులు చేశాడు. ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో వరుసగా 65, 21 పరుగులు అందించాడు. కానీ, దేవదత్ పడికల్ బ్యాట్ ఇక్కడితో ఆగలేదు. ఇప్పుడు తమిళనాడుపై 150 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఈ విధంగా, దేవదత్ పడికల్ నిరంతరం ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో భారీ స్కోర్లు చేస్తున్నాడని గణాంకాలు ధృవీకరిస్తున్నాయి. ఇటీవల, ఐపీఎల్ వేలానికి ముందు, దేవదత్ పడికల్ లక్నో సూపర్ జెయింట్‌లో భాగమయ్యాడు.

విరాట్ కోహ్లీ నిర్ణయాన్ని గౌరవిస్తాం: బీసీసీఐ

ఇంగ్లండ్‌తో చివరి మూడు టెస్టు మ్యాచ్‌లకు భారత జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ శనివారం ప్రకటించింది. ముందే అనుకున్నట్లుగానే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. వ్యక్తిగత కారణాలతో కోహ్లీ దూరమయ్యాడని, అతడి నిర్ణయాన్ని తాము గౌరవిస్తాం అని బీసీసీఐ తెలిపింది. మొదటి రెండు టెస్టు మ్యాచ్‌లకు విరాట్ ఎంపికయినా.. ఆపై తప్పుకున్న విషయం తెలిసిందే. దాంతో ఇంగ్లండ్‌తో ఐదు టెస్టు మ్యాచ్‌లకు విరాట్ దూరమయ్యాడు. ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టులకు విరాట్ కోహ్లీ జట్టుకు ఎంపికయ్యాడు. సిరీస్ ఆరంభ మ్యాచ్ కోసం హైదరాబాద్‌కు కూడా వచ్చాడు. అయితే అదే రోజు రాత్రి ఇంటికి తిరిగి పయనమయ్యాడు. వ్యక్తిగత కారణాలతో విరాట్ జట్టు నుంచి తప్పుకున్నాడని బీసీసీఐ పేర్కొంది. చివరి మూడు టెస్టు మ్యాచ్‌లకు కూడా వ్యక్తిగత కారణాలతో కోహ్లీ దూరమయ్యాడని, అతడి నిర్ణయాన్ని బోర్డు పూర్తిగా గౌరవిస్తుందని, పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపింది. విరాట్ స్థానంలో రజత్ పటిదార్ జట్టులోకి వచ్చాడు. ఉప్పల్ టెస్టులో చోటు దక్కకపోయినా.. విశాఖ టెస్టులో అవకాశం దక్కించుకున్నాడు.ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఫిబ్రవరి 15 నుంచి రాజ్‌కోట్ వేదికగా మూడో టెస్టు ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 23 నుంచి రాంచీలో నాలుగో టెస్టు, మార్చి 7 నుంచి ఐదవ టెస్టు ధర్మశాలలో జరగనుంది. తొలి టెస్టులో ఇంగ్లండ్ విజయం సాధించగా.. రెండో మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్-ఇంగ్లండ్ 1-1తో సమంగా నిలిచాయి.

మెగాస్టార్‌కు గవర్నర్ అభినందనలు

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవిని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఘనంగా సన్మానించారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక పద్మవిభూషణ్ వరించిన సందర్భంగా చిరంజీవికి రాజ్‌భవన్‌లో సన్మాన కార్యక్రమం జరిగింది. తన సతీమణి సురేఖతో కలిసి రాజ్‌భవన్ వచ్చిన చిరంజీవి గవర్నర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గవర్నర్ దంపతులు చిరంజీవికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

భూతద్ధం భాస్కర్ నారాయణ పాత్రలో శివ

టాలీవుడ్ యువ నటుడు శివ కందుకూరి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'భూతద్ధం భాస్కర్ నారాయణ'. ఈ సినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. స్నేహాల్, శశిధర్, కార్తీక్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మార్చి 31వ తేదీన ఈ సినిమా రిలీజ్ కానుంది. ఇక విడుదల తేదీకి ఇంకా నెల రోజులు ఉండగా ఇప్పటినుంచే ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రబృందం. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. కర్ణాటక ఆంధ్ర బోర్డర్‌లో జరిగిన వరుస హత్యల ఆధారంగా ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది.

గుండెపోటుతో ఆస్పత్రిలో చేరిన మిథున్ చక్రవర్తి

బాలీవుడ్ విలక్షణ నటుడు మిథున్ చక్రవర్తి అస్వస్థతకు గురయ్యారు. శనివారం ఉదయం ఆయనకు గుండె నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం కోల్‌కతాలోని అపోలో ఆసుపత్రి ఎమర్జెన్సీలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆయన ఆరోగ్యం విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. బెంగాలీ కుటుంబానికి చెందిన మిథున్ చక్రవర్తి1976లో మృగయా చిత్రంతో కెరీర్ ప్రారంభించిన ఆయన ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి చిత్రంతోనే ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం అందుకున్నారు. ఆయన ఖాతాలో మరో రెండు జాతీయ అవార్డులు కూడా ఉన్నాయి. తెలుగులో 'గోపాల గోపాల' చిత్రంలో లీలాధర స్వామిగా నటించారు. తాజాగా భారత ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది.

వెన్నెల కిశోర్ హీరోగా...

టాలీవుడ్ స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'చారి 111'. తమిళ ముద్దుగుమ్మ సంయుక్త విశ్వనాథన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. టీజీ కీర్తికుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా మార్చి 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ఇప్పటినుంచే ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి కాన్సెప్ట్ టీజర్‌ను విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా ట్రైలర్‌ను ఫిబ్రవరి 12న సోషల్ మీడియా వేదికగా విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఒక పోస్టర్ కూడా విడుదల చేశారు. ఇక ఈ సినిమా కథ విషయానికొస్తే ఓ సీటిలో అనుమానాస్పద ఘటనలు జరుగుతుంటాయి. అవి చేధించే రహస్య గూఢచారి పాత్రలో వెన్నెల కిషోర్ కనిపించనున్నారు. ఇక సీనియర్ నటుడు మురళి శర్మ ఈ సినిమాలో మరో కీలక పాత్ర పోషిస్తున్నారు. కిశోర్ సీక్రెట్ స్పైగా కనిపించనుండగా.. మురళి శర్మ స్పై ఏజెన్సీ హెడ్‌గా కనిపించనున్నారు. ఈ సినిమాను బర్కత్ స్టూడియెస్ బ్యానర్‌పై అదితి సోని నిర్మిస్తుంది.

దేవర చిత్రంలో శృతి మరాటే

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న తాజా చిత్రం 'దేవర'. కొరటాల శివ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండ గా.. శ్రీదేవి గారలపట్టి జాన్వీకపూర్ 'దేవర'తో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అవుతుంది. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. పోర్ట్ మాఫియా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ నుంచి అదిరిపోయే గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. కాగా దేవర పార్టు 1 ముందుగా నిర్ణయించిన ప్రకారం ఏప్రిల్ 5న విడుదల కావడం లేదన్న విషయం తెలిసిందే. సైఫ్ అలీఖాన్‌కు గాయం కావడంతో ఈ మూవీ షూటింగ్‌ను కొద్దిరోజులు నిలిపివేశారు. రీసెంట్‌గా ఈ సినిమా షూటింగ్ మళ్లీ మొదలయినట్లు సమాచారం. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే జాన్వీ కాకుండా మరో కొత్త కథనాయిక ఈ సినిమా నటిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంతో మరాఠీ హీరోయిన్ శ్రుతి మరాటే టాలీవుడ్‌కు పరిచయం కాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై చిత్రయూనిట్ స్పందించాల్సి ఉంది. ఇక మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తు న్నాడు.ఈ మూవీని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

శ్రద్దాదాస్ అందాల ఆరబోత

అటు హిందీలోనూ, ఇటు దక్షిణాదిలోనూ బిజీగా వున్న నటీమణుల్లో శ్రద్ధ దాస్ ఒకరు. 2008లో 'సిద్ధు ఫ్రమ్ శ్రీకాకుళం' అనే తెలుగుసినిమాతో వెండితెరపైకి ఆరంగ్రేటం చేసిన శ్రద్ధదాస్ ఇప్పటివరకు సుమారు 40 సినిమాలకిపైగా వివిధ భాషల్లో చేసింది. అందులో ఎక్కువగా దక్షిణాదికి చెందినవే. సినిమాలతో పాటుగా శ్రద్ధ కొన్ని వెబ్ సిరీస్‌లలో కూడా నటించింది. మాస్ కమ్యూనికేషన్‌లో డిగ్రీ పూర్తి చేసిన శ్రద్ధదాస్ ఎప్పుడూ సామజిక మాధ్యమాల్లో చురుకుగా ఉంటూ తన అభిమానులకి అప్పుడ ప్పుడు స్పెషల్ ఫోటోషూట్ చేస్తూ కనువిందు చేస్తూ ఉంటుంది. ముంబైలో పుట్టి, అక్కడే పెరిగిన శ్రద్ధదాస్ తల్లిదండ్రులు బెంగాల్ కి చెందిన వారు. అందుకే చిన్నప్పుడు ఎక్కువగా బెంగాల్ వెళుతూ ఉండేదానిని అని చెపుతూ ఉంటుంది శ్రద్ధ దాస్.

సితార పేరుతో నకిలీ ఇన్‌స్టా

పోలీస్‌లకు ఫిర్యాదు చేసిన మహేశ్ కుటుంబం

సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కుమార్తె సితార పేరుతో కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారు. సితార ఘట్టమనేని పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో నకిలీ ఖాతాలు తెరిచి ఇన్వెస్ట్‌మెంట్, ట్రేడింగ్ లింకులు పలువురికి పంపుతున్నట్లు జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ గుర్తించింది. ఇటువంటి వాటిని నమ్మొద్దని ఆ సంస్థ సోషల్ మీడియా వేదికగా పేర్కొంది. దీనికి సంబంధించి మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సెలబ్రిటీల పేరుతో ఇలాంటి లింకులు వస్తే అప్రమత్తంగా ఉండాలని జీఎంబీ సంస్థ సూచించింది. సితార గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా కనిపించే ఆమె సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా ఉంటుంది. అప్పుడప్పుడు తన తండ్రి పాటలకు స్టెప్పులేస్తూ సందడి చేస్తుంటుంది. తాజాగా గుంటూరు కారం చిత్రం నుంచి దమ్ మసాలా సాంగ్‌తో అలరించింది.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
11 ఫిబ్రవరి 2024

అజేయుని అపజయానికి అనేక కారణాలు!

- నమ్ముకున్న వాళ్లని దూరం చేసుకున్న ఫలితం?
- అనుయాయుల్లో అవినీతి, అక్రమార్కులను, భూ కబ్జాదారులే ఎక్కువ

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి): చైతన్యం కలిగిన రాజ్యంలో రెండుసార్లు యుద్ధం గెలిచిన నాయకుడికి మూడోసారి తన తప్పులే ఓటమి అస్త్రాలుగా మారాయి. ఆ యువరాజు మళ్లీ యుద్ధం చేయాలంటే ఒకటికి పది సార్లు ఆలోచించే విధంగా తీవ్ర విషాదంతో యుద్ధం ముగిసింది. ఆయన తప్పులు లెక్క పెట్టుకుంటూ పోతే యుద్ధంలో ఓడిన దాని కంటే ఎక్కువగా బాధపడాల్సి వస్తున్నది.

ఏ కార్యక్రమానికి వెళితే ఆ కార్యక్రమంలో ఆ కులం తోక తగిలించుకొని మాట్లాడినప్పుడు ఆ కులం వారు సంబురపడ్డారు. ఆ కులానికి వెలగబెట్టిందేమీ లేదని తెలిసి ప్రతికూలంగా మారి, ఓటు రూపంలో ఆ కులస్తులే ప్రతిఘటించారు. ఆ సామాజిక వర్గంలోని నిజాయితీపరులను దూరం పెట్టి అక్రమాలు, దౌర్జన్యాలు, దోపిడీలు, భూ కబ్జాలకు పాల్పడే వారిని ఆయన వెంట తిప్పుకున్నారు. తప్పులను గమనిస్తున్న మిగతా వర్గమంతా ఏకమైంది.

పేపర్‌లో, ఫోటోల్లో సందడి చేయడం తప్పా మైనార్టీల జీవితాల్లో నువ్వు వెలుగులు నింపింది శూన్యం. ఒక్క మైనారిటీ అధికారిని ఖమ్మంలో లేకుండా చేయడం, డిప్యూటీ మేయర్ అనే పదవి ఒక్కటి మాత్రమే మహిళకు ఇచ్చేసి, మిగతా పురుషులు రాజకీయాల్లో లేకుండా చేసే ప్రయత్నం చేయడం వంటి దెబ్బతీసిన అంశాలుగా ఉన్నాయి. సోషల్ మీడియాలో సంబంధిత అంశం పై చర్చ పెట్టకుండా తప్పతాగి బూతు పురాణంతో విరుచుకుపడే ఆకతాయిలు పెరిగారు. చిన్నా పెద్ద అనే వయస్సు గౌరవం లేకుండా నోటికొచ్చింది వాగే వారి వికృత మాటలతో ప్రజలు విసిగిపోయారు. ఆ సోషల్ మీడియా ఇంచార్జ్ లుగా ఉన్నవాళ్లు ఏకంగా అధికారులను బెదిరించే స్థాయికి వచ్చారు. సోషల్ మీడియా ఇంచార్జ్ అంటూ అధికారుల వద్ద చేయరాని పనులు చేయించుకున్నారు. పోలీసులు సైతం వారి వేధింపులకు గురైన ఘటనలున్నాయి.

ఆయన సహాయకుడు దూరని అంశం లేదు. చేయని పంచాయితీ లేదు. చేయని తప్పూ లేదు. సహాయకుడిని రెండో రాజ్యానికి ఇంచార్జ్ గా వేసి గౌరవప్రదంగా తమ వ్యాపారాలు తాము చేసుకుంటున్న వారు వచ్చి సహాయకుడికి సలాం చేయాలంటే ఎంతో చిన్నబోయారు. మనస్సులో ఛీదరించుకున్నారు. తప్పుని ఒప్పుగా మార్చాలని అధికారులకు హుకూం జారీ చేయడంతో మొదలు అతనే మంత్రిగా అన్ని వ్యవహారాలు చక్కపెట్టే యుగపురుషుడిలా గొప్పగొప్ప వాళ్లను వేధింపులకు గురి చేసాడు. సహాయకుడిగా ఉండాల్సిన వాడు ఆదర్శంగా ఉండాలి. నాయకుని చుట్టూ జరుగుతున్న అంశాలను పరిశీలిస్తూ, నిజం చెప్పాలి. నాయకుడి తప్పు నుంచి కాపాడాలి. ఇక్కడ మొత్తం అందుకు వ్యతిరేకంగా జరిగింది.

సార్.. సూపర్.. అంటూ రెండు తియ్యటి మాటలు చెప్పే కొందరు జర్నలిస్టులు నాయకునితో ఉన్న చనువుని చూపి వారు చేయని తప్పులేదు. ఏకంగా ఒకరు డబుల్ బెడ్రూం కేటాయింపుల్లో సామాన్యులను మోసం చేసి వారి జీవితాలను ఆగం చేసాడు. మరొకడు పేకాట, కోటిపందేలు, ఇసుక, పోలీస్ పైరవీల్లో నిమగ్నం అయ్యాడు. కొందరికి నెల నెల మామూళ్లను జీతం ఇచ్చినట్లు ఇవ్వడం, అబద్ధాలతో నిన్ను మత్తెక్కించే జర్నలిస్టులనే ఎక్కువగా నమ్మడం, సీనియర్ జర్నలిస్ట్ ని తొలగించి, గుణింతాలు రాని వారిని తెచ్చి పెట్టుకోవడం వంటి ఎన్నో తప్పులు జరిగాయి. నాయకుని వద్ద ఉన్న జర్నలిస్టులు దాదాపుగా ఈ జిల్లా వారు కాదు. వారికి ఇక్కడి రాజకీయాలతో సంబంధమూ లేదు.

రైతు మార్కెట్ చైర్మన్ పదవిని బిసీ మహిళకు ఇవ్వడం తప్పేమి కాదు. కర్షకుడి కష్టం తెలిసిన ఎంతో మంది బీసీలు ఉన్నప్పటికి బురద అంటే తెలియని వారిని తీసుకొచ్చి మార్కెట్ చైర్ పర్సన్ ని చేస్తే జనం నోటితో నవ్వడం ఆపేసారు.

ఖాకీ వ్యవస్థలో బోస్ ని తీసుకుని వచ్చి షాడో మంత్రిని చేయడం, బోస్ ఇంటి కేంద్రంగా నువ్వు చేసిన రాజకీయం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది. పోస్టింగ్ కావాలంటే ముందుగా బోస్‌ని ప్రసన్నం చేసుకునే దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది. చివరికి ల్యాండ్ సెటిల్మెంట్లు పీడీ యాక్టులు, రౌడీ షీట్లు, భూకబ్జాలు, ఇసుక, మట్టి మామూళు ఇలా చెప్పుకుంటూ పోతే ఖాకీలతో కలిసి అనేక హీనమైన పనులు ఇంతటి పరిస్థితి తెచ్చిపెట్టాయి.

ఖమ్మంలో కీలక మైన తహసిల్దార్ బాధ్యతల్లో అజేయుని అనుంగుడి బంధువుని తీసుకొచ్చి ఆమెకు సింగం అని నామకరణం చేసి సామాన్యుల భూములు అపహరించే ఆయుధంగా మార్చావు. ఏ సర్టిఫికెట్ కోసం వెళ్లినా వారిని ఆమె వేధించిన వేధింపులు అన్నీ ఇన్నీ కావు.. సామాన్యులు వెళ్లిన ప్రతిసారీ తహసిల్దార్ బాధ్యతల్లో ఉండి కూడా దాడికి పాల్పడే విధంగా మాట్లాడటం .. దుర్భాషలాడటం చేసింది.. బంధువుగా ఉన్న కమ్యునిష్టు నాయకుడి పేరుతో వచ్చిన ఫైల్స్. నీ ద్వారా వచ్చిన ఫైల్స్, నీ సహాయకుడి ద్వారా వచ్చిన ఫైల్స్, అవినీతి, కబ్జా కోరులుగా పేరు గాంచిన కార్పోరేటర్ల ద్వారా వచ్చిన ఫైల్స్ మాత్రమే ఆమె కండ్లకు కనపడేవి.. సామాన్యజనం ఈ సారి నీకు తగిన గుణపాఠం చెప్పాలని భావించడానికి తహసిల్దార్ కార్యాలయంలోనే మొదటి బీజం పడింది..

ఆయనకు అనుకూలంగా లేరని డాక్టర్లు, వారి ఆసుపత్రుల వెంట పడటం, వారి కష్టార్జితం తో కట్టుకున్న ఆసుపత్రులను నిలిపివేయడం వంటిపనులు, చివరికి ఐఎంఎ తో సంబంధం లేని వ్యక్తిని ఐఎంఎ ప్రెసిడెంట్‌ను చేసుకోవడం వంటివన్నీ అధికారాన్ని కోల్పోయేలా చేశాయి. అజేయుని వద్దకు రావాలంటే వలయాన్ని దాటి రావాల్సిన పరిస్థితి ఉందని ప్రజలు బహిరంగంగానే చర్చించుకున్నారు. ఆ వలయాన్ని పిఎ కిరణ్, కార్పోరేటర్ల భర్తలు జశ్వంత్, పగడాల నాగరాజు, అంజి రెడ్డి, వలరాజు, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, నాగండ్ల కోటి, ఇసుక వాసు మద్దినేని వెంకటరమణ లు ఏర్పాటు చేసినట్టు సమచారం.

'డాక్టర్' వీడియో సాంగ్ షూటింగ్ ప్రారంభం!

హైదరాబాద్, జనవరి 10 (జనంసాక్షి) : ప్రముఖ సంఘ సేవకులు టూరిజం పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా "డాక్టర్" వీడియో సాంగ్ షూటింగ్ ప్రారంభమైంది. విలక్షన దర్శకుడు డాక్టర్ వి.సి. ఆదిత్య రచన, దర్శకత్వంలో డాక్టర్ జి నాగమణి నిర్మాణములో డాక్టర్ జి.నరసింహా రావు నేత డాక్టర్ సందీప్ ప్రధాన పాత్రలో నటించిన సందేశాత్మక "డాక్టర్" వీడియో సాంగ్ షూటింగ్ హైదరాబాద్ లోని నాగోల్ లో డాలీ జిమ్ లో తొలి క్లాప్ కొట్టి "డాక్టర్" వీడియో సాంగ్ షూటింగ్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా..టూరిజం పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. రోగుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్న డాక్టర్ల ఆరోగ్యం నిర్లక్ష్యం చేస్తే చిన్న వయసులోనే అనారోగ్యం పాలవుతున్నారని వృత్తికి అంకితమై ప్రాణాలు కోల్పోతున్నారని వీరందరికీ సందేశం ఇస్తున్న చిత్ర యూనిట్ అభినందనీయులని, డాక్టర్ వీడియో సాంగ్ గీతం జాతీయస్థాయిలో అన్ని భాషల్లో విడుదల చేయాలని కోరారు. వైద్యవృత్తిలో ప్రజలకి సేవచేస్తున్న డాక్టర్లు ఆరోగ్యం గా ఉండాలని ఇంకా ఉన్నత స్థాయికి చేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు. అమ్మ జన్మనిస్తే.. మనకు పునర్జన్మనిచ్చే ప్రాణదాతలు వైద్యులు వైద్య వృత్తిలో ఉన్న ప్రాణదాతలం దరికి శిరసువంచి నమస్కరిస్తున్నానని అన్నారు.

గరీబోళ్లకు అండగా ఉప్పల

ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. పేదింటి అమ్మాయిల పెళ్లిళ్లకు పుస్తె,మెట్టెలు,చీర, గాజులు ఉప్పల శ్రీనివాస్ గుప్త విరాళంగా అందజేశారు. హైదరాబాద్ లోని కూకట్ పల్లి, అల్విన్ కాలనీ, పేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన కల్వ శోభారాణి – అంజన్ కుమార్ ల కూతురు ప్రసన్న లక్ష్మి వివాహం కోసం హైదరాబాద్ లోని గౌలిపుర కి చెందిన నిరు పేద కుటుంబం ధర్మేంద్ర ప్రసాద్ – కవిత ల కూతురు, నవనీత వివాహం కోసం పుస్తె మెట్టెలు, చీర, గాజులు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో.. పెళ్లి కూతుర్లు వారి కుటుంబ సభ్యులు,ఐవిఎఫ్ తెలంగాణ యూత్ ప్రెసిడెంట్ కట్ట రవి కుమార్ గుప్త, ఐవిఎఫ్ ముసరాంబాగ్ ప్రెసిడెంట్ నాగరాజు గుప్త, శ్రీధర్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి పీఆర్వో శ్రీకాంత్ శ్రీరాములకు
జర్నలిజంలో డాక్టరేట్

- అభినందనలు తెలిపిన సీపీఆర్వో ఎం.సురేష్

(ప్రత్యేక ప్రతినిధి- జనం సాక్షి)

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రజా సంబంధాల అధికారి శ్రీరాముల శ్రీకాంత్ కు నిజామాబాద్ లోని తెలంగాణ విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. రోల్ ఆఫ్ సోషల్ మీడియా ఇన్ సోషల్ అండ్ పొలిటికల్ మూమెంట్స్– ఏ కేసు స్టడీ ఆఫ్ తెలంగాణ మూమెంట్ అన్న అంశంపై ఇఫ్లూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజారాం పర్యవేక్షణలో శ్రీకాంత్ పరిశోధన చేశారు. సామాజిక, రాజకీయ ఉద్యమాల్లో సోషల్ మీడియా బలమైన పాత్ర పోషిస్తోందని, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలోనూ సోషల్ మీడియా పాత్ర ఎక్కువగా ఉందన్న విషయాన్ని తన పరిశోధన పత్రంలో సమర్పించారు.ఎక్స్టర్నల్ ఎగ్జామినర్‌గా ఉస్మానియాకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.సతీష్ వైవా వాయిస్‌ను నిర్వహించి డాక్టరేట్ ప్రదానం చేశారు. కరీంనగర్ జిల్లా కాపువాడకు చెందిన రిటైర్డు బీఎస్ఎన్ఎల్ అధికారి శ్రీరాముల మల్లేషం– దేవికల కుమారుడైన శ్రీకాంత్ ఉన్నత చదువులు చదివారు. ఎమ్మెస్సీ(ఎలక్ట్రానిక్స్), ఎంబీఏ, ఎంసీజే, ఎంఎస్ డబ్ల్యు పూర్తి చేశారు. యూజీసీ నెట్ లెక్చర్షిప్ నకు క్వాలిఫై అయ్యారు. ఆయన సబ్ ఎడిటర్గా ప్రముఖ పత్రికలో ఏడేళ్ల పాటు, అలాగే కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో హైదరాబాద్ లో జూనియర్ గ్రేడ్ ఐఐఎస్ అధికారిగా మూడేళ్ల పాటు సేవలందించారు. గత ఎనిమిదేళ్లుగా సింగరేణి కాలరీస్ లో వెల్ఫేర్ ఆఫీసర్గా, పర్సనల్ అధికారిగా, ప్రస్తుతం హైదరాబాద్ లో కంపెనీ ప్రజా సంబంధాల అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. శ్రీకాంత్ కు జర్నలిజంలో డాక్టరేట్ ప్రకటించడంపై జీఎం(కో ఆర్డినేషన్) మరియు చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి ఎం.సురేష్ అభినందనలు తెలిపారు. సింగరేణిలో ప్రజా సంబంధాలను మరింత మెరుగుపరిచేందుకు తన పరిశోధన అనుభవాన్ని ఉపయోగించాలన్నారు.

పాతపెన్షన్లకు ఇక కొత్త ప్రభుత్వం ఎందుకు?

- కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోయింది
- బడ్జెట్ పై స్పందించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం పాత పేర్లను మార్చి కొత్త పేర్లు పెడుతామని అంటున్నది తప్ప ప్రగతి గేర్లను మార్చడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఇది కేవలం నేమ్ చేంజింగ్ గవర్నమెంటే కానీ గేమ్ చేజింగ్ గవర్నమెంట్ కాదన్న విషయం ఈ బడ్జెట్ ను చూస్తే అర్థమవుతుతోందని తేల్చిచెప్పారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పేరిట ఆడబిడ్డల వివాహాలకు కేసీఆర్ ప్రభుత్వం రూ. లక్ష చొప్పున అందించేదని, దానికి అదనంగా తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కానీ దానికి నిధులు కేటాయించకపోవడమే కాకుండా కనీసం బడ్జెట్ లో ప్రస్తావించలేదని ఎండగట్టారు. ఆశా వర్కర్ల జీతాలను రూ. 18 వేలకు పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, దాన్ని కూడా బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం తన చిత్తశుద్ధిని బడ్జెట్ ద్వారా నిరూపించుకోలేకపోయిందని ధ్వజమెత్తారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కేటాయింపులు చేయకుండా కేవలం గత ప్రభుత్వాన్ని విమర్శించడానికే బడ్జెట్ పరిమితమైందని అన్నారు. శనివారం నాడు శాసన మండలి ఆవరణలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తో కలిసి ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు.

నందమూరి లక్ష్మీపార్వతికి అభినందనలు!

గుంటూరు, జనవరి 10 (జనంసాక్షి) : ఆధునిక తెలుగు సాహిత్యంలో ప్రజాహితం.. జీవిత చరిత్రలు సమగ్ర పరిశీలన' అంశంపై పూర్వ అధ్యాపకురాలు, ప్రస్తుత తెలుగు అకాడమీ చైర్ పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి ఇటీవల ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ డిగ్రీ పొందారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు పెన్షనర్స్ అసోసియేషన్ ఆడిటోరియంలో "జీవిత సాఫల్య పురస్కారం అవార్డు" ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీ పార్వతి నీ సీనియర్ పాత్రికేయులు నిమ్మ రాజు చలపతిరావు, పబ్బరాజు నాగేశ్వరావు, కె.వి.ఆర్.కె శర్మ అభినందించారు.

యూపిఎఫ్ మహాధర్నా వాయిదా

- త్వరలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటన
- అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మహాధర్నా వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి) : బీసీ హక్కుల సాధన తో పాటు అసెంబ్లీ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ప్రతిష్టింపజేయాలన్న డిమాండ్ తో భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా ఈనెల 12వ తేదీన తలపెట్టిన మహా ధర్నా వాయిదా పడింది. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో మహాధర్నాను వాయిదా వేయాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ నిర్ణయం తీసుకుంది. త్వరలో మరో తేదీ మరో ప్రకటిస్తామనీ, భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని యుపిఎఫ్ నాయకులు తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 10 (జనం సాక్షి) : శారీరకంగా ఆరోగ్య సమస్యలు, పెళ్లీడుకు వచ్చిన కూతురు వివాహం ఎలా చేయాలో దిగులు చెంది, పంట దిగుబడులు రాక,పోవడంతో రైతు అల్లెపు బుచ్చయ్య (59) బలవన్మరణం కు పాల్పడ్డ సంఘటన జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో జరిగింది. శనివారం మృతి చెందిన రైతు కుమారుడు అల్లెపు మహేందర్ తెలిపిన వివారాల ప్రకారం సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన అల్లెపు బుచ్చయ్య తనకున్న భూమితో పాటు కొంత కౌలుకు తీసుకొని వ్యవసాయం సాగు చేయగా పంటలు దిగుబడి రాక పెట్టుబడి రాకపోవడంతో మానసికంగా కలత చెంది అప్పులు తీర్చే మార్గం కానరాక క్రిమిసహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు దుగండి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తమకున్న భూమితో పాటు అప్పులు కాగా అప్పు తీరే మార్గం కానరాకపోవడంతో కూతురు వివాహం ఎలా చేయాలనే భేంగతో శరీరంలో కాళ్ల నొప్పులు బాధిస్తున్నాయని కలత చెందేవాడని తెలిపారు. సమస్యల సుడిగుండంలో చిక్కి శుక్రవారం రాత్రికి క్రిమిసహారిని మందు తాగగా నర్సంపేట ప్రైవేట్ ఆస్పత్రికి తరలించడంతో శనివారం మృతి చెందినట్లు మృతుని కుమారుడు మహేందర్ పోలీసులకు తెలిపిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హరీష్‌రావు సీఎం కావడానికి
5వేల కోట్లు సిద్ధం చేసుకుండు!

- ఈఎన్‌సీ హరిరామ్ దగ్గర ఆ డబ్బులున్నాయి
- కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు
- సుమన్ లాంటోళ్లు అలాచేస్తే మేమెళ్లి నేరుగా కొడతామని హెచ్చరిక

హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 10 (జనంసాక్షి) : 2018 ఎన్నికల ముందు హరీష్ రావు 5వేల కోట్ల రూపాయలు దాచి పెట్టినట్టు సమాచారం ఉందని, తాను ముఖ్యమంత్రి కావడానికి ఆ నగదును సిద్ధం చేసుకున్నాడని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ డబ్బు ఈఎన్‌సీ హరిరామ్ దగ్గర ఉన్నాయని, దీనిని బయటపెట్టాలని సీఎంకు లేఖ రాస్తానని చెప్పారు. గాంధీభవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు హరీశ్‌రావు ఏతులు.. అపోజిషన్‌లో ఉన్నప్పుడు నీతులన్న చందంగా ఉందన్నారు. ఆయన నిజంగా పాపాల బైరవుడేనని, ఓ పెద్ద డ్రామా ఆర్టిస్ట్ అని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ రివ్యూలు చేస్తుంటే హరీష్ రావుకు నిద్ర పట్టడం లేదన్నారు. రెండవసారి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఆయనకు ఏడాదివరకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. గత సర్కారు తప్పులన్నీ బయటపెడతామని, ఇది ఆరంభం మాత్రమేనని చెప్పారు. హరీశ్‌రావుతో పాటు కవిత, సంతోష్ కొన్నివేల కోట్ల రూపాయలు బ్లాక్ చేశారని, అందుకే మార్కెట్‌లో డబ్బులు కనిపించడమే లేదన్నారు. కాంగ్రెస్ ఉచిత బస్సు పెట్టడంతో మేడారంలో భక్తుల సంఖ్య పెరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలను సొమ్మును కేసీఆర్ అనుభవిస్తే.. కాంగ్రెస్ హయాంలో ప్రజలే అనుభవిస్తున్నారని తెలిపారు.

రేవంత్‌రెడ్డికి పౌరుషం ఉంది..

కేసీఆర్ కుటుంబంపై ఐటీ, ఈడీ దాడులు జరగవని, ఇందులో మతలబేంటని జగ్గారెడ్డి ప్రశ్నించారు. కిషన్ రెడ్డిని రండ కేంద్రమంత్రి అంటే సైలెంట్ ఉన్నాడని, ఆయనకు పౌరుషం లేదన్నారు. రేవంత్‌రెడ్డికి పౌరుషం ఉంది కాబట్టే పిసికేస్తుండని అన్నారు. పొగరుబట్టి ఉన్న బాల్కసుమన్ లాంటోళ్లు ఇంకోసారి అలా చేస్తే తాము మాత్రం నేరుగా వెళ్లి కొడతామని జగ్గారెడ్డి హెచ్చరించారు. తిట్ల పురాణానికి కేసీఆర్ గురువు.. కానీ కాంగ్రెస్ వాళ్లు కేసీఆర్‌కే గురువులని ఈ సందర్భంగా జగ్గారెడ్డి చమత్కరించారు.

వడ్యాల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి10 (జనంసాక్షి) : శనివారం లక్ష్మన్ చాంద మండలంలోని వడ్యాల ఉన్నత పాఠశాలను జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి పదో తరగతి విద్యార్థుల తరగతి గదికి వెళ్లి, పదవ తరగతి జీవ శాస్త్ర ప్రత్యేక పరీక్షను పరిశీలించి, వారితో మాట్లాడారు. విద్యార్థుల వంద శాతం హాజరు పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయం, సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులకు హాజరై, చక్కగా చదివి, ఉపాధ్యాయులు నిర్వహించే విషయాల వారి స్లిప్ టెస్ట్‌లను బాగా వ్రాయాలని పేర్కొన్నారు. పాఠశాలలో నిర్మించబడిన డైనింగ్ హాల్ ను, మధ్యాహ్న భోజన సరుకుల నాణ్యతను, మధ్యాహ్న భోజనం వండే తీరును పరిశీలించి, తాజా కూరగాయలు, నాణ్యమైన వస్తువులను ఉపయోగించి, మెనూ ప్రకారం పోషకాలతో కూడిన శుభ్రమైన, రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని మధ్యాహ్న భోజన సిబ్బందికి సూచించారు. భోజన వంట గది పరిసరాలు పరిశుభ్రంగా ఉండునట్లు చూడాలన్నారు. పదో తరగతికి నిర్దేశించిన ప్రత్యేక ప్రణాళిక సరిగా అమలు అయ్యేలా చూడాలని, ప్రత్యేక తరగతులను పర్యవేక్షించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రవీందర్, తహసీల్దార్ శ్రీలత, డీపీఆర్‌వో తిరుమల, గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు అశోక్ వర్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105